నవశక్తి

Vol. 1, no. 45

(Nov. 16, 1938)

బెజవాడ, 1938

Record no. 682

Navaśakti

Vol. 1, no. 45

(Nov. 16, 1938)

Bejavāḍa, 1938

Record no. 682

జమీందారీ విచారణ కమిటీ రిపోర్టు

Regd. No. M. 3824

నవశక్తి

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సోషలిస్టు పార్టీ పత్రిక

సంపాదక వర్గం: మద్దూరి చంద్రశేఖరరావు (సంపాదకుడు), ...

సంపుటం 1 } బుధవారము 16–11–38 బెజవాడ { సంచిక 45

భారత దేశపు రైతు శతాబ్దాల నుండి తన్ను బంధించిన శృంఖలాలను త్రెంచుతున్నాడు. జమీందారులు, వడ్డీ వ్యాపారులు తెగిపోయే గొలుసులను కాపాడ జూచుచున్నారు. బ్రిటీషు సామ్రాజ్యవాది తన ఏజెంట్లు, మిత్రులైన జమీందారులు, వడ్డీ వ్యాపారుల ప్రయత్నాలు విఫలమౌట జూచి వెల్లకిల పడ్డాడు.



నవశక్తి

చందా వివరాలు

సంవత్సర చందా	రూ 3—0—0
అర్థ సంవత్సర చందా	1—10—0
విడిప్రతి	0—1—0

* * *

చందాదారులను చేర్పించారా!

నవంబరులో ఈ క్రింది విధంగా చేర్పించారని [illegible] ఇస్తున్నాం. ఈ "కోటా"ను పూర్తి [illegible] పార్టీ [illegible]. [illegible] అయినాయి. [illegible] వని చేస్తారని ఆశిస్తున్నాం.

ముఖ్యంగా పార్టీ [illegible] "కోటా" పూర్తిచేస్తారని నమ్ము తున్నాం.

నవంబరు నం మొదటి వారంలో

	కోటా	చేర్పించినది
[illegible]	7	0
[illegible]	50	1
[illegible]	50	3
[illegible]	[illegible]	20
[illegible]	50	6
[illegible]	50	2
[illegible]	[illegible]	2
[illegible]	[illegible]	3
	250	37

చిలంపల్లి నారాయణ మూర్తి గారి

ఫొటో చూడండి

విష్ణాంజనం

[illegible] తలనొప్పులు, [illegible] దెబ్బలను, [illegible] కాళ్లులను, [illegible], తేలు, జెర్రి మొదలగు విష జంతు వుల కాట్లను, [illegible], చెవులో చీము, [illegible].

★ [illegible]

★ [illegible] కావలెను.

★ వివరములకు నేడే వ్రాయండి.

మొదటి రకం అగరువత్తులు, సెంట్లు, [illegible], కస్తూరి, [illegible], గోరోజనం, [illegible] మొద లగు పరిమళ ద్రవ్యములన్నియు దొరకును

విష్ణాంజనం డిపో, రాజమండ్రి.

ఉడిపి శ్రీకృష్ణ భవనం హోటల్, గుంటూరు.

లాడ్జింగు అండ్ బోర్డింగు.

కాఫీ, భోజనాదులు, [illegible] ఫలహారములు ఏవేని అంతైనను [illegible] హోటలు కావా లంటే గుంటూరు మున్సిపల్ ఆఫీసు వద్ద యున్నది.

బోర్డింగు లాడ్జింగు [illegible] సౌకర్యముగా నుండును.

ఆంధ్రా ప్రావిడెంటు కంపెని లిమిటెడ్

స్థాపితము—1929 ప్రధాన కార్యస్థానము—బెజవాడ.

స్వల్ప ప్రీమియములు! నవీన పద్ధతులు !!

మేనేజింగు డైరెక్టరు:

[illegible] శ్రీ: [illegible] సీతారామయ్య పంతులు గారు.

[illegible]

ప్రత్యేక సౌకర్యములు.

1. శ్రీ [illegible] ప్రీమియం [illegible]
2. [illegible] 100 [illegible] రు. లు 500 వరకు [illegible]
3. వైద్య పరీక్ష [illegible] బీమా పద్ధతులు.
4. క్లైయిములు గ్యారంటీ చేయబడినవి.
5. [illegible]
6. [illegible] నెలకు 1 లేక 2 [illegible] ప్రీమియం చెల్లించిన రు. 500 లు లేక 1000 ల వరకు క్లైయిము పొంద వచ్చును. [illegible] క్లైయిములు [illegible].
7. వివాహాబీమాలో నెల 1కి రు.1-0-0లు ప్రీమియము చెల్లించవలసిన కాల పరి మితి నాల్గు సంవత్సరములు, క్లైయిములు 1000 వరకు పొందవచ్చును.
8. వివాహాబీమాలో వివాహము కాని స్త్రీ. [illegible] చేరవచ్చును
9. ఉత్తర ప్రత్యుత్తరములు తెలుగుభాషలో జరుపవచ్చును.
10. [illegible] సహాయ [illegible] సేవయే ఆదర్శము.

ఏజంట్లకు [illegible] కమీషను యివ్వబడును.

లక్ష్మీ ప్రావిడెంటు ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్, మచిలీపట్టణము.

కార్మికులకు, [illegible] సులభముగా నుండు బీమా ప్రణాళికలు గలవు

1. రు 50 లు మొదలు, రు 500 లు, వరకు బీమాచేయుటకు వీలగునట్లు. ప్రావి డెంటు ఇన్సూరెన్సు ప్రణాళికలు గలవు.
2. వైద్య పరీక్షలేను, [illegible], బీమాచేయుట [illegible] ఏర్పడిన బడినవి.
3. ఏజంట్లకు [illegible] కమీషను పద్ధతులు గలవు.

ప్రావిడెంటు శాఖలో

రు 250 లకు

నెలసరి ప్రీమియము రు 1—0—0మాత్రమే.

వైద్యపరీక్ష లేదు.

కమీషను [illegible], జీతముమీదగాని పనిచేయుటకు అన్ని [illegible] ఏజంట్లు ఆర్గనైజర్లు కావలెను.

వివరములకు—మేనేజింగు డైరెక్టరు వేర కంపెనీకి వ్రాయుడు.

ప్రొఫెసర్సు అశోక అండ్ పైలీజు

అశోక:—[illegible] మతాను గుణ్యముగ సిద్ధము చేయబడిన ఈ యౌషధము స్త్రీలకు గలుగు సర్వవ్యాధులను నిర్మూలించి చేయుటయేగాక వంధ్యలను సంతాన వతులుగ చేయుటలో ప్రసిద్ధి చెందినది. సీసా రు 2—4—0.

పైలీజు:—[illegible] చికిత్సకు లొంగని మూల వ్యాధులు సైతము మా పైలీజు వలన కుదురగలవు 20 రోజులకు సరిపోవు మందు సైపూతకు కూడా కలసి రు 2—8—0

ఆయుర్వేద కుటీరము, గుంటూరు.

ప్రజలకు ప్రచారకులకు!

జాతీయ గ్రంథములు.

1. [illegible]
2. గాంధీ మహాత్ముని [illegible] ఉపన్యా సములు
3. హరిజన సమస్య
4. ఆధునిక రాజ్యాంగ సంస్థలు (రెండు భాగములు)
5. చైనా జాతీయోద్యమము (రెండు భాగములు)

ఈ 7 గ్రంథములను [illegible] 13 రు 0—12—0 [illegible] కోరినచో [illegible]

ప్రతులకు:—

ఆంధ్ర పత్రిక లిమిటెడ్, కాకినాడ.

ఉమామహేశ్వర ఫార్మసీ గుంటూరు

1. వసంత కుసుమాకరం [illegible] రు. 40—
2. [illegible] .. రు. 40—2
3. [illegible] .. రు. 10—
4. [illegible] 100 [illegible] రు. 5—
5. [illegible] కస్తూరి [illegible] 50 [illegible] 0-8-0
6. [illegible]
8. [illegible] కాంపౌండు [illegible] 1-4-0

ప్రొప్రయిటరు:

యం. [illegible] అయ్యవారు.

హెచ్చరిక

లేటు మా తండ్రి గారగు బాలేమర్తి లక్ష్మీ నరసింహంగారు రచియించిన పుస్తకములను గురించి, నాకున్నూ, మా తల్లిగారికిన్నీ జరి గిన వ్యాజ్యములో గుంటూరు జిల్లా కోర్టు వారు O.S 5/37 నకు ది 1-10-38 న, యిచ్చియున్న రాజీనామా తీర్పు ప్రకారం సగ వంతు భాగమును అమ్ముకొనుటకు హక్కు కలిగి యున్నాను. కనుక సదరు పుస్తకములు కావలసినవారు నా పేర మాత్రం వ్రాసి తెప్పించు కొనవచ్చును.

అర్జంటు:—

బాలేమర్తి నాగభూషణరావు.

అరండల్‌పేట, గుంటూరు.



మీ వార్తాపత్రికలు కేటలాగులు, పుస్తకములు మొదలగునవి చిత్రించుటకు కావలసిన లైనుబ్లాకులు హాఫ్‌టోను బ్లాకులు, త్రి కలర్ బ్లాకులు మేము ఆధునిక ఎలె క్ట్రిక్ యంత్రముల సహాయముతోచేసి యిచ్చెదము. ఆంధ్ర దేశములో ఆంధ్రులచే బ్లాకుల చేయు పరిశ్రమాలయ మిది యొక్కటి మాత్రమే. ఆంధ్రులందరు ఆదరింప ప్రార్థితులు.

వివరములకు ధరలకు నేడే వ్రాయండి.

కుమార్ అండ్ కంపెనీ,

ఫొటో ఆర్టిస్టుస్ లైన్ అండ్ హాఫ్‌టోన్ బ్లాక్ మేకర్స్, తెనాలి.

లేఖలు

లంచగొండి తనానికి డిస్మిస్ చేయబడ్డ కాజ కరణంగారి చర్య.

గత సంవత్సరం కాజ గ్రామ డిప్యూటీ హెడ్ కరణం శ్రీ కోసూరి శ్రీరాములుగారు లంచమివ్వని రైతుల పండితోపాలు చేసినట్లు వ్రాయుటయు అయినటువంటి అపరాధపు పన్ను విధించుటయు తమకు రైతులకు తెలిసిన పిటీషను పెట్టుకొనగా కరణంగారు చేసిన తప్పులు పని డిప్యూటీ కలెక్టరువద్ద ఋజువు అయినందున మూడు మాసములు కర్నంగారు సస్పెండు చేయబడుటయు, అయినను కర్నంగారు జిల్లా కలెక్టరుకు అప్పీలు చేయగా జిల్లా కలెక్టరు మరికొంత విచారణచేసి కరణాన్ని డిస్మిస్ చేయుటయు జరిగినది. ఇంతటితో మానుకో లేదు కరణంగారు. యీ సంవత్సరం కూడా లంచం యివ్వవలసినదిగా సమస్యాలు పోసప్పి యరుగారు గ్రామం వచ్చినప్పుడెల్లా అడిగారట. లక్ష్మయ్య, యినిగేషన్ గుమాస్తాలచేత కబురం పారు. లంచము యిచ్చుట అధర్మమనిన్నీ యిచ్చేది లేదనిన్నీ జవాబు చెప్పారు రామిరెడ్డి వెంకటరెడ్డి వగైరా పెత్తందారులు.

డిస్మిస్ చేయబడ్డ కరణం కోసూరి శ్రీరాములుగారే యింకా ఉద్యోగంలో ఉన్నారు. వారు రైతులను బాధించుటకై 28-10-38 తేదీ రాత్రి కాలవకు గండ్లు పెట్టించి తెల్లవారే సరికి పోసప్పియరు గారిని తీసుకువచ్చి గండ్లు రైతులు పెట్టినట్లుగా వ్రాయించినారట. 27-10-38 తేదీన గ్రామంలో గొప్ప వర్షము కురిసింది. 28 వ తేదీన రైతులు గండ్లెందుకు పెడతారు? పైగా పొట్టమీద నున్న వరికి నీరెక్కువైతే తెల్లరంకి వేస్తుంది.

పై విషయాలతో చిని తాలూకా రైతుసంఘ సహాయ కార్యదర్శి పేకేటి రంగారెడ్డి వగైరా 106 గురు రైతులు జిల్లా కలెక్టరు గారికి 31-10-38 తేదీన వ్రాశారు. జిల్లా, తాలూకా కాంగ్రెసు నైతు సంఘాలకు, శ్రీ కాట్రగడ్డ వెంకట నా[illegible]రావు యం. యల్. యే. గారికి కూడా తెలియపరచారు.

(ఒక విలేఖరి)

★ ★ ★

జిల్లాబోర్డు పాఠశాలల దుస్థితి.

తిరువూరు తాలూకా పల్లెటూళ్లలో గల పాఠశాలలు చాలా భాగం పిల్లలుంటే మాష్టరు లేక మాష్టరుంటే పిల్లలు లేక ఎప్పుడూ స్కూళ్లు తెరచియే యుండవు.

ఈ మధ్య పోశ్యభట్ల సత్యనారాయణగారు, రామినేని పిచ్చయ్యగారు మేమూ కలసి తిరిగి నప్పుడు తెల్లదేవరపల్లిలో యున్న స్కూలు విషయమై విచారించగా ఈ దిగువ విషయములు తెలిసినవి.

అప్పటి బోర్డు స్కూలు మాష్టరుగారికి బోర్డువారు యిచ్చే జీతం గాక విద్యార్థుల వద్ద నుండి చిన్న పిల్లలకు నెల 1కి 0-1-0 లున్నూ, పెద్ద పిల్లలకు నెల 1కి 0-8-0 లున్నూ వసూలు చేయుచునియు, ఆ గ్రామములో యున్న గంగవల్లి వెంకట్రామారావుగారు వగైరా వారి అన్నదమ్ముల తాలూకు వ్యవహారములు చూచినందుకు నెలకు 2 బస్తాల ధాన్యం యిచ్చెదరనియు. ఎల్లప్పుడునూ గంగవల్లివారి వ్యవహారంలు చూచుటతోడనే సరి పోవుచున్నందున నెలకు వారం దినములైనా పాఠశాల తెరచియుండదు గాని స్కూలు తెరచియున్నా మూసియున్నా విద్యార్థుల వద్ద నుంచి వసూలు చేయు వేతనములు మాత్రం తప్పుటలేదని తెలిసినది.

(ఒక విలేఖరి)

కాకినాడ ఎయిడెడ్ ఎలిమెంటరీ స్కూళ్ళ మేనేజరులు చేయుచున్న అక్రమ కార్యములు.

అయ్యా,

ఎయిడెడ్ ఎలిమెంటరీ స్కూళ్ళలో పని చేయుచున్న ఉపాధ్యాయులు వారియొక్క మేనేజర్ల వల్ల చిరకాలము నుండి అర్థికము గాను శారీరకముగాను అనేక కష్టములు పడు చున్నారు. వారి శ్రమయును, కాలమును, సరియైన ప్రతిఫలము కాని తమ 8-0-0 ఉద్యోగమునకు వినియోగించు చున్నారు. స్వార్థపరులైన మేనేజరులు ఉపాధ్యాయులను చేయు చున్న అక్రమములను గుర్తించి ప్రభుత్వము వారు ఎయిడెడ్ స్కూళ్ళ ఉపాధ్యాయుల కష్టములను తొలగించుటకు మదరాసు ఎలిమెంటరీ విద్యా చట్టములో స్కూలునకు వచ్చెడి మొత్తం గ్రాంటులో 85% గ్రాంటు ఉపాధ్యాయులకు చెందవలయుననియు పరీక్షాధికారుల (Inspecting officers) కు ఒప్పించెడి కారణములతో కూడిన (Three months Notice) ఇచ్చినదే తమ అధికారములో నున్న ఉపాధ్యాయులను తీసివేయుటకు వీలు లేదనియు మొదలగు మార్పులను గావించిరి.

ఈ మార్పులకు ఉపాధ్యాయులమైన మేము ప్రభుత్వమునకు హృదయ పూర్వక వందనము లర్పించుచున్నాము.

ఈ మార్పులు కల్గిన నాటినుండియు కాకినాడ ఎయిడెడ్ స్కూళ్ళ మేనేజరులు మీటింగులపై మీటింగులు పెట్టుకొని తమ అక్రమ, అవినీతి కరమగు కార్యములను ఇంకను ఎక్కువగా సాగించుటకు పూనుకొనుచున్నారు.

పూర్వమునవలెనె తక్కువ జీతము లిచ్చి ఎక్కువ జీతములకు సంతకములు చేయుమనియు, ప్రతిఫలము లేని ప్రోనోట్లు వ్రాయుమనియు తమయొక్క యుపాధ్యాయులను బలవంతము చేయుచున్నారు. Certificate ను పూర్తిగావించుకొనుటకు 1½ సంవత్సరం Practical Service యుండవలయునని ప్రభుత్వము గావించిన నిర్బంధము వలన మేము పూర్తిగా మేనేజరుల దయపై ఆధారపడవలసియున్నది. అందుచే వారు మమ్ములను తమ స్కూళ్ళ వ్యాపారమునకు పనిముట్లుగా నుపయోగించు కొని మమ్ములను ఆర్థికముగా దోచుకొనుటయే గాక కొన్ని అవి నీతి వాక్యములద్వారా నీతి దూరులుగా చేయుచున్నారు. ఇట్టి దౌర్జన్య పూరితమైన "మేనేజుమెంటు పద్ధతి నశించు గాక" అని టిన్నివేలులోని ఉపాధ్యాయులు కేకలు వేసినంత మాత్రమున ఉపాధ్యాయులు దౌర్జన్యమును పురిగొల్పుచున్నారని గౌరవనీయులు స్వరాజ్ మంత్రిగారు ఉపాధ్యాయులను మందలించిరి. కాని ఎలిమెంటరీ బడి పంతుళ్లెక్కడ? దౌర్జన్య మెక్కడ? ప్రభుత్వం వారు మాకు కలుగజేసిన హక్కులను సరిగా అమలు పర్చుటకు మేనేజరులను మేము కోరుచున్నాము. ప్రభుత్వమువారు యుపాధ్యాయుల పరిమితో న్యాయమైన హక్కుల గొసంగినను మేనేజరులు, కుతంత్రములచే ప్రభుత్వ శాసనమునొక్క ఆశయము నిరోధించుటకు ప్రయత్నించుచున్నారు. కొన్ని చోట్ల చిల్లర మేనేజరులు అపకారములను యుపాధ్యాయుల మెడల పైకించుటకై ప్రవర్తించుచున్నారు.

తాము చెప్పినట్లు వినని ఉపాధ్యాయులకు సరియైన కారణములు లేకున్నను Three Months Notices జారీ చేయుచున్నారు. ఈ పట్టణములో నూతనముగా స్థాపింపబడిన ఎయిడెడ్ స్కూళ్ళ ఉపాధ్యాయ సంఘమునందు సభ్యులుగా చేరినను, అధమ పక్షము ఆ సభ యొక్క మీటింగులకు హాజరైనను పనినుండి తొలగించెదమని కొందరు మేనేజర్లు తమ యొక్క యుపాధ్యాయులను బెదరించుచున్నారు. మమ్ములను శాశ్వతముగా అంధకారములో నుంచుటయే వారి తలంపు కాబోలు!

కాబట్టి ప్రభుత్వము ఉపాధ్యాయుల రక్షణ కొరకు గావించిన హక్కులను మేనేజర్లు తమ యిష్టములచే నోడించి భగ్నము చేయవలెనని యున్న ప్రభుత్వమువారు గమనించి, అట్టి అక్రమ చర్యల సందర్భములో మేనేజరులపై తగు చర్య తీసుకొని ఉపాధ్యాయులను, ప్రభుత్వ శాసనమును రక్షించుట అవసరమని వినయ పూర్వకముగా ప్రభుత్వమునకు మనవి చేసుకొనుచున్నాము.

ఇట్లు,
సెక్రటరీ.
కాకినాడ ఎయిడెడ్ స్కూళ్ల ఉపాధ్యాయ సంఘం

★ ★ ★

కాకినాడ రేంజి ఎయిడెడ్ ఎలిమెంటరీ స్కూళ్ల ఉపాధ్యాయులకు ఒక విజ్ఞప్తి.

ఎయిడెడ్ స్కూళ్ళ ఉపాధ్యాయ సోదరులారా! ప్రతి దినము మేనేజరుల వలన పొందు చున్న బాధలు మీకు వేరుగా తెలియజేయ నవసరము లేదు. ఆ బాధలను సాధ్యమైనంత త్వరలో తొలగించు కొనుటకు కాకినాడలో ది 16-10-38 తారీఖున కాకినాడ సెంటర్ ఎయిడెడ్ స్కూళ్ళ ఉపాధ్యాయ సంఘమును నూతనము నెలకొల్పితిమి. కావున ఈ సంఘము నందు కాకినాడ రేంజిలోనున్న ప్రతి ఎయిడెడ్ స్కూలు యుపాధ్యాయుడును సభ్యుడుగాచేరి సాధ్యమైనంత త్వరలో ఈ సంఘమును కాకినాడ రేంజి ఎయిడెడ్ స్కూళ్ళ ఉపాధ్యాయ సంఘముగా మార్చవలయునని ఆయా గ్రామములలోనున్న ఉపాధ్యాయులను కోరుచున్నాము.

ఇట్లు,
సెక్రటరీ
కాకినాడ ఎయిడెడ్ ఎలిమెంటరీ స్కూళ్ళ ఉపాధ్యాయ సంఘము.

★ ★ ★

జమీందార్ల కుట్ర.

29—10—38 నెల్లూరు జిల్లా కోవూరు తాలూకా బుచ్చిరెడ్డిపాలెం గ్రామములో గ్రామ మధ్యయందు రచ్చమీద ఒక ఆడుమనిషి చని పోయి యుండెను. ఆమె యీ గ్రామమునకు 1 మైలు సమీపమున యుండు మిక్లెన్‌పేట కాపురస్తురాలు. ఆమెపేరు కొండమ్మ. ఆమె వడ్డె కులస్తురాలు. ఆమె దండ వ్యాపారముచే జీవించు చుండెడిది. ఏకారణముచేతనో ఆత్మ హత్య చేసుకొని చనిపోయెను. బుచ్చిరెడ్డిపాలెములో దొడ్లవారు అను జమీందార్ల యొక్క గొప్ప కుటుంబము యున్నది. శ్రీవారి కుటుంబమునకు సంబంధించిన గవర్నమెంటు అమీనా లాంటి అల్లూరు బలరామిరెడ్డిగారు యున్నారు. ఈ గ్రామ కాపురస్థులున్ను స్వతంత్ర జీవులున్నగు 1. మోర్ల యానాదయ్య (కోవూరు తాలూకా రైతు సంఘం కార్యదర్శి) 2. కోట అబ్బాయి 3. పులిచ్ పెంచలయ్య (కాంగ్రెసు సోషలిస్టు) అనే యువకులు కలరు. పై యువకులపై లిమ్మరస్ని బలరామయ్య మరికొంత మందితో మరియు కలిసి యీ ఆడమనిషి హత్య చేసినట్లున్ను కొన్ని నగలు అపహరించినట్లున్ను 29-10-38 రిపోర్టు యిచ్చి 1. షేక్ మదారుసాహెబు 2. షేక్ [illegible] సాహెబు అను యిద్దరు మహమ్మదీయులను కొంత గడ్డము లంచము యిచ్చి నేరము చేసినట్లుగా పై యువకులమీద పంచాయితీ యొక్క ఆధారము చెప్పించినారు. అంతట బుచ్చిరెడ్డిపాలెం పోలీసు సబ్ యిన్‌స్పెక్టరు శ్రీరాములు వచ్చి వారున్ను, ఆత్మకూరు సర్కిల్ యిన్‌స్పెక్టరుగారైన శ్రీ పూసలకాలం వెంకటేశ్వరావుగార్లున్ను మిక్కిలి శ్రమపడి న్యాయమును విమర్శింపగా పైసాక్షులకు ఏమియు తెలియదు అనిన్ని రాచబందువు అల్లూరు బలరామిరెడ్డి వగైరా చెప్పమంటే చెప్పినాము అని చెప్పినారు. [illegible] యువకులు [illegible] నగలు యావత్తు యల్లామసాహెబులో కొండమ్మయే యిప్పటికి రెండు మాసముల క్రిందట పదువ యుంచినట్లున్ను సదరు నగలను పోలీసువారు స్వాధీనం తమ స్వాధీనములో యుంచుకొని యున్నారు అని తెలిసినది. ఈ అక్రమ చర్యను గురించి జమీందార్ల యొక్క నిరంకుశత్వమును గ్రామమంతయు నిరసించు చున్నది. యిలాంటి అక్రమ చర్యలను యిక మీదట జరుగకుండా ప్రభుత్వమువారు చేయుదురు అని మా ప్రార్థన.

బుచ్చిరెడ్డిపాలెం 5—11—38 } ఇట్లు బుచ్చిపోలయ్య.

గత మాసం రోజులలో ప్రపంచ మేవిధముగా పరిణామము చెందినదీ చూచ్దాము.

జకోస్లొవేకియా

జకోస్లొవేకియాలో ఒక భాగమైన రుథీనియా, కమ్యూనిస్టు పార్టీని నిషేధించింది. ఇది జరిగిన మరికొన్ని రోజులకు కమ్యూనిస్టు పార్టీని స్లోవకు ప్రాంతము, జకోస్లోవేకియా ప్రభుత్వము కూడ నిషేధించింది. అవరకు 30 మంది పార్లమెంటరీ సభ్యులను కలిగియుండిన పార్టీ, జకోస్లొవేకియా స్వాతంత్ర్యాన్ని కాపాడ దానికి తీవ్రంగా పని చేయుచున్నందున నిషేధింప బడింది. ఏదో ఒక రీతిని జర్మనీతో సఖ్యంగా ఉండాలని జకోస్లొవేకియా ప్రయత్నిస్తూ ఉంది. రుథేనియాలో ఒక్క కమ్యూనిస్టు పార్టీయే గాక, అసలేపార్టీ గూడ ఉండకూడదని కూడ నిషేధింపబడింది. జకోస్లొవేకియా యంతటను ఇట్టి నిషేధము త్వరలో వస్తుంది. అంటే హిట్లరు ప్రభుత్వాన్ని అనుకరించడ మన్నమాట. యూదులను హింసించడానికి జకోస్లొవేకియాలో ఆరంభ మయిందంటే ఈ అనుకరణ ఎంతవరకు వెళ్ళిందీ స్పష్టమవుతుంది.

జకోస్లొవేకియా, జర్మనీ అనుగ్రహము సంపాదించుకోడానికి డాక్టరు బెనీస్ తన పదవికి అడ్డంకమని, రహస్యంగా లండనుకు విమానములో వచ్చివేశారు. అప్పటినుండి అమెరికాకు వెళ్ళి, అక్కడి విశ్వవిద్యాలయాలలో ఉపన్యాసాలిస్తూ జీవిస్తాడట ఇకనుండి.

అంతేగాదు. టక్, ఇంగ్లండునుండితానుతెచ్చిన [illegible] నోట్లను ఖర్చుచేసి, జకోస్లొవేకియాలో జర్మని సరిహద్దు నుండి, రెండవ కొనయందున్న రుథేనియా వరకు, రుమేనియను సరిహద్దువరకు, సైనికుల రాకపోకలకు వీలుగా ఉండేటట్లు ఒక రస్తాను కూడ నిర్మిస్తూఉంది.

జర్మనీ అనుగ్రహము సంపాదించడానికి, ఇన్ని పనులుచేసినా, జకోస్లొవేకియాకు ఆ అనుగ్రహం మాత్రము ఇంకా కలుగలేదు.

హంగరీ జకోస్లొవేకియాతో ఆరంభించిన రాయబారాలు సవ్యంగా నడువలేదు. హంగేరియా కోరిన ప్రదేశాన్నంతా ఇవ్వడానికి జకోస్లొవేకియా మొదట ఒప్పుకోలేదు. పిదప చాల వరకు ఒప్పుకొంది. కాని, ఆవిధంగా ఒప్పుకొన్నంత ప్రదేశాన్నంతా హంగేరియా తన సైన్యము ఆక్రమిస్తుందని, మిగిలిపోతున్న మిగిలిన ప్రదేశమును గూర్చి, ఇటలీ, జర్మని, పోలండుల మధ్యవర్తిత్వానికి వదిలివేయాలని సూచించింది. కడకు ఇంగ్లండు, ఇటలీల మధ్యవర్తిత్వము క్రింద ఈసమస్యను తేల్చారు. మరియొక పర్యాయము జకోస్లొవేకియా నుండి మరికొంత రాష్ట్రాన్ని, హంగేరికి వచ్చేటట్లు ఇటలీ జర్మనీ రాయబారులు నిర్ణయించారు. రుథేనియనులు ఎక్కువ జనాభా ఉండినను, రుథేనియను పట్టణమువైన ఉజరోద్, ముకెనివా పట్టణాలు హంగేరియాకు ఇవ్వబడ్డాయి. ఆదేవిధంగా స్లోవేకియా పట్టణాన్ని కోసినిని కూడ హంగేరికి ఇచ్చారు. దీనివలన జకోస్లొవేకియాలోని స్లోవకు ప్రాంతానికి, రుథేనియను ప్రాంతానికినీ మధ్య సంబంధం లేకుండాపోయింది. అంటే ఈవరకున్న రైలుమార్గాలు హంగరీకి చెందాయి.


అసలు హంగరీ రుథేనియా నంతను, పోలెండు తాను పంచుకోవాలని, పోలెండు సరిహద్దు, తన సరిహద్దు ఒకటిగా ఉండాలని [illegible] పట్టింది. ఇటలీ దానిని బలపర్చింది. కాని, పోలెండు, హంగేరీలకు ఒకే సరిహద్దు ఉన్నట్లో రుమేనియాలో కూడ ఈ రెండునూ, కాని జర్మనీ ప్రాబల్యము మరింత హెచ్చుగా ఈ ప్రాంతాలందు వ్యాపించవచ్చుననని ముస్సోలినీ ఆలోచన. కాని హిట్లరు హంగరీ, పోలెండులకు ఒకే సరిహద్దు, రుమేనియాకు వెళ్ళే మార్గమును లేకుండ జేస్తుందని ఒప్పుకోలేదు.

స్లోవక్కుల కిష్టమున్న స్వతంత్రాధికారమింకను చట్ట పూర్వకంగా ఇవ్వలేదని స్లోవక్కులు ఇక ముందు జకోస్లొవేకియా ఫెడరలు ప్రభుత్వములో పాల్గొనమని ప్రకటించారు. కాని జెక్కు ప్రభుత్వము, 17 వ తారీఖున పార్లమెంటును సమావేశపర్చి, అట్టి చట్టాన్ని చేస్తామనియు, ప్రెసిడెంటు పదవికి, ప్రస్తుతము విదేశాంగ మంత్రిగా ఉన్న చావలోవస్కీని ఎన్నుకొంటామనియు ప్రకటించింది. చావలోవస్కీని అధ్యక్షునిగా ఎన్నుకోవాలని హిట్లరు హుకుము జారీ చేశాడట.

జర్మనీ : కాలనీలు

జర్మనీ, మధ్య యూరపులో, ఇంగ్లండు, ప్రాంసుల పలుకుబడిని పూర్తిగా తగ్గించివేయుటయే గాక, ఈ వరకు జర్మనీకి చెందిన కాలనీలను తిరిగి ఇచ్చివేయాలని ఉపన్యాసాలు. ప్రచారము సాగుతూ ఉంది. బ్రిటిషు ప్రభుత్వానికి, గత ఐరోపా యుద్ధ ఫలితంగా వచ్చిన కాలనీలు. ఆఫ్రికా ఖండములో, టాంగనీకా, సౌత్ వెస్టు (నైరుతి) ఆఫ్రికాలు. వీనిని తిరిగి ఇచ్చివేయడానికి లోలోపల ఛాంబర్లేను అంగీకరించియుండినా ఇంగ్లండులోను, దక్షిణ అమెరికాలోను, కడకు, ఈ రెండు మాండేటు రాష్ట్రాలలోను, జర్మనీకి తిరిగి ఇచ్చివేయడానికి తీవ్ర వ్యతిరేకత బయలుదేరింది.

జర్మనీనుండి ప్రాంసు దేశానికి వచ్చిన కామరూన్ అను ప్రాంతమునుకూడ (ఆఫ్రికా ఖండములోనిదే) జర్మనీకి తిరిగి ఇచ్చివేయడానికి ప్రాంసు దేశములోకూడ వ్యతిరేకత బయలుదేరింది. ప్రాంసులో మితవాద పార్టీ కామరూన్‌లను తిరిగి ఇచ్చివేసిన ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు చేస్తామని ప్రకటించారు.




హెర్ హిట్లర్

జర్మనీ నియంత హిట్లరు రోజు రోజు విషపూరిత ఉపన్యాసాలిస్తూ ఉన్నాడు. బ్రిటనులో తన్ను వ్యతిరేకిస్తున్న చర్చిల్, ఈడెన్, డఫ్ కూపర్లపై కారాలు మిరియాలు నూరుతున్నాడు. వీరే ఇంగ్లండులో, ఛాంబర్లేనును త్రోసేసి అధికారానికి ఎన్నికలలో వస్తే ఇంగ్లండుతో యుద్ధము తప్పదని బెదిరిస్తూ ఉన్నాడు. ఇంగ్లండులో పత్రికా స్వాతంత్ర్యాన్ని కూడ అరికట్ట మంటున్నాడు. ఛాంబర్లేను ప్రభుత్వం బహిరంగంగా గాకపోయినా రహస్యంగానైనా, పత్రికల నోరు నొక్కుతూ ఉంది. హిట్లరుకు భయపడి, హిట్లరును విమర్శించిన రెండు అతివాద పత్రికలను అప్పుడే స్విట్జర్లాండు ప్రభుత్వము అణచివేసింది.

జర్మనీకి ఈ వరకు చెందిన కాలనీలు తిరిగి వారికిచ్చివేయడం న్యాయమని ఇటలీ పోలండులు జర్మనీని బలపరుస్తూ మాట్లాడుతున్నాయి. అంతేగాక, పోలండు, కాలనీలను తిరిగి పంచుకొనేటప్పుడు, తనకుకూడ ఆఫ్రికాలో కొంత ముట్ట జెప్పాలని అడిగింది.

ప్రాంసు, ఇంగ్లండులు, జర్మనీనుండి తామదివరకు తీసుకొన్న కాలనీలను తిరిగి ఇచ్చివేయడానికి ఇష్టపడక, పోర్చుగల్‌కు హాలండుకు ఉన్న కాలనీలను జర్మనీకి ముట్ట జెప్పడానికి ప్రయత్నిస్తూ ఉన్నట్లుకూడ వదంతులు బయిలు దేరాయి. ఇది చాల అన్యాయమని, దీనిని ఏ మాత్రము తాము అంగీకరించమనీ ఆ రెండు దేశాలలోని పత్రికలు ప్రకటించాయి.

ఫ్రాన్సు—ఇంగ్లండు

మ్యూనిక్ ఒడంబడికను సమర్థిస్తూ బ్రిటిషు మంత్రులు తెగ ఉపన్యాసాలిస్తూ ఉన్నారు. సర్ సామ్యూల్ హోరు, హాలిఫాక్సు ప్రభువు (ఇర్విన్ ప్రభువు) ఛాంబర్లేను ఉపన్యాసాలు ఇస్తూ ఉన్నారు. మ్యూనిక్ ఒడంబడిక ఫలితంగా అమెరికా యూరపు దేశాలను నమ్మి ఉంటే లాభములేదని తన నౌకా దళాన్ని, విమాన దళాన్ని అమితంగా పెంచుతూ ఉంది. 10000 విమానాలను నిర్మించాలని నిర్ణయించుకుంది.

అంతేగాక, ఇంగ్లండుతో వర్తకవు బేరం ఐడికను గూర్చి రాయబారాలు సాగించింది కాని, తనకు కావలసిన సదుపాయాల నన్నింటిని ఇంగ్లండు యివ్వ నిరాకరించినందున, ఈ రాయబారాలు తాత్కాలికంగానైనా వెనుక పడ్డాయి. అమెరికా. ముందు ముందు యూరోపు విషయాలలో జోక్యము కలిగించుకోడానికి, తన వర్తక వ్యాపారాలను పెంపొందించ జేసుకోడానికి, ఇంగ్లండుతో పోటీపడుతుందని ఈ ఘటనలే తెలియ జేస్తున్నాయి.

ఇంగ్లండు కూడ ఆయుధాలను విరివిగా తయారు చేస్తూ ఉంది. మొన్న సెప్టెంబరు నెలాఖరున తమ రక్షణ ఏర్పాటులు చాల లోపభూయిష్టమని గ్రహించింది. వానిని పూర్తి చేయడానికి పూనుకుంటూ ఉంది. దాని కోసం, సర్ జాన్ ఆండర్సనును, మంత్రి వర్గంలోకి తీసుకుంది. ఇంగ్లండులో శాంతి సమయములోనే, ఎవరెవరు ఏమే పనులు చేయవలని యుంటుందో నిర్ణయించి యుద్ధ కార్యాలను పూర్తి చేయడానికి ఏర్పాటు చేస్తూ ఉంది. అంటే నేటినుండి ఇంగ్లండులోని ప్రజా సామాన్యమంతా యుద్ధంలో పాల్గొనుటకు వారి వారి స్థానాలను నిర్ణయిస్తూ ఉంది. యుద్ధము వచ్చిన వెంటనే, వారందరూ నిర్బంధంగా ఆయా పనులు చేయాలని ఉంటుంది.

ఇంగ్లండు జర్మనీతో కలసి, తన విధానాన్ని పూర్తి గావించాలని ప్రయత్నిస్తూ ఉంది. ముస్సోలినీ (ఇటలీ నియంతతో)తో చేసుకొన్న ఒడంబడికను అమలులోనికి తెస్తామని పార్లమెంటులో ప్రకటించారు. అంటే అబిసీనియాను ఇటలీ రాజ్యంగా గుర్తించింది. స్పెయినులో ప్రాంకో ప్రభుత్వాన్ని గుర్తించి, యుద్ధహక్కు లివ్వడానికి తయారు; దీనికి వ్యతిరేకంగా ఇంగ్లండులో తీవ్ర ఆందోళన సాగుతూ ఉంది. లేబరు పార్టీ, లిబరలు పార్టీ, కమ్యూనిస్టు పార్టీలు కలసి పనిచేస్తూ ఉన్నాయి. ఈ ఛాంబర్లేను ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి. అందుచే యుద్ధాన్ని అపుచేశానన్న భ్రమ ప్రజలలో కొంతమంది అమాయకులకు ఉన్నది పోకముందే ఎన్నికలు జరపాలని ప్రయత్నిస్తూ ఉన్నారు.

ఈ బ్రిటిషు రాజనీతిని చూచి ప్రాంసు కంగారు పడుతూ ఉంది. మ్యూనిక్ ఒడంబడిక వలన యూరపులో తన ప్రాధాన్యం కోల్పోయింది ప్రాంసు. ప్రాంసు పత్రికలన్నీ, ఇంగ్లండు నేడు జర్మనీతో కలసి ప్రపంచాన్ని పంచుకోడానికి చూస్తూ ఉందనీ, జర్మనీ ఇటలీ ఐక్యతకన్న ప్రధానమైనది [illegible] జర్మనీ ఐక్యత అని, ఇంగ్లండు ఈ సమ్మేళనములో జర్మనీ ఇటలీలకు ప్రధాన స్థానమిచ్చి, తాను రెండవ స్థానము వహిస్తూఉందని గోల పెడుతున్నాయి.

కాని, ప్రాన్సులోనే, దలడియరు ప్రభుత్వము, జర్మనీని ఎదుర్కొనే నీతిని అవలంబించడం లేదు ప్రజా తంత్రాన్ని కాపాడే నీతిని అవలంబించడము లేదు. ఇంగ్లండు జర్మనీలు ఎట్లు పరస్పరం యుద్ధం చేయమని ప్రకటించాయో అలాంటి ఒడంబడిక కోసం, దలడియరు, బానెటులు, (ప్రెంచి మంత్రులు) ప్రయత్నిస్తూ ఉన్నారు. ఇందుకై బెర్లిన్‌లోని ప్రెంచి రాయబారి ఫ్రాంకోయిస్ పోన్‌సెట్ తీవ్రముగా కృషి సల్పుతున్నాడు.

బానెట్, దలడియరులు ప్రెంచి రాడికల్ సోషలిస్టు పార్టీకి చెందిన వారు. వీరి పార్టీ సమావేశము ఈ మధ్యనే మార్సెయిల్సులో జరిగింది. అప్పుడు మ్యూనిక్ ఒడంబడికను బలపరుస్తూ తీర్మానించ బడింది. కమ్యూనిస్టులు వ్యతిరేకంగా ప్రెంచి పార్లమెంటులో ఓటు చేసినందుకు ఖండించారు. దలడియరు ఉపన్యాసం, ప్రెంచి మితవాద పత్రికలలోని వ్రాతలు కమ్యూనిస్టు పార్టీపై విషాన్ని గ్రక్కుతున్నాయి. ప్రెంచి కమ్యూనిస్టు పార్టీని నిషేధించడానికి చూస్తున్నారు. విమానాలను తయారుచేసే ఫ్యాక్టరీలలోని కార్మికులు వారానికి 45 గంటలు పని చేయాలని, 40 గంటల వారాన్ని రద్దు చేస్తూ ప్రెంచి ప్రభుత్వం ప్రకటించింది. కార్మికులు ఆ ప్రకారము పని చేయడానికి నిరాకరించారు.

ప్రాంసులో పాపులరు ఫ్రంటు విచ్ఛిన్నమయింది. రాడికల్ సోషలిస్టు పార్టీవారు, ప్రెంచి సోషలిస్టు పార్టీతోను, కమ్యూనిస్టు పార్టీతోను కలియక, ప్రెంచి మితవాదులతో కలసి పని చేయడానికి తయారవుతున్నారు. ప్రెంచి ఆర్థిక సమస్యలను పరిష్కరించడానికి, పాల రేనాడ్‌ను, ఆర్థిక మంత్రిగా ఏర్పాటు చేశారు. ఆతను ఆర్థిక పునర్నిర్మాణానికి కావలసిన చట్టాలను (డిక్రీలను) తయారు చేస్తున్నాడు. కార్మికులు తమ హక్కులను భంగకరమైన ఎక్కువ గంటల పని చట్టాలను ప్రతిఘటించడానికి తయారుగా ఉన్నారు.

ప్రాంసులోకూడ స్పెయినులోవలె అంతర్యుద్ధము వచ్చే సూచనలు కనపడుచున్నాయి. స్పెయినునుండి తిరిగి వస్తూ ఉన్న ఇంటర్నేషనలు బ్రిగేడు వాలంటీర్లను ప్రాంసు తన దేశములో మొదట కాలు పెట్టనివ్వలేదు. తరువాత రాయబారాలు సాగిన పిమ్మట, తన దేశం గుండా, వారి వారి దేశాలకు పోవడానికి ఒప్పుకొంది. ఈ విషయాలను చర్చించడానికి పార్లమెంటును సమావేశ పర్చవలయునని ప్రెంచి సోషలిస్టు పార్టీ నాయకుడు బ్లూం, దలడియరును కోరాడు.

ఇంగ్లండు : ఐర్లండు

ఇంగ్లండు జర్మనీ, ఇటలీలతో పడే బాధ చాలక, ఐర్లండు నుండి కూడ ఒక సమస్యను ఎదుర్కొనవలసి వచ్చింది. ఐర్లండు ద్వీపము లోని అల్‌స్టరును, ఐర్లండులో కలపడానికి బ్రిటను అంగీకరించాలన్నాడు డివెలరా. అల్‌స్టరుకు స్వతంత్రత ఇప్పుడువలె ఉంటుందనియూ, దాని పార్లమెంటు కూడ ఇప్పటివలె ఉంటుందనియూ కాని, ఇప్పటివలె అల్‌స్టరు తన ప్రతినిధులను ఇంగ్లండు పార్లమెంటుకు పంపక, ఐర్లండు పార్లమెంటుకు పంపాలని డివెలరా కోరాడు. ఈ విధంగా చేయకపోతే, ఎప్పుడైనా యుద్ధం వచ్చినపుడు తాను ఇంగ్లండుకు ఏమీ సాయము చేయజాలననిఅన్నాడు. ఆ విషయమును నిర్ణయించవలసింది అల్‌స్టరు కాని తాను కాదని బ్రిటిషు మంత్రులు జవాబు చెప్పి ఊరుకున్నారు.

ఇంగ్లండు : పాలెస్టయిను

పాలెస్టయినులో అరబ్బులు తమ ప్యారలల్ ప్రభుత్వాన్ని స్థాపించి బ్రిటిషు ప్రభుత్వాన్ని ఢీకొంటూ ఉన్నారనీ. వీరిని అణచడానికి మార్షలులా ప్రయోగించారని ఈవరకే తెలుసు పాఠకులకు. జెరుసలేమును, బ్రిటిషు సైనికులు ఇల్లిల్లు ఆక్రమించి, సోదా చేయసాగారు. తుపాకి గుర్తులు భుజం మీద ఉండే అరెస్టు చేయడానికి మొదలు పెట్టారు. కాని అరబ్బులు, భూగర్భ మార్గాల ద్వారా తప్పించుకపోయారు. హిట్లరు సాయాన్ని వేడుతూ కొందరు అరబ్బు విద్యార్థులు బెర్లిగ్రాములు కూడ పంపారు. హిట్లరు కూడ బ్రిటిషు ప్రభుత్వాన్ని మొన్నటి నవంబరు 8వ తారీఖు ఉపన్యాసంలో ఎత్తి పొడిచాడు. బ్రిటిషువారికి మధ్య ఐరోపా విషయాలేమీ తెలియవని, చర్చిలు లాంటివారు మాటిమాటికి ప్రజా తంత్రం, ప్రజాతంత్రం అని గోల పెట్టడము శుద్ధ అవివేకమనీ అంటాడు. హిందూ దేశములోను, ఈజిప్టులోను, పాలెస్టయినులోను ఉన్న పరిస్థితులు తనకు తెలియదు. అందుచే ఈ విషయాలలో బ్రిటిషు ప్రభుత్వానికి వ్యతిరేకంగా తానేమీ మాట్లాడుటకు; కాని, తనకు ప్రజాతంత్రం బోధించడానికి ముందు, పాలెస్టయినులో ప్రజాతంత్రం నెలకొల్పడం మంచిదని హిట్లరు ఎత్తిపొడిచాడు. కాని ఈ ఎత్తిపొడుపు తప్ప మరేమీ చేయలేదు.

పాలెస్టయినులో ఇంగ్లీషు ప్రభుత్వము దూరాను హైఫా, జాఫాలోకూడ ఇల్లిల్లు అరబ్బు తిరుగుబాటుదారుల కోసం వెదుకుతున్నారు. ప్రతి అరబ్బు, తాను ఫలానా అని తెలియజేసే ఐడెంటిటీ కార్డులు తీసుకోవాలని బ్రిటిషు ప్రభుత్వం ప్రకటించింది. తీసుకుంటే కాల్చి చంపుతామని అరబ్బు ప్రభుత్వ ప్రతిఘటన. దానితో అరబ్బులు తీసుకోలేదు. అరబ్బుల రాకపోకలను కంట్రోలు చేయాలని, ప్రయాణము చేసే వారందరు కూడ, ఇట్టి కార్డులే తీసుకోవాలంది ప్రభుత్వం. దీనికి వ్యతిరేకంగా రాకపోకల మార్గాలన్నిటి యందును సమ్మెను నడుపుతున్నారు అరబ్బులు. మొన్న మూడు రోజులు పాలెస్టయిను అంతా సర్వవ్యాపక సమ్మె ప్రకటించారు. దీనిని బలపరుస్తూ సిరియాలో కూడ అరబ్బులు ప్రదర్శనాలు సాగించారు.

బ్రిటిషు ప్రభుత్వం పాలెస్టయిను సమస్యను పరిష్కరించడానికి పీల్ కమిటీని పంపింది. పీల్ కమిటీ పాలెస్టయినును అరబ్బు రాజ్యముగాను, యూదుల రాజ్యంగాను, మరికొంత భాగాన్ని బ్రిటిషు మాండేటు రాజ్యముగాను విభజించి, అరబ్బు, యూదుల రాజ్యానికి స్వాతంత్ర్య మివ్వమన్నది. వివరాలు పూర్తి చేయమనీ ఉడ్‌హెడ్ కమిటీని మరియొకదానిని బ్రిటిషు ప్రభుత్వం ఏర్పరచింది. దీని రిపోర్టు గతవారం వెలువడింది. విభజన సూచనలను కొన్ని మార్పులతో అధిక సంఖ్యాకులు అంగీకరించారు. కొందరు విభజన వలన, యూదులకు, అరబ్బులకు ఘర్షణ మరింత ఎక్కువవుతుందే గాని మరేమీ ప్రయోజనముండదన్నారు.

ఈ రిపోర్టు చేరగనే బ్రిటిషు ప్రభుత్వము క్రొత్త నిర్ణయానికి వచ్చింది. పాలెస్టయిను విభజన లాభములేదని విరమించుకొంది. పాలెస్టయిను అరబ్బులను, పాలెస్టయిను యూదులను లండనులో ఒక కాన్ఫరెన్సును, ముందు మన దేశం కోసం పిలిచిన రౌండు టేబిలు లాంటి కాన్ఫరెన్సును, పిలుస్తుందట; ఈ కాన్ఫరెన్సులో పాలెస్టయిను అరబ్బులు, యూదులు గాక, ప్రపంచ యూదుల సంఘాన్ని తదితర అరబ్బుదేశ ప్రభుత్వాలను కూడ ఆహ్వానిస్తుందట; కాని అరబ్బుల స్వాతంత్ర్యం కోసం పోరాడిన అరబ్బు నాయకులను మాత్రము వారు తిరుగుబాటు చేశారు కాబట్టి పిలువదట; ఈ కాన్ఫరెన్సులో ఒక నిర్ణయానికి అందరూ కలసి అంగీకరించకపోతే, తన కిష్టమువచ్చిన నిర్ణయాన్నే అమలులో పెట్టుతానని ప్రకటించింది.



పాలస్టయిన్ విభజన.

దీనిలో ఆశ్చర్యపడవలసిన దేమీలేదు. బ్రిటిషు ప్రభుత్వం రాబోవు యుద్ధంలో పాలెస్టయినుపై పూర్ణ అధికారము తనకు లేనిదే ముప్పు కలుగునని ఎరుగును. అందుచే పీల్ కమిటీలో సూచించిన స్వాతంత్ర్యాన్ని కూడ ఇవ్వక, తన అధికారాన్ని స్థాపించడానికి పూనుకుంటూ ఉంది. లండనులో జరుగబోయే కాన్ఫరెన్సు ఫలితమును గూర్చి తాలితీయులేవరూ అనుమానపడవలసిన అవసరములేదు. దేశము విడిన కాన్ఫరెన్సులో హిందువులు, ముస్లిములు ఒక అంగీకారానికి రాలేక పోతూరు, కాంగ్రెసు రెండు తెగలనుంది. స్వాతంత్ర్యం కోసం పోరాడినవారు గాక బ్రిటిషు బోధకులను పిలవడమే. అంతే అరబ్బు స్వాతంత్ర్య నాయకులను పిలవని ఈ కాన్ఫరెన్సు గతి కూడ, హిందూ దేశమువలె ఒక దానిని రాజ్యాంగాన్ని పాలెస్టయినుకు కూడ అంటగట్టుతారు. పాలెస్టయిను యూదులు ఈ మర్మాన్ని గుర్తించి ఇక ముందైనా అరబ్బులతో కలసి పాలెస్టయినుకు స్వాతంత్ర్యాన్ని కోసం పోరాడాలి. బ్రిటిషు ప్రభుత్వం తమ హక్కుల కాపాడుతుందనుకోవడం వెర్రి తనం. అరబ్బుల సామరస్యంతోనే వారి సమస్య పరిష్కారమవుతుంది. లేనిచో యూరపులో నేడు ఫాసిస్టు విధించే నిష్ఠూరాన్నీ అరబ్బు దేశాలన్నిటిలోనూ అనుభవిస్తారు.

యూరపులో యూదులు

యూరపులో యూదులపై ఫాసిస్టు దేశాలన్నీ తీవ్ర నిర్బంధ విధానాన్ని అవలంబిస్తూ ఉన్నాయి. జర్మనీ, ఆస్ట్రియా దేశాలు చేసిన దురంతాలు అందరికీ తెలిసినవే - ఈ మధ్య జకోస్లొవేకియా, ఇటలీలు కూడ యూదులపై కత్తి కట్టాయి. ఇటలీ యూదులను, ఇటలీ జాతి వారెవరూ వివాహము చేసుకోకూడదని ప్రకటించారు. పోలెండు దేశస్థులగు యూదులను జర్మనీలో ఈ గత వారములో వేలకొలది మందిని అరెస్టు చేసి, పోలెండుకు సరిహద్దుకు తీసుకుపోయి విడిచేశారు. పోలెండు వారిని తమ దేశములోకి రానివ్వలేదు. సరిహద్దులో రెండు దేశాల సైన్యాల మధ్య వీరు ఆరుబయట నానావస్థలు పడవలసి వచ్చింది. కడకు వీరిని కాలక్రమేణ తీసుకోడానికి పోలండు జర్మనీతో ఒడంబడికకు వచ్చింది.

యూదులను జర్మనీ ఈ విధంగా బాధ పెట్టడము సహించలేక ఒక పోలండు యూదుడు, పారిస్‌లో జర్మనీ రాయబారిని, వానరాత్‌ను కాల్చి చంపాడు. జర్మనులో అనేక పట్టణాలలో యూదుల అంగడులను ధ్వంసము చేశారు. తగులబెట్టారు. దోచుకొన్నారు. నాజీలు, స్త్రీలను, బిడ్డలను సైతము చావమోదారు. యూదుల దేవాలయాలను లెక్కలేనన్ని వానిని తగులబెట్టారు. వేలకొలది మందిని అరెస్టు చేశారు. ఈ అరెస్టులు చేసినింది జర్మనీ పోలీసులు గాదు; జర్మనీలోని నాజీ పార్టీవారు. పోలీసులు ఈ దురంతాలను జరుగుతూ ఉంటే చూస్తూ ఆపుచేయలేదు. జర్మను మంత్రి గోబెల్సు, యూదులకు తగిన శాస్తి ప్రజలు చేస్తుంటే పోలీసులే విధంగా వెళ్ళి అడ్డుపడుతారు. అది అసంభవమని ప్రకటించాడు. యూదుల నందరిని మాల పల్లెలలో లాగ, వేరే ప్రత్యేకిస్తారని ఇంకా తీవ్రమైన నిర్బంధ చట్టాలు చేస్తారని వార్తలు. ప్రపంచ మంతా ఈ చర్యలను ఖండిస్తూ ఉంది.

అయితే జర్మనీ నియంతకు కాని, ముస్సోలినీకి కాని లెక్కా? వారి దేశంలో ఆర్థిక దుస్థితి దినదినంగా హెచ్చిపోతూ ఉంది. ప్రజల దృష్టి వాళ్ళ వారి ఆకలి నుండి తప్పించడానికి యూదుల వేటను ఆరంభించారు.

నూతన సంవత్సరం నుండి, యూదుల చిల్లర వ్యాపారం, ఎగుమతి వ్యాపారం చేపట్టరాదని పత్రికలలో పని, చేయరాదనియు, [illegible] ఉంచరాదనియు [illegible] ప్రచురించారు నాజీ నాయకులు. జర్మనీ అన్ని వ్యాపారాల నుండి తరిమి వేయడానికి ప్రయత్నాలు చేయబడతాయి. నాజీ పార్టీ ప్రోత్సాహంతో జరిగిన అల్లరులన్నిటికి వల్ల కలిగిన పరిహారం యూదుల నుండి (యూదుల ఆస్తిలో పదవ వంతు) వసూలు చేస్తారట. దోపిడీలో వస్తువులను యూదులు వీమా కంపెనీల ద్వారా వచ్చే పరిహారమంతా జర్మన్ ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుంది.

స్పెయిను

స్పెయిను ప్రభుత్వ సైనికులు రొమాను విమానాలతో నుండి విసిరితే, ప్రభుత్వం పైన నుండి బాంబులు పడుతుండాయని విద్రోహులు చూడారు, లాభం లేకపోయింది. పైగా విద్రోహుల ముఖ్య పట్టణమయిన బర్గోస్‌లో, ప్రభుత్వ విమానాలు పట్టు వస్త్రాలను బస్తాల కొలది పడవేసింది. అప్పటి ప్రజా సామాన్యమునకు, సైన్యమునకు తగినన్ని బట్టలు లేవు కాబట్టి వారిలో విద్రోహులపై తిరుగుబాటు కల్గించడానికి ఈ పద్ధతులు లాభములేదని ప్రాంకో తిరిగి బాంబులనే కురిపించడానికి పూనుకొన్నారు. మాడ్రిడు నగరముపై [illegible] ములో కఠినం పది పర్యాయాలైన బాంబుల వర్షము కురిపించాడు.

ఈబ్రోనది ఒడ్డున ప్రభుత్వ సేనలను ఓడించడానికి ఏడవ పర్యాయము, తిరిగి అక్టోబరు 30 నుండి యుద్ధం ఆరంభించారు. అనేక వందల టాంకులతోను, విమానాలతోను, ప్రభుత్వ సైనికులు ఎంత గట్టిగా పోట్లాడినా, ప్రాంకో ఆయుధాల ముందు నిలువలేక పోయారు. కొన్ని ముఖ్యమైన స్థానాలను ప్రభుత్వం పోగొట్టుకొనినా, ఇంకను ఈబ్రోనది ఒడ్డున తీవ్రంగా యుద్ధం చేస్తూనేఉంది. సెగ్రీ నదిని దాటి విద్రోహుల సైన్యాన్ని కూడ ఎదుర్కొన్నది. కాని అప్పటకూడ విద్రోహులకే విజయము కలిగిందని వార్తలు.

ఆంగ్లో ఇటాలియను ఒడంబడికను అమలు జరపడానికి సందు కల్పించడానికి ఇటలీ, స్పెయినులో 18 నెలలు నుండి యుద్ధముచేస్తూ అలసిపోయిన 10 వేల కాల్బలాన్ని తిరిగి పిలిపించు కుంది. కాని వైమానిక దళమును గాని, స్పెషలిస్టులనుగాని, ఏమాత్రము తరలించలేదు. ఇంకను స్పెయినులో విద్రోహుల వైపున 90,000 మంది ఇటలీ సైనికులు యుద్ధము చేస్తున్నట్లు స్పెయిను ప్రభుత్వం ప్రకటించింది. ఇటలీ స్పెయినులో శాశ్వతంగా ఇక ముందైనా ఉంటుందని ఆశించడం కేవలం బూటకం. యుద్ధంలో ప్రాంకో గెలిచే వరకు ప్రాంకోను వదలననియు, పూర్తిగా సాయము చేస్తూ ఉంటాననియు, గతవారమే ముస్సోలినీ ప్రాంకోకు తంతి పంపాడు. ఈ పరిస్థితులలో కూడ బ్రిటిషు ప్రభుత్వము ఇటలీతోటి సంధి అమలులోకి తీసుకరావడము, ప్రాంకో [illegible]

(మిగతా 24 పేజీలో)

బొంబాయి జనరల్ స్ట్రయిక్

కార్మిక తగాదా బిల్లు 3 వ సారి కూడా బొంబాయి అసెంబ్లీలో ఆమోదింపబడింది. దీని పట్ల అసమ్మతిని తెలియజేస్తూ బొంబాయి కార్మికుల 1 రోజు సమ్మె కూడ అయిపోయింది.

యీ సమ్మె సందర్భంలో 3 మార్లు—ఒక పర్యాయం రెండు కాల్పులు— పోలీసుల మహాశయులు కాల్చారు. 11 గురు గాయపడ్డారు. 1 మరణించారు. లాఠీచార్జీలెన్నో....అందు 78 గురు గాయపడ్డారట. 21 మంది అరెస్టు చేయబడ్డారు.

ఈ అత్యాచారాలను ఖండిస్తూ అఖిల భారత సివిల్ లిబర్టీస్ యూనియన్ నిష్పాక్షికమైన విచారణ కమిటీని వేయవలసిందని కోరింది. బొంబాయి మంత్రివర్గం జె. కానియ్య (బొంబాయి హైకోర్టు జడ్జీ) వి. యస్. తారాపూర్‌వాలా, బారిష్టరు, యం.సి. చాగ్లా బారిష్టరు, హెచ్. కె. చైనాని గార్లను విచారణ కమిటీగా ఏర్పాటు చేసినది

కాంగ్రెసు మంత్రివర్గాలు వచ్చిన పిదప, ప్రజల హక్కులు కొంచెమైనను హెచ్చాయి. వారి కోర్కెలు కొంతవరకు పూర్తి చేయబడ్డాయి. కాని కాంగ్రెసులోని ధనికుల, పెట్టుబడిదారుల ప్రాబల్యము హెచ్చుతున్నది. రైతులకు, కార్మికులకు వ్యతిరేకమైన పనులను కూడ కాంగ్రెసు మంత్రివర్గాలు కొన్ని చేశాయి. అట్టి పనులలో బొంబాయి కార్మిక తగాదా బిల్లు ఒకటి.

ఈ బిల్లులో ఎన్నో లోపా లున్నాయని ఒక పంత నుండి దేశం అంతా గగ్గోలు పెడుతోంది. "ఆచరణలో లోపం కనుపిస్తే తరువాత దిద్దుకొంటాము, ముందు, నిమిషాం మీద శాసనం చెయ్యాలి" అని మంత్రులు పట్టు పట్టారు. గాని, "ఆ లోపాలు, నలుగురం కూడుని చర్చించి నిర్ణయించుకొన్న తరువాతే శాసనం చేదాం" అనే ధోరణి మంత్రివర్గం చూపించనే లేదు. ఆ సూచన చేసినా వృధా అయింది. అందుచే సమ్మె రూపంగా తమ అసమ్మతిని తెలియజేయ దానికి బొంబాయి కార్మికులు తీర్మానించారు. భారత దేశములోని కార్మికులందరూ సానుభూతి చూపారు అక్టోబరు 30 వ తేదీని.

ఇందుకై బొంబాయి రాష్ట్రములో మూల మూలలా సభలు జరిగాయి. కార్మిక వర్గము అంతా కదిలింది. కార్మిక నాయకులు పెట్టిన సభలకు వేలకువేలు హాజరు కావొచ్చారు. అందరూ బిల్లును నిరసించారు. 30,50 వేల మందికి ఇంకా పైగా సభలకు, ఊరేగింపులకు వచ్చారు. రోజుకి 8, 9, 10 సభలు, పెంచిన బొంబా యిలోనే జరిగాయి.

దీనితో మంత్రివర్గానికి, పెట్టుబడిదారులకు కష్టమైంది ఇద్దరూ ఏకమయ్యారు. రాష్ట్రీ కాంగ్రెసు కమిటీని రంగంలోకి దింపి కాంగ్రెసు యంత్రాన్ని అంతటినీ కార్మికులకు ఎదురు తిప్పాలని పని చేశారు. చాలా ప్రచారాన్ని తిప్పారు. కాంగ్రెసు తరఫున. బిల్లుకు అనుకూలముగా సభలు జరిగాయి. ప్రజలు రాలేదు. ఇక లాభం లేదని పత్రిక లన్నిటినీ కదిపినది. బిల్లుకు అనుకూలముగా జరిగే ప్రచారం, సభలు మొదలయిన దానిని గూర్చివార్తలే మున్నా, వ్యతిరేకముగా జరిగేవాటికి ప్రాధాన్యతకూడా ఇస్తూ అతిశయోక్తులతో చాలా పత్రికలు విజృంభించాయి. దేశసేవికలను ప్రతి కార్మికుని యింటికి పంపి సమ్మెలో పాల్గొనవద్దని బ్రతిమాలించారు. కాని లాభం లేకపోయింది.

భారత దేశంలో ఉన్న కాంగ్రెసు సోషలిస్టు పార్టీ శాఖలన్నీ బిల్లును ఖండించాయి. బొంబాయి శాఖ ఒక్కటీ బలే అంది. "లోపా లుంటే చెప్పి చేయించుకో"మంది. అసలు వింతేగా చెప్పేటందుకు; బిల్లు ప్యాసు అయిపోయే వరకూ మంత్రులకు నిద్ర పట్టదామె. సరే బొంబాయిశాఖను చంకను పెట్టుకున్నారు, అప్పటికీ సమ్మె ప్రయత్నాలు ఆగలేదు సరిగదా ఎక్కువ అయ్యాయి. "సమ్మె చేసే అధికారం కార్మికులకు ఉందని అంగీకరిస్తాం. కాని పని చేయా లనుకొన్న వారికి పూర్తిగా సహాయం చేస్తాం. వారికి ఏవిధమైన ఆటంకాలు రానియ్యం" అని మంత్రివర్గం 5 వ తేదీని ప్రకటించింది. దీనితో ప్రభుత్వ యంత్రం అంతా సమ్మెదార్లపై విరుచుకు పడింది.



షోలాపూర్‌లో కార్మిక సభ.
సభావేదికపై నాయకు లున్నారు...

దీనికి తోడు వెనుక కార్మిక నాయకుల మని పేరు పెట్టుకొని 1934 లో బొంబాయి సమ్మెను చెడగొట్టిన ఆర్మీ ... లను ఆశ్రయించారు. వారి చేత ఉపన్యాసా లిప్పించారు. వాళ్లని కార్మికులు కొట్టపోయారు...పాపం. వారితో 40 మంది కార్మికులను కాసిన సభ లాంటితో పిలిపించుకొని "బిల్లు మాకు చాలా బాగుంది" అని, కందాల్కరు ఆల్వే గార్ల చేత అనిపించారు. ఇది బొంబాయి కేంద్రములో జరిగిన కథ.

ఒక రోజు సమ్మెకు వ్యతిరేకంగా రైల్వే, ట్రామ్వే కార్మిక సంఘాలు తీర్మానించాయని పెట్టుబడిదారులు వారిపక్షపాతులు అంతా వెక్కిరిస్తున్నారు. అయితే ఒక సంగతి తెలియజేస్తున్నాం. బిల్లును మాత్రం వ్యతిరేకుల మేనినయు, దానిని మార్పు చేయవలసిందనియు ఈ సంఘాలుకూడ మంత్రివర్గాన్ని కోరాయి; శక్తి లేక సమ్మెలో చేరలేదు.

(మిగతా 23 వ పేజీలో)



16—11—38 బుధవారం

జమీందారీ విచారణ సంఘ రిపోర్టు:

రైతుల కర్తవ్యము.

జమీన్ రైతులు అత్యంతాశతో ఎదురు చూచుచున్న జమీందారీ విచారణ సంఘ రిపోర్టు తయారయింది. పూర్తి రిపోర్టు యింకా ప్రకటింప బడక పోయినా పత్రికలలో కొన్ని అంచనాలు వెలువడ్డాయి. రిపోర్టు సంపూర్ణ రూపము వెలువడనిదే రైతుల కెంత వరకు లాభకారిగా నుండునో నిర్ణయించలేము.

ముఖ్య సూచన లివి :—

జమీన్ రైతుల భూమి శిస్తు, పర్మనెంటు సెటిల్మెంటు జరిగినటువంటి 1802 వ సంవత్సరమునకు పూర్వపు రేటుకు తగ్గించబడును. 1802 పూర్వ మున్న చెట్ల పన్ను మినహా అన్ని యితర పన్నులు రద్దు చేయబడును.

జమీందారీ ప్రాంతాలలోని రిజర్వు ఫారెస్టులు ప్రభుత్వ వశము చేసికోబడును. నాన్ రిజర్వులో రైతులకు కొన్ని హక్కు లొసంగ బడును.

ఎస్టేటులకు సంబంధించిన అన్ని శాసనాలు, 1936 యినాముల శాసనం సైతం రద్దు చేయబడును. ఈనాము రైతులకు హక్కుల నిర్వచించుటకు వేరొక ప్రత్యేక బిల్లు తయారు చేస్తారట. రిపోర్టు నవంబరు 28 వ తేదీ శాసన సభకు నివేదించి, జనవరిలో ప్రత్యేక సెషనులో బిల్లు ప్రవేశ పెడతారు.

విదేశ పాలకు లైన బ్రిటీషువారు, రైతుల నుండి శిస్తులు వసూలు చేసి పెట్టుటకు, పర్మనెంటు సెటిల్‌మెంటు ద్వారా రైతుల కృంగ దీయుచున్న జమీందారీ విధానమును, 1802 వ సంవత్సరములో ప్రవేశ పెట్టారు. జమీందారులు తమ కొనర్చిన సేవకు గాను అప్పటికి రైతుల నుండి రావలసిన పన్నులో మూడింట రెండు వంతులు ప్రభుత్వాని కిచ్చి ఒక భాగం తా మనుభవించ వచ్చు. ఈ 136 యేండ్లలోను జమీందారులు రైతుల నుండి గుంజు శిస్తు ఎన్నో రెట్లు పెరిగినది. కాని ప్రభుత్వమునకు చెల్లించు పేష్కసు మాత్రం అలాగే ఉంది. హెచ్చు ఆదాయమంతయు జమీందార్లు ఇన్‌కంటాక్సు లేకయే అనుభవించుచున్నారు. కాన 1802 కు పూర్వపు రేట్లను శిఫార్సు చేయుట చాల నక్రమ మైనదే. అంతకు పూర్వ మున్న చెట్లు యింకా ఉండవు కాన చెట్టు పన్ను పూర్తిగా రద్దు చేయాలి.

రిజర్వు అడవుల ప్రభుత్వ స్వాధీనం చేసుకొనుటయు అట్టిదే. రైతులకు, వ్యవసాయ కూలీలకు అడవుల నుండి గృహోపయోగానికి కావలసిన ఆకు, కట్టె, కంప తెచ్చుకొనుటకును, నాన్ రిజర్వులో పశువుల మేపుకొను హక్కును యివ్వాలి.

జమీందారులకు గ్రామ కంతాలు, డొంకలు, పోరంబోకలు, చెరువులపై ఉన్న పెత్తనం తొలగించి; గ్రామ పంచాయితీలకు అప్పగించాలి. లేనిచో జమీందారులు గ్రామప్రజల సౌకర్యమునకు ఏర్పడిన వీనిని అమ్ముకొంటున్నారు. ఇది వరకు అమ్మిన వానిని 1802 లెక్కల ప్రకారం విడగొట్టి పంచాయితీల స్వాధీనం చేయాలి.

వ్యవసాయమునకు గాను ఏర్పడిన చెరువులు, జలధారులు జమీందారులు సరిగా బాగు చేయించక పోవుటచే పంటల కెంతో నష్టము వాటిల్లుచున్నది. పైగా జమీందారు స్వంత కమతాలకు వినియోగించుకొన్న తరువాత గాని రైతుల భూమికి యిచ్చుట లేదను అనేక కంప్లయింట్సు ఉన్నాయి, కాన జలధారు లన్నిటిని ప్రభుత్వ పి. డబ్ల్యు. శాఖ స్వాధీనం చేసి బాగు చేయుట కగు ఖర్చులను జమీందారుల నుండి రాబట్ట వలెను.

అక్రమ శిస్తులను, పెట్టని ప్రభుత్వము రద్దు చేసినా, తర తరాల నుండి రైతుల, కూలీలపై అధికారం చెలాయించుచున్న జమీందారుల చేతుల్లో శిస్తు వసూలు చేయు అధికారం ఉన్నంతకాలం వారి బాధలు తొలగవు. ప్రభుత్వ రెవెన్యూ డిపార్టుమెంటు ద్వారానే వసూలు చేయించి, ఖర్చులు పోను జమీందారుల వద్దు వంతు ప్రభుత్వమే చెల్లించుట అవసరము.

ప్రతి జమీందారీలోనూ స్వంత కమతాలను పేరుతో, 1907 వ సంవత్సరపు ఎస్టేటు ల్యాండ్ ఆక్టు చేయు రోజుల్లో రైతుల నుండి లాక్కొన్న భూమి చాలా ఉంది. సంయుక్త పరగణాల బిల్లులో వలె 50 యకరాలకు మించిన స్వంత కమతాలన్నియు తొలగించి, భూమి లేని వ్యవసాయకులచే సహకార పద్ధతిని వ్యవసాయం చేయించాలి.

సూచనల ప్రకారం ఇనాం ఆక్టు రద్దు అవుతుంది. ఈనాం రైతులకు సంబంధించిన ప్రత్యేక బిల్లును కూడా వెంటనే ప్రవేశ పెట్టాలి. లేనిచో జస్టిస్ పార్టీ వారు రైతులలో చీలికలు కల్గించుటకు, యినాం రైతులకు తాము సంపాదించిన సౌకర్యాలు కూడ కాంగ్రెసువారు తొలగించారని ప్రచారం గావిస్తారు. కాంగ్రెసు సంస్థకు కళంకం ఆపాదించడానికి వినియోగించుకొంటారు. కాన యినాం బిల్లు కూడ యీ బిల్లుతో పాటు ప్రవేశ పెట్టాలి.

ప్రభుత్వము వారు రిపోర్టును, అన్ని ప్రాంతీయ భాషలలోను ప్రకటించి జమీన్ రైతులకు స్వయంగా తమ అభిప్రాయాన్ని ప్రకటించే అవకాశం కలుగ చేయాలి.

జమీన్ రైతులు, యీనాం రైతులు, వారికి అండగా రైతులోక మంతయు కాంగ్రెసు మంత్రి వర్గానికి, జమీందారులకు వ్యతిరేకంగా బలం చేకూర్చడానికి సిద్ధంగా వుండాలి. జమీందారులు, బీహారు, యు. పి. లోని తమ సోదరుల వలెనే, యుద్ధ సన్నిద్ధులగుచున్నారు. వారి ఆందోళనకు కాంగ్రెసు మంత్రులు బీహారులోవలె లొంగకుండుటకు, యు. పి. లో వలె రైతాంగ ప్రదర్శనాల ద్వారా, ఒత్తిడి తెచ్చుటకు సిద్ధం కావాలి రైతులు.

విచారణ సంఘ సభ్యులు 9 గురిలో నల్గురు రిపోర్టుతో ఏకీభవించక వేరొక రిపోర్టు యిచ్చారని తెలుస్తున్నది. అంటే జమీందారులు యీ సంస్కరణకు వ్యతిరేకంగా తప్పక పోరాడుతారన్న మాట. కృష్ణా, నెల్లూరు వగైరా జిల్లాలలో జమీందారుల సొమ్ముతో కాంగ్రెసు మెంబర్లు చేర్పించబడ్డారనికూడ తెలుస్తోంది; అనగా కాంగ్రెసు కమిటీలను జమీందారీ హితులచే నింపడానికి ప్రయత్నాలు చేయబడుతున్నాయి. మునగాల, ఉయ్యూరు, మీర్జాపురం, వెంకటగిరి ఎస్టేటులతో కొందరు ఛోటా కాంగ్రెసు నాయకులు సన్నిహిత సంబంధము యేర్పరచు కొంటున్నారు. కాబట్టి రిపోర్టులో సూచించిన రైతుల క్షేమయుక్తమైన మార్పులను తగ్గించుటకు బీహారులోవలె ప్రయత్నాలు జరుగవచ్చును. కాన రైతు లోకమంతను, జాగ్రత వహించమని మరొకసారి హెచ్చరిస్తున్నాము.

రాజధాని యంతయు తిరిగి విచారణ జరిపి రిపోర్టును తయారు చేసినందులకు కాంగ్రెసు మంత్రివర్గమును, ముఖ్యంగా రెవెన్యూ మంత్రి ప్రకాశం పంతులు గారిని అభినందిస్తున్నాము. వారు రిపోర్టు ననుసరించియు, పైన మేము సూచించిన రైతు హక్కులను చేర్చియు, శాసనము గావింప కోరుచున్నాము.

కెమాల్ పాషా నిర్యాణం

టర్కీ రిపబ్లిక్ ప్రెసిడెంటు కెమాల్ అస్తమించారు. ... నుండి తుర్కి జాతిని మేల్కొల్పి, నాగరికవంతులై మునర్బి సామ్రాజ్యవాదుల నుండి స్వాతంత్ర్యమును సంపాదించి సంరక్షించిన ఆ జాతీయ వీరుని ... మధ్య బానిసతనంలో ఉన్న భారతీయులకు అనుసరింతగినవారు. ... అజ్ఞానుసారం 10 వ తేదీని దేశీయు లందరు ... అర్పిస్తున్నాము.

రాష్ట్ర నాయకులు ఇంకా పెడమార్గాలు వదలరా?

కామ్రేడ్ మద్దుకూరి చంద్రశేఖరరావు

కాంగ్రెసు. సంపూర్ణ స్వాతంత్ర్యము కోరుచూడాని కొరకై పోరాడ నిశ్చయముగా మన్న భారతీయ లంచరి సంస్థ. అందు గాంధేయులు, సోషలిస్టులు, [illegible] స్టులు, మితవాదులు, అతివాదులు అందరికీ స్థానమున్నది. ఆచరించవలసిన విధానముల గురించియు, [illegible] సంపాదనా[illegible] [illegible] యాలపై నేర్పరు [illegible]. [illegible] సంపూర్ణ స్వాతంత్ర్యమే గాన [illegible] జరుగునంతవరకు కార్యక్రమంలో సంయుక్త ప్రతి ఘటన [illegible].

[illegible] గ్రూపులు [illegible] రాష్ట్రాల్లో [illegible] పరుష, గౌరవము [illegible] అక్రమం చేసుకోవాలిని. [illegible] రాజకీయాల్లో [illegible] సాధ్యంగా చర్చించు [illegible]. కాంగ్రెస్ ఎన్నికల్లో [illegible]. కామ్రేడ్ పై తీసుకొన్న డిసిప్లినరీ చర్యలు [illegible]. [illegible] కాంగ్రెసు [illegible] భయంతో చేసిన [illegible]. సోషలిస్టు పార్టీ జూన్ నెలలో [illegible] తీర్మానాలలో పోటీ కాకుండ పోటీ చేయరాదనియు, [illegible] [illegible] నిషేధించింది. ఆదాగ్రహంగా రాష్ట్ర కమిటీ [illegible] పోటీ చేయవని ప్రకటించాము. [illegible] భయానికి తావు లేదు. కాని నేటి చర్యలనే గమనించుదాము చెలిపినంత వరకు....

పశ్చిమ కృష్ణా

జిల్లా కాంగ్రెసు కమిటీ రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులయిన పట్టాభి, బ్రహ్మయ్యగార్ల అనుచరులు గాని అతివాదుల చేతుల్లో ఉంది. రాష్ట్ర సంఘంవారు జిల్లా సంఘానికి [illegible] పుస్తకాలు ఇవ్వలేదని కొందరు [illegible] వేశారని లేఖ పంపారు. జిల్లా సంఘం [illegible]. ఆరోపణపై రాష్ట్ర సంఘంవారు [illegible] గా [illegible] కోరారు. కాని రాష్ట్ర సంఘంవారు [illegible] ఆరోపణలు అనేక జిల్లాలనుంచి వచ్చినవే యిచ్చి విచారణ చేయుట అసాధ్య మన్నారు. జిల్లా సంఘం [illegible] చేసిన [illegible] తెల్పిన తామే పుస్తకాలు వసూలు చేస్తా మన్నారు. (400 పుస్తకాలు రాష్ట్ర సంఘానికి పంపారు కూడా) అటులచేయక రాష్ట్ర సంఘంవారు తామే పుస్తకములు అమ్మివేసి కొందరికి యిచ్చారు. ఇచ్చిన 30 వేల సభ్యత్వ పుస్తకాలు కొంతమందికి గాక ఒక్కరికే నట. పుస్తకాలు అమ్మివేయుటం రాష్ట్ర మంటా జిల్లా సంఘాలే. ప్రతి జిల్లాలోను ఒక్కొక్క ప్రాథమిక సంఘానికి, వ్యక్తులకు ఎన్ని పుస్తకాలు యివ్వాలో నిబంధనలున్నాయి. కాని రాష్ట్ర కార్యాలయం ఒక జిల్లాలో పుస్తకాలివ్వడం, ఆ యివ్వటం కావాలన్న ఎంతో మంచికిగాని ఒక్క ఆసామికి 30వేలు యివ్వటం విచిత్రంగాదా?

పుస్తకాలిచ్చారు సరే, చేర్పించిన పుస్తకాల డబ్బు [illegible] జిల్లా సంఘానికి పంపవలసిన ఆఖరు తేదీ 2-11-38. కాని రాష్ట్ర సంఘంవారు పంచిన పుస్తకాలు ఒకటి చేరలేదు. ప్రాథమిక సంఘాలు పంపవలసిన ఆఖరు తేదీ 3-11-38. జిల్లా సంఘము రాష్ట్రానికి పంపవలసిన [illegible] తేదీ. కాని రాష్ట్ర [illegible] 4వ తేదీకే జిల్లా ఆఫీసుకు [illegible] ఎంతో తెలుసు కున్నారు. రాష్ట్ర కార్యాలయానికి ఏ. వ్య. జిల్లాలో వ్యక్తుల చేర్పించినవి ఎన్ని చేరినవో ముందు తెలపలేదు. 4వ తేదీ రాత్రికి [illegible] అట్టివి [illegible] చేరాయని [illegible]. జిల్లా సంఘం [illegible] ఏమవాలి. 5వ తేదీ రాత్రి 9 గంటలు [illegible] రాష్ట్ర కార్యాలయానికి 14 [illegible] చేరాయనియు. అవి [illegible] కమిటీ [illegible] పెట్టాలని [illegible] రాష్ట్ర కార్యాలయం తెలియజేసారు. [illegible] తెలియజేసారే గాని [illegible] పుస్తకాలు జిల్లా ఆఫీసుకు పంపలేదు. [illegible] ప్రకారం [illegible] జిల్లా కార్యాలయాలలో చెరిమొకటి ఉండాలి. జిల్లా [illegible] రాష్ట్ర కార్యాలయానికి పంపాలి. కాని యీ సంవత్సరములో రాష్ట్రంవారే [illegible] చేస్తున్నారు. [illegible] పుస్తకాలు [illegible] వారి వద్ద డబ్బు [illegible] పుస్తకాలు [illegible] యీ రోజుల్లో జిల్లా సంఘం వ్యక్తుల సంతకాలో, కాదో నిష్టయింపవాడి [illegible] పోయింది. రాష్ట్ర సంఘం జిల్లా ఆఫీసుకు వారిని పంపక కొందరి వ్యక్తులకు జిల్లా సంఘానికన్నా [illegible] యిచ్చి. వారితో సమాంతర (Parallel) పోటీ జిల్లా సంఘంగా వ్యవహరించు [illegible] అధికారంలో ఉన్నవారే పోటీ కమిటీల నెలకొల్పుట ఏం నబబు?

[illegible] కాంగ్రెసు [illegible] క్రొత్తగా వచ్చిన డబ్బు జమ్ము చేయుటావని [illegible] రాష్ట్ర కార్యాలయం [illegible]. [illegible] జిల్లాలతో యిది అమలు జరిపారో లేదో గాని ప్రావిన్షియల్ అటు పశ్చిమ కృష్ణా ఆఫీసుకు [illegible]. వచ్చిన డబ్బంతా బ్యాంకులో కట్టమని హెచ్చరిక చేశారు. "లెక్కలు, డబ్బు తనిఖీ చేసుకోండి" బ్యాంకులో వేసే సంగతి మీ కెందుకు అన్నారు జిల్లాసంఘంవారు. వేసి [illegible] పంపాలన్నారు అధికారులు వేయవలసిన లేదని తంతి పంపారు. [illegible] ఎందుకు? తాము వంచిన పుస్తకాల డబ్బు ఏమీ జిల్లాకు పంప లేదు; పైగా జిల్లా వసూలు కొచ్చిన డబ్బుపై పెత్తనము సాగింపా లంటారు రాష్ట్ర కార్యాలయం వారు. ఎసెంబ్లీ యెలెక్షను తరువాత యిపుడు ఆంధ్ర కాంగ్రెస్ పెద్దలుగా వున్నవారి స్వంత జిల్లా తూర్పు కృష్ణాలోనే సభ్యత్వ రుసుంలో కొంతభాగమైనా కొత్త కమిటీకి అప్పజెప్పలేదు సరిగదా, వేయిరూపాయలు పైగా అప్పు అప్పగించారు. కాని యిపుడేమైనా రోజులు మారాయా? అపుడు విమర్శించేది తమరు కాబట్టియా బ్రహ్మయ్యగారు అప్పు యిచ్చింది? మేము ఖర్చు చేస్తాలేమో అని భయమా యీ హడావుడికి? అప్పుచేయక నిత్యకృత్యాల హారా లెలా సాగుతాయి? 70 వేల సభ్యత్వ [illegible] అప్పు వెయడానికి డబ్బు ఎక్కడనుండి వస్తుంది? ఆ సంగతి రాష్ట్ర సంఘ సమావేశంలో పట్టాభిగారు కూడా అంగీకరించారుగా? తూర్పు కృష్ణా సంఘం చేసిన అప్పులు యిపుడొచ్చిన డబ్బునుంచి తీర్చరా? తీర్చుట వీరికి కాదా? ఇంతలో మార్పు లేదు ఏమి కమ్యూనిష్టుకి [illegible] యిదియే తప్పనిసరివిధానమా?

ఈ పద్ధతు లన్నియు ఒకే వ్యక్తిత్వాన్ని సూచిస్తున్నాయి. క్రిందటి యేడాదికి నేటికి మనఃపరివర్తనంలో మార్పు లేదని. క్రిందటి సంవత్సరం కాంగ్రెసు ఎన్నికలలో జరిగిన ఎన్ని షనః ప్రదర్శింపజడవలసిందేనా? జిల్లా బోర్డు ఎన్నికలలో వల్లవల్లి డబ్బు ఎన్నికోర్దో గితే చేయించిన ఆవకతవకల మించినది కృష్ణా పశ్చిమ గోదావరి కాంగ్రెసు ఎన్నికలలో పెద్దలలోని ఒక్లే గల్లంతయిన గతి [illegible]. ఆ రకపు [illegible] సాగవలసినదేనా?

ఆ పద్ధతి వలన అతివాదుల చేతులలో నున్న జిల్లా కాంగ్రెసు కమిటీలు ఒకటి రెండు కూడ గాంధేయుల స్వాధీనం అవుతాయి. రాష్ట్రాధికారుల పదవులు మర్థింపగా [illegible]. అయినా ఎవరూ [illegible] ఆక్రమణ [illegible] [illegible] ఎలాంటివని ప్రకటించినపుడు వీరికి [illegible]? తమ అనుచరుల క్రింది కమిటీల స్వాధీనము చెయ్యాలనియా, లేక పార్లమెంటరీ కార్యవర్గ [illegible], [illegible] చేసి [illegible] తమ కమ్యూనిటీకి జిల్లా బోర్డు పట్టము కట్టవలనియా?

ఏమైన కావిందు ఇవి తగని పనులు. క్రిందటి ఎన్నికలలో కాంగ్రెసు అంత విధ్వన వాని అధికారంలో ఉన్న కౌతవరం, కలవపాముల వగైరా పంచాయతీబోర్డులకు, వారు తమ అనుచరులు కారని, ఏదే నొక వంకపై నోటీసు లిప్పించుట, కాంగ్రెసు కమిటీల తమ అధికారం కష్టపెంచుటకై చేయు పనులు, కాంగ్రెసు సంస్థ ప్రతిష్టనే తగ్గింపగలవి. అది అతివాదుల, మితవాదుల కౌలు కొరని ఫలితము. కాన అంచుమీరా జాగ్రత్త పడాలి.

పట్టాభి, బ్రహ్మయ్యగార్ల కొక మనవి

తమవారు కానివారిపై యీ కక్షలు హీనస్థితికి పోనివ్వకుడు. సోషలిస్టుల చేతులలోవున్న నరసాపురం తాలూకా కాంగ్రెసు కమిటీపై కక్ష ఎంత కాని పని చేయించిందో గమనించండి. కాశీపట్నం జమీందారు మిత్రుడు తహసీల్దారు. సి. ఐ. డీలు ఒసగిన సాక్ష్యంపై ఆధారపడి గాంధిగారికి నివేదిక పంపుట, అమ్మహాత్ముడు చేవ నైతుల కుత్తుకలు త్తరించ సాయపడు వ్యాసం వ్రాయుట; మునగాల జమీందారుగారికి పట్టాభిగారు వలపోలిమ్పుట, కాశీపట్నం, మునగాల రైతులపై కేసులు, ఇవన్ని దేనికి దారి తీస్తున్నాయి, ఒక సారి వెనుదిరిగి చూచుకోండి.

ఇదంతా మనమంతా కోరు సంపూర్ణ స్వాతంత్ర్యోద్యమ శ్రేయస్సు కొరకేనా? మరొకసారి ఆలోచించండి. నెనెటు ఎన్నికల్లో మాతవ స్నేహితులు కొంత వరకు నిలువగలరో తెలిపాయి. కాంగ్రెసు సభ్యుల చేర్పించడంలో జమీందారుల సొమ్ము విరివిగా వినియోగింప బడిందని వస్తుదగిన పుకార్లున్నాయి. ఉద్యమములో చేరిన కల్మషాన్ని కడిగివేయడానికి ప్రయత్నించండి. మావంతు మేము చేయడానికి సిద్ధం.

[illegible]రాజకీయాలు

కాల్పులవల్ల చావులు — చైనాలో భారత వైద్య దళం—కాంగ్రెస్ అధ్యక్ష పదవికి ఎవరు?—ఒప్పందకం, ఒత్తిడిలే వడం — అస్సాంలో యూరోపియన్ సభ్యులు—అసలైన సోషలిజం—బెంగాల్ రాజకీయ [illegible] సమస్య— [illegible] లోనో?— "ఫేసిస్టు" నిరంకుశ నిబంధనలు.

మద్రాసులో మరియొక నిషేధం!

నిషేధాలు: ఆంక్షలు:: నోటీసులు:::

నూతన ఇండియా చట్టంలో రాష్ట్రీయ మంత్రివర్గాలకు నిజమైన అధికారాలు లేవనే మాట నిజమే. అందులో, ప్రజోపయోగకరమైన కార్యాలు చేయడానికి డబ్బు తక్కువ. కాని, వాక్స్వాతంత్ర్యం, పత్రికాస్వాతంత్ర్యం మొదలైన పౌరసత్వపు హక్కుల్ని అరికట్టకుండా కాంగ్రెసు మంత్రి వర్గాలు తమ తమ రాష్ట్రాలలో జాగ్రత్త పడవచ్చును. అవిధంగా కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికను ఆచరణలో పెట్టవచ్చు. దీనికి డబ్బు ఖర్చు ఏమీ ఉండదు. కాని, మన మదరాసు మంత్రివర్గంవారు యీ విషయంలో కాంగ్రెసు ప్రతికూల దృక్పథాన్ని అనుసరిస్తున్నారు. "1905 రష్యా విప్లవం" అనే గ్రంథాన్ని నిషేధించారు. "మన్యం తిరుగుబాటు"ను నిషేధించారు. ఇప్పుడు మళ్ళీ "అన్నా" అనే గ్రంథం మీద నిషేధాజ్ఞను జారీ చేశారు. "జమీన్ రైతు" అనే నాటకాన్ని ఎక్కడా ఆడకూడదని ఆంక్ష వేశారు. నెల్లూరు జిల్లాలో ఈ మధ్య జరిగిన వ్యవసాయ కూలీల సమ్మె సందర్భంలో శ్రీ వెన్నెలకంటి రాఘవయ్యగారు ప్రచురించిన కరపత్రాలు ప్రెస్ ఆక్టు ప్రకారం అశాస్త్రీయమైనవి కాబట్టి, ఆయనపై ఎందుకు చర్య తీసుకొన కూడదో సంజాయిషీ చెప్పవలసిందిగా జిల్లా కలెక్టరు నోటీసు జారీ చేశారు. దీని అర్థం, సమ్మెలు మొదలయిన ప్రజా పోరాటాలలో ప్రజల కష్టాల్ని గురించి కరపత్రాలలో వ్రాసి, బహిరంగం చేయడం నేరమా?

కాంగ్రెస్ ప్రతికూల పక్షానికి చెందిన హక్ మంత్రి వర్గం బెంగాల్‌లో మొన్న యీమధ్య, యిదే విధంగా "నవంబరు విప్లవం—మన కర్తవ్యం" అనే పుస్తకాన్ని నిషేధించింది. పౌరసత్వపు హక్కుల్ని రక్షించే విషయంలో, ముఖ్యంగా పత్రికాస్వాతంత్ర్యం విషయంలో, కాంగ్రెసు మంత్రివర్గాలు ఇంతకంటె ఎక్కువ బాధ్యతతో మెలగవలసి యుంది. పుస్తకాలు చదివినంత మాత్రాన ప్రపంచం తలక్రిందు లౌతుందనే భీతి సామ్రాజ్యవాదులకూ, జాతీయ ప్రతికూల పక్షాల వారికీ తగుతుంది గాని, కాంగ్రెసు మంత్రివర్గాలకు కాదు.

కాల్పుల వల్ల చావులు.

అఖిల భారత పౌర స్వాతంత్ర్య సంఘంవారి లెక్కల ప్రకారం, 1938 లో పోలీసు కాల్పులవల్ల నెలకు ఆరుగురు చొప్పున దేశంలో చచ్చిపోతున్నారు. తిరువాన్కూరు, ఢెంకానల్ వంటి స్వదేశ సంస్థానాలలోనూ కాల్పులే, జాతీయ విద్రోహ పక్షాలకు చెందిన బెంగాల్, పంజాబ్ రాష్ట్ర మంత్రి వర్గాల హయాంలోనూ కాల్పులే, బొంబాయి-మదరాసు వంటి కాంగ్రెసు రాష్ట్రాలలోనూ కాల్పులే; అయితే, కాంగ్రెసు రాష్ట్రాలలో "సత్యం-అహింస"ల్ని కాపాడ్డానికా యీ కాల్పులు?


చైనాలో భారత వైద్య దళం.

గాయపడిన చైనా సైనికులకు చికిత్స చేయడానికి వెళ్ళిన భారత వైద్య దళంవారు చైనా ప్రవేశించగానే, అక్కడి ప్రజలు తమ స్వాతంత్ర్య రక్షణకై ప్రదర్శిస్తూన్న వైద్య సాహసాలు, చేస్తూన్న త్యాగం, చూచి ముగ్ధులయ్యారు. 'యైత్ రూట్ ఆర్మీ' అనబడే కమ్యూనిస్టు సైనిక దళంలో తాము కూడా చేరి, యుద్ధం చేయడానికి తయారయ్యారు: ఈ విషయం చైనా ప్రభుత్వానికి తెలియజేయగా, "మీరు యీ చలికాలంలో అనేక మైళ్లు కొండల్లో సంచారం చేస్తూ బాధలు పడలేర"ని చెప్పారు. కాని, "వాటికి సహిస్తాం" అని వైద్య దళ సభ్యులు గట్టిపట్టు పడుతున్నారట: వచ్చే ఫిబ్రవరిలో వీరిని సైన్యంలో చేర్చు కొంటారట. కమ్యూనిస్టుల దేశ భక్తి, త్యాగం, కష్ట సహిష్ణుత వీరిని పూర్తిగా ఆకర్షించింది.

కాంగ్రెస్ అధ్యక్ష పదవికి ఎవరు?

వచ్చే సంవత్సరంకూడా సుభాష్ బోసునే కాంగ్రెసు అధ్యక్ష పదవికి ఎన్నుకోవలసిందిగా కాంగ్రెసు సోషలిస్టులు, కమ్యూనిస్టులు దేశీయులకు విజ్ఞప్తి చేశారు: నేడు అతివాదులకూ-మితవాదులకూ మధ్య ఈతడు మధ్యవర్తిత్వం వహించి, కాంగ్రెసులో ఐక్యతను చేకూర్చగలడని పి. సి. రే వంటి ముసలి కాంగ్రెసు నాయకుడు అభిప్రాయ మిచ్చాడు. కాని, పట్టాభి సీతారామయ్యగారినే కాంగ్రెసు అధ్యక్షునిగా ఎన్నుకోవలసిందని ఆంధ్ర పత్రికయొక్క అభిప్రాయం. జవహర్లాల్, సుభాష్‌బోసుగారలు తమ స్వతంత్రాభిప్రాయాలను భగవంతుని కర్పణచేసి, గాంధీ మహాత్ముని తత్వమునే అనుసరించ వలసి వచ్చిందట! ఏ విధంగానో, ఎప్పుడో, స్పష్టంగా నిరూపిస్తే బాగుండేది. జవహర్, సుభాష్‌బోసుగారలు తీవ్రవాదులై యుండి, జాతీయైక్యతకు భంగం రాకుండా, అనేక సందర్భాలలో దాకచక్యంగా కాంగ్రెసు సంస్థను నడిపించారు. "సత్య-అహింస"లను వీరు యిప్పటికీ ఒక రాజకీయ సాధనంగానే పరిగణిస్తున్నారు, గాంధీజీవలె వీరికది మత సిద్ధాంతం కాదు. ఇక, సోషలిజం విషయమా? ఇప్పటికీ వీరికి సోషలిజంలో నమ్మకం పోలేదు. గాంధీ వాదులూ—సోషలిస్టులు—కమ్యూనిస్టులు—రాయిస్టులు మొదలయిన వివిధ రాజకీయాదర్శ వాదులతో కూడిన కాంగ్రెసు సంస్థకు ఐక్యత యిదివరకు కంటె నేడు [illegible] సరం. అంతేగాక, ఫెడరేషన్ విషయంలో సుభాష్‌బోసు యితర నాయకులందరికంటే ఎక్కువ ప్రతికూలతను ప్రకటిస్తున్నాడు. ఈరెండుకారణాలవల్ల ఆయన్నే మళ్ళీ అధ్యక్షునిగా ఎన్నుకోవడం అవసరం. "కాంగ్రెసులో కుడి యెడమ పక్షములవారున్నను, సర్దుకొని రాగల ర"ని పట్టాభిగారిని గురించి ఆంధ్ర పత్రిక వ్రాస్తోంది. అల్లూరి సత్యనారాయణగారు మొదలైన సోషలిస్టులపై ఈయన తీసుకున్న డిసిప్లినరీ చర్యలు ఇందుకు తార్కాణం కాబోలు!

"కాంగ్రెసు సిద్ధాంతములయిన సత్య-అహింసలందు వారికి (పట్టాభిగారికి) సంపూర్ణ విశ్వాసం కలదు." అని ఆంధ్రపత్రిక ధీమాగా వ్రాసింది. కాశీపట్నం వ్యవహారంలో ఈయన సి. ఐ. డి. రిపోర్టుల ఆధారంపై జరిపిన గూడుపుఠాణీ అంతా "సత్య—అహింస"లను పురస్కరించుకొనియేనా?



రాష్ట్రపతి సుభాష్‌బోసు.

అస్సాంలో యూరపియన్ సభ్యులు.

అస్సాం రాష్ట్రంలో క్రొత్తగా యేర్పడ్డ కాంగ్రెసు—మిశ్రమ మంత్రివర్గాన్ని పడగొట్టడానికి యూరపియన్ సభ్యులు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. వారి వైఖరిని గురించి సుభాష్‌బోసు ఒక ఉపన్యాసంలో యీ విధంగా చెప్పాడు: "పూర్వపు మంత్రి వర్గంలో సర్ యం. సాదుల్లా ప్రధాన మంత్రిగా ఉండేవాడు. కాని, యూరపియన్ ప్లాంటర్సు (కాఫీ, టీ మొదలయిన తోటలకు యజమానులు) నిజంగా ఆ రాష్ట్రాన్ని పరిపాలిస్తున్నారు, ఇంగ్లీషువారి లక్షణాలలో ఒకటి, వెనక నుండుని పరిపాలన సాగించడం. సాదుల్లా మంత్రి వర్గం రాజీనామా యిచ్చాక, ఈ యూరపియన్ ప్లాంటర్సుకు ఖంగారు పట్టుకుంది. తమ [illegible] కాంగ్రెసు చేతులలోకి [illegible]

"అసలైన" సోషలిజం.

కార్మిక మంత్రి గిరిగారు కటక్‌లో ఒక బహిరంగ సభలో ఉపన్యసిస్తూ, "అసలైన" సోషలిజం అంటే యేమిటో సెలవిచ్చారు. "రోజుకు మూడు పూటల భోజనం, ఆరు గదులుగల యిల్లు, ఆరు జతల బట్టలు, ప్రభుత్వ విద్య, ముసలితనంలో ఫించను, యివి వ్యక్తి భావితీయుక్తి సంతృప్తి పరుస్తాయి.... ఇదే అసలైన సోషలిజం" అని గిరి గారు ఉపన్యసించారు.

ఇంత వరకు అందరూ అంగీకరిస్తారు. కాని యీ సోషలిజం ఏ విధంగా వస్తుందో కూడా గిరి గారు చెప్పితే బాగుండేది. ఒక్క సోవియట్ రష్యాలోనే యీ సౌకర్యాలన్నీ సాధ్యం అయాయి. కాని, అలా గంటే గిరి గారికి కోపం వస్తుంది. "ఇతర దేశాల్ని మనం అనుకరించ కూడదు; మననే యితర దేశాలు అనుకరించాలి" అని ఆయన అన్నారు. కాని, ఆ ఇతర దేశాల్లో మాత్రం యీ "అసలైన" స్వదేశీ సోషలిస్టు నాయకు లుంటారా? ఒక్క ప్రశ్నకు గిరి గారు సమాధానం చెప్పాలి. మన దేశపు బ్రహ్మాండమైన బట్టల మిల్లులు, రైళ్ళు, విమానాలు, బ్యాంకులు, ఇన్సూరెన్సు కంపెనీలు, ఎలక్ట్రిక్—యివన్నీ పాశ్చాత్య నాగరికతను అనుకరించడమేగా?

పెట్టుబడిదారీ విధానం అంతర్జాతీయ స్వభావాన్ని వహించి యున్నప్పుడు, దానిని విరుగుడు అయిన సోషలిజానికి మాత్రం అంతర్జాతీయ స్వభావం ఉంటే దోషం ఏమిటో?

బెంగాల్ రాజకీయ ఖైదీల సమస్య

సుభాష్‌బోసు అధ్యక్షత క్రింద మొన్న సమావేశమైన బెంగాల్ రాష్ట్ర కాంగ్రెసు కమిటీ సమావేశం జరిగింది. ఆసమావేశంలో రాజకీయ ఖైదీల సమస్యను చర్చించారు. బెంగాల్‌లో శిక్ష అనుభవిస్తూన్న రాజకీయ ఖైదీలు [illegible] మందికి పైగా ఉన్నారు. గాంధీగారికి—బెంగాల్ మంత్రివర్గానికీ మధ్య జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాల ప్రకారం, వీరిని ఒక నిర్ణీత కాలంలో విడిచిపెట్టడానికి బెంగాల్ ప్రభుత్వం నిరాకరించింది. అయినప్పటికీ, దేశంలో ఏవిధ మైనా ఆందోళన చేయవద్దని మహాత్ముడు ప్రజలకూ, పత్రికలకూ సలహా యిచ్చారు.

ఈ సమస్యను గురించి రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ సమగ్రంగా చర్చించి, వీరి విడుదలకై రాష్ట్రమంతటా తీవ్రమైన ఆందోళన ప్రారంభించ వలసినదిగా ప్రజలను హెచ్చరిస్తూ తీర్మానించింది. నవంబరు 20 తేదీ "అఖిల బెంగాల్ రాజకీయ ఖైదీల విడుదల దినం"గా నిర్ణయించబడింది.

దీన్ని బట్టి, ప్రజాందోళన మహాత్ముని అభిప్రాయాలకు అతీతమై, స్వరాజ్య పోరాటం ఏ విధంగా ముందుకు పోతుందో గ్రహించవచ్చు.

సరిహద్దులోనో?


బెంగాల్‌లో అధికారంలో ఉన్నది కాంగ్రెసేతర మంత్రివర్గం. కాని, సరిహద్దు రాష్ట్రంలో కాంగ్రెసు మంత్రులే అధికారంలో ఉన్నారు. అయినప్పటికి, ఆ రాష్ట్రంలో ఒక్క రాజకీయ ఖయిదీ కూడా జైళ్ళలో ఉండకూడదు. కాని, ఖుల్లాధరాలో జరిగిన [illegible]ద్యమంలో ప్రభుత్వాజ్ఞలను ఉల్లంఘించినందుకు అనేకమంది రైతుల్ని అరెస్టు చేసి శిక్షించారు. వారిలో చాలమంది సోషలిస్టు లున్నారు. అయితే, సరిహద్దు శాసన సభలో సభ్యు లడిగిన ప్రశ్నలకు జవాబిస్తూ ప్రధాన మంత్రి ఖాన్ సాహెబ్ యీ విధంగా పలికారు, "ఈ ప్రభుత్వాన్ని ధిక్కరించిన వారెవరూ రాజకీయ ఖయిదీలు కాజాలరు."

నూతన ఇండియా చట్టం ప్రకారం, రాష్ట్రీయ ప్రభుత్వాలలో మంత్రులకంటె గవర్నర్లకూ, సివిల్ సర్వీసులకే యెక్కువ అధికారం ఉన్నదనే విషయం ఎల్లరికీ తెలుసు. నిజమైన అధికారం కాంగ్రెసుకు లేనప్పుడు, అట్టి ప్రభుత్వాన్ని ధిక్కరిస్తే ఇంతఅభిమానం ఎందుకో?

బీహార్, సరిహద్దు రాష్ట్రాలలో రైతు ప్రచారకులు, బొంబాయిలో కార్మికులు, యు. పి. లో కమ్యూనిస్టులు, మదరాసులో అనేకమంది రైతు [illegible] హక్కులకై ధైర్యంగా పోరాడినందుకు జైలు శిక్ష అనుభవిస్తూ రాజకీయ ఖైదీలుగా పరిగణించబడకుండా లేదంటే, కాంగ్రెస్ యొక్క బలం తగ్గుతుందని చెప్పాలి. బెంగాల్‌లో రాజకీయ ఖయిదీల విడుదలకు యీ విధానం ఎక్కువగా ఆటంకాన్ని కలుగ చేస్తోంది.

ఒప్పించడం, ఒత్తిడి చేయడం

అఖిల భారత రైతు సభకు అధ్యక్షులయిన శ్రీ స్వామి సహజానంద సరస్వతిగారు యు. పి. రాష్ట్రంలో సంచారం చేస్తూ, ఒక బహిరంగ సభలో



అఖిల భారత రైతు సంఘాధ్యక్షులు

శ్రీ సహజానంద సరస్వతి

యీ విధంగా చెప్పారు: "నచ్చజెప్పి ఒప్పించడంవల్ల సాధ్యంకాని పని ఒత్తిడివల్ల (Force) జరిగి తీరుతుంది." Force అనే ఇంగ్లీషు శబ్దాన్ని అప్పుడే కొన్ని పత్రికలు "బలాత్కారం" అని తర్జుమా చేస్తున్నాయి. ఈ యనమీద కాంగ్రెసు ఎందుకు చర్య తీసుకోకూడదని అడుగుతున్నాయి.

కాని. Force అంటే అర్థం "బలాత్కారం" కాదు. "హింసాయుత పద్ధతి" అనలే కాదు. "ఒత్తిడి" అని తప్పుగా వేయవలసి యుంటుంది. సత్యాగ్రహం ద్వారా కూడా ప్రజలు ప్రభుత్వంపై ఒత్తిడి (Force) చేసి తమ హక్కులు సంపాదించుకోవడం కాంగ్రెసు అంగీకరించిన విధానమే. ఇది కాంగ్రెసు సూత్రాలకు ఏ మాత్రం విరుద్ధంకాదు. బ్రిటిషు వస్తువులను బహిష్కరించి, కల్లు దుకాణాలను పికెటింగ్ చేసి, మనం బ్రిటిషు వారిమీద "ఒత్తిడి" తీసుకువచ్చాం. ఇందువల్లనే కూడా ప్రజలకు ప్రభుత్వం కొంతవరకు లొంగింది. "నచ్చచెప్పి ఒప్పించడం" సప్రూ మొదలయిన మితవాద పార్టీవారి మార్గం: ఒత్తిడివల్ల లొంగదీయడం కాంగ్రెసు మార్గం.

"పేనిప్పు" విద్యార్థి నిబంధనలు.

ఆంధ్ర విశ్వ విద్యాలయానికి అనుబంధించబడిన కాలేజీలలో, విద్యార్థుల శిక్షణకు సంబంధించిన యీ క్రింది రూల్సు అమలు జరుపవలసిందని విశ్వ విద్యాలయాధికార్లు నోటీసులు జారీ చేశారు:—

1. ఏదైనా రాజకీయ సభ జరుగుతూన్నప్పుడు, అట్టి సభవల్ల ప్రజా శాంతికి భంగం కలుగుతుందని కాలేజి ప్రిన్సిపాల్ అనుమానిస్తే, తన విద్యార్థులు ఆ సభకు వెళ్లకూడదని నిషేధించవచ్చు.

2. కాలేజీకి సంబంధంలేనట్టి, ప్రభుత్వం చేతను గుర్తించబడనట్టి, క్లబ్బులోగాని, సంస్థలోగాని విద్యార్థులు సభ్యులుగా చేరదలచుకొంటే, వారు ముందుగా ప్రిన్సిపాల్ యొక్క అనుమతి పొందాలి.

3. కాలేజి ప్రిన్సిపాల్, హాస్టల్ అధికారి తమ విద్యార్థులమీద యీ క్రింది శిక్షలు విధించుట కధికారం కలిగి యుంటారు: జుల్మానా, ఆటెండెన్సు నష్టం, టెరమ్ సర్టిఫికెట్ల రద్దు, సస్పెన్షన్, వెళ్ళగొట్టడం.

4. విద్యార్థులు సమ్మెలలో పాల్గొంటే, అట్టి వారి స్కాలర్ షిప్పులు మొదలయిన ఉపకార వేతనాలు వెంటనే రద్దు చేయబడతాయి.

5. కాలేజి హాస్టల్సులో నివసించే విద్యార్థులు సమ్మె చేయదలచుకొంటే 12 గంటలు ముందుగా హాస్టలు అధికార్లకు తెలియజేసి, హాస్టల్ విడిచిపెట్టి వెళ్లాలి. అట్టివారు, సిండికేట్ యొక్క అనుమతి లేకుండా, మళ్ళీ హాస్టల్సులో చేర్చుకోబడరు.

ఈ నిబంధనవల్ల విద్యార్థి ఉద్యమానికి ఎంత పెద్ద దెబ్బ వేరే చెప్పనక్కర్లేదు. వెంటనే ఆంధ్ర విద్యార్థి ఫెడరేషన్ సమావేశమై, యీ నిబంధనలయెడ విద్యార్థుల అసమ్మతిని తెలియజేయడానికి ఒక నిర్ణీత కార్యక్రమం తయారు చేయాలి. అవసరమైతే, కాలేజి విద్యార్థులు ఒక రోజున రాష్ట్రం అంతటా హర్తాళ్ చేసి యీ "పేనిప్పు" విద్యార్థి నిబంధనలను ఖండించాలి.

యు. పి., బీహార్ రైతుల దుస్థితి విషమించిపోతున్నది!



అక్టోబరు 31 వ తేదీని సంయుక్త పరగణాలలో, యింకుమించు ప్రతి జిల్లాలోనూ, కాంగ్రెసు మంత్రివర్గంవారు తెచ్చిన రైతాంగపు బిల్లును గురించి రైతులకు తెలియజేయడానికి బహిరంగ సభలు జరిగాయి. అసంఖ్యాలయిన రైతులు యీ సభల్లోనూ, ఊరేగింపుల్లోనూ పాల్గొన్నారు. రైతాంగపు బిల్లును యింతకంటె దిగజార్చకూడదని తెలియజేస్తూ ప్రతి సభలోనూ తీర్మానించ బడింది.

టెనన్సీ బిల్లు

కాని, యీ ప్రజాభిప్రాయానికి విరుద్ధంగా కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డువారు రైతాంగపు బిల్లులో మార్పులు గావించే సమస్యను పరిష్కరించడానికి జమీందార్లతో, కాంగ్రెసుతో మధ్య ఒడంబడిక చేసుకోవాల"ని నిశ్చయించారు. ఈ మధ్యవర్తిత్వం కోసం ఎవరు అడిగారు? యు. పి. రాష్ట్ర కాంగ్రెసు కమిటీవారా? కాదు. కాంగ్రెసు ఎసెంబ్లీ పార్టీ సభ్యులా? కాదు. కాంగ్రెసుకు సంబంధించిన ఏ సంస్థ వీరి మధ్యవర్తిత్వం కోరలేదు. పై పెచ్చు, బిల్లులో ఉన్న షరతులు రైతాంగానికి ఏ మాత్రం చాలవనీ, 100 కి 50 వంతుల చొప్పున రైతుల పన్ను భారం తగ్గించేలాగున బిల్లులో మార్పులు చేయాలనీ, రాష్ట్ర కాంగ్రెసు కమిటీలో మూడు నెలల క్రింద తీర్మానించబడింది.

పై తీర్మానాన్ని అమలు జరిపితే, అనగా రైతుల పన్ను సగానికి తగ్గిస్తే, తాము అధికారానికి నీళ్లు వదులుకోవలసి వస్తుందని యు. పి. మంత్రాంగం వారు అభిప్రాయ మిచ్చారు. కాబట్టి, మొన్న మళ్ళీ రాష్ట్ర కాంగ్రెసు కమిటీ సమావేశమైంది. మళ్ళీ చర్చలు చెలరేగాయి. ఒక్కవోటు మెజారిటీతో మంత్రుల కిష్టమైన మార్పులు బిల్లులో సూచించబడ్డాయి.

ఇన్ని వడబోతలైన తరువాత, యు. పి. రైతాంగపు బిల్లులో తీవ్రమైన మార్పులు వదలివేయ బడెనని చెప్పవచ్చును. అయినప్పటికీ, కాంగ్రెసు వాదులెవరూ దీన్ని వ్యతిరేకించలేదు. పార్లమెంటరీ బోర్డువారు యీ సమయంలో జోక్యం కలుగజేసుకొని, జమీందార్లతో రాజీపడ చేసుకుంటే, రాష్ట్రంలో ప్రమాదకరమైన పరిస్థితులు లేర్పడతాయనీ, రాష్ట్ర కాంగ్రెసు కమిటీచేత నియమించబడిన రైతాంగ ఉప సంఘంవారు తీర్మానం కూడా చేసి పంపారు. కాని, పార్లమెంటరీ బోర్డు సభ్యులీ తీర్మానాన్ని ఖండించారు.

యు. పి. జమీందార్లే కాంగ్రెస్ నాయకుల్ని పార్లమెంటరీ బోర్డువారి మధ్యవర్తిత్వాన్ని కోరారు. మొదటి నుంచీ యీ జమీందారీ ముఠా కాంగ్రెసు సంస్థను ధిక్కరిస్తూ వచ్చింది. ఇప్పుడు వీరు కాంగ్రెసు నాయకుల ముందు ప్రాధేయపడి, బిల్లులో తమకు కావలసిన షరతులు తీసుకు రావలసిందని కోరుతున్నారు. కోరగానే నాయకులు తలఊపారు. జమీందార్లు సంతోషిస్తున్నారు.

అయోధ్య జమీందార్లు మాత్రం రాజీ సంభాషణలకు వ్యతిరేకంగా తీర్మానించారు. కాని, ఇదికూడా ఒక రాజకీయపు ఎత్తే: "మా షరతులు మీ రంగీకరించకపోతే, మా భోషాయీలు ఈవిధంగానే గందరగోళం చేస్తారని" కాంగ్రెసు నాయకుల్ని బెదిరించడానికి యీ ప్రతికూల వైఖరి ఉపయోగ పడుతుంది.

ఒక్క రైతాంగపు బిల్లును గురించి మాత్రమే గాక, రాష్ట్రంలో ఉన్న జమీందార్లకూ-రైతులకూ మధ్య ఉన్న సమస్త తగాదాలన్నింటినీ గురించి కాంగ్రెస్ నాయకులు ఆలోచించ వలసిందని రాష్ట్ర జమీందార్ల సమావేశంలో తీర్మానించ బడింది. ఇందు విషయమై సంప్రతింపులు జరపడానికి 8 గురు గల ఉప సంఘం కూడా నియమించ బడింది. ఈ తీర్మానాన్ని పార్లమెంటరీ బోర్డు వారికీ కాంగ్రెసు మంత్రివర్గానికి తెలియజేశారు. దీనికి సమాధానం యిస్తూ, యు. పి. ప్రధాన మంత్రి జాబు ఒకటి వ్రాశారు. పార్లమెంటరీ బోర్డు వారి తుది నిర్ణయానికి జమీందార్లు కట్టుబడి యుంటే తప్పకుండా రాజీ సంభాషణలకు ఏమీ అభ్యంతరం ఉండదని ప్రధాన మంత్రి వ్రాశారు. జమీందార్లకు గాని, రైతులకు గాని సంబంధించిన ఏ సమస్యనైనా సరే చర్చించడానికి కాంగ్రెసు మంత్రి వర్గం, పార్లమెంటరీ బోర్డు ఎప్పుడూ సిద్ధంగానే ఉన్నదని కూడా ఆ జవాబులో వ్రాశారు. పై షరతు జమీందార్లకు అంగీకార మవునో కాదో నవంబరు 10 వ తేదీలోగా తెలియజేయ వలసిందని కూడా జమీందార్ల ఉప సంఘ అధ్యక్షుడైన రాజా జహాంగిరాబాద్‌కు తెలియ జేశారు. ఎందువల్లనంటే, రాష్ట్ర శాసన సభ 10 తేదీని సమావేశమై, రైతాంగపు బిల్లును క్లాజువారీగా చర్చించడం ప్రారంభ మవుతుంది. పార్లమెంటరీ బోర్డువారి తుది నిర్ణయాన్ని జమీందార్లు అంగీకరిస్తేనే తప్ప తాము జోక్యం కలుగ జేసుకొనం అని వల్లభభాయి పటేల్ (పార్లమెంటరీ బోర్డు అధ్యక్షుడు) కూడా ఛత్తారీ నవాబుకు తెలియ జేశారు. అయినప్పటికీ నవంబరు 7వ తేదీని జమీందార్ల ఉప సంఘ సభ్యులు 8 గురూ కాంగ్రెసు మంత్రి వర్గంతో సంప్రతింపులు జరుపుతున్నారు. పార్లమెంటరీ బోర్డువారు ఈవిషయంలో జోక్యం చేసుకొనరని సుభాష్ బోసుగారు ప్రకటించారు. అయినా, జమీందార్ల ప్రతినిధులు మంత్రివర్గంతో సంభాషణలు జరిపి కొన్ని షరతులకు అంగీకరించవచ్చు.

జమీందార్ల దుండగాలు.

కాని, యీ లోగా జమీందార్ల దుండగాలు మితిమీరి పోతున్నాయి. రాయబరేలి జిల్లాలో, సుదాన్లి అనే యెస్టేటు ఉంది. అక్కడి జమీన్ రైతుల మధ్య పని చేస్తున్న రామేశ్వర ప్రసాద్ అనే ప్రచారకుని యింటిని సుమారు 30 మంది జమీందారీ బంటులు చుట్టుముట్టి, అతన్ని, అతని బంధువుల్ని చితకకొట్టి వెళ్ళిపోయారు. 8 ఏండ్ల పసి బిడ్డను బరిమి బరిమి పట్టుకొని, అతి క్రూరంగా కొట్టి, పశువుల మాదిరి ప్రవర్తించారు. ఆజాంగర్ జిల్లా, ఘాజీపూర్ తాలూకాలో ఆసాములయిన రైతుల్ని జమీందార్లు భూముల నుంచి తొలగిస్తున్నారు. లాఠీలు, ఆయుధాలు ధరించిన మనుష్యుల్ని వెంటబెట్టుకొని, చేలల్లో ఉన్న పంటను బలవంతంగా జప్తు చేస్తున్నారు. బస్తీ జిల్లాలో, పొరాలీ, సవకారీ, జమాల్ పూర్ మొదలయిన గ్రామాలలో, రైతుల పెట్టి చేయనందుకు జమీందార్లు పరిపరికాలయిన చిత్ర వధలు చేస్తున్నారు. అయోధ్య జిల్లాలో, అనేక మంది రైతులమీద పోలీసులు సెక్యూరిటీ కేసులు పెట్టి బాధిస్తున్నారు.

బెంగాల్

బెంగాల్ రాష్ట్ర రైతు సంఘంవారి ఆదేశానుసారం, అక్టోబరు 12 వ తేదీని రాష్ట్రం అంతటా "జనపనార ఆర్డినెన్సు"ను ఖండిస్తూ రైతులు తండోప తండాలుగా ఊరేగింపులూ, బహిరంగ సభలూ జరిపారు. జనపనార పంటకు ధర పడేసి రూపాయల కంటె తగ్గించ కూడదని ఏకగ్రీవంగా తీర్మానాలు చేశారు. ఈ ఆర్డినెన్సు వల్ల జనపనార మిల్లులలో పనిచేసే కార్మికుల జీతాలు 100 కి 30 వంతున తగ్గించ బడ్డాయి. కనుక వీరు కూడా రాష్ట్రంలో తీవ్రమైన ఆందోళన ప్రారంభించారు. రైతులలో ప్రబోధం చేయడానికి కార్మికులతో కూడిన ఒక జట్టు బయల్దేరింది. కార్మిక, కర్షకుల సమ్మేళనను గురించి యీ జట్టు ప్రచారము చేస్తోంది. సోషలిస్టులు, కమ్యూనిస్టులు యీ ప్రచారానికి నాయకత్వం వహించారు.

కాంతిపూర్ అనే పట్టణానికి చుట్టుప్రక్కల ఉన్న గ్రామస్థులు వరదల వల్ల నష్టపడి, తిన డానికి తిండిలేక, ఊరేగింపులుగా కాంతిపూర్ పట్టణానికి వచ్చారు. సుమారు 1000 మందితో కూడిన యీ ప్రదర్శనం ప్రజలలో ఆశ్చర్యాన్ని కలుగజేసింది. ఎర్ర జండాలు, జాతీయ పతాకాలు ఎగురవేసుకుంటూ, యీ బీద ప్రజలు విప్లవ నినాదాలతో పట్టణమంతా తిరిగారు. స్థానిక రైతు నాయకులు చందాలు వసూలుచేసి, అన్నం సప్లయి చేస్తున్నారు.

బెంగాల్ జమీందార్ల వైఖరి.

కలకత్తాలో జరిగిన బ్రిటిషు ఇండియన్ ఎసోసియేషన్ యొక్క 86 వ వార్షిక సమావేశంలో బెంగాల్ జమీందార్లు కాంగ్రెసుతో వారికి ఉండవలసిన సంబంధాన్ని గురించి అనేక విధాలైన అభిప్రాయాలిచ్చారు. సమావేశానికి అధ్యక్షుడైన బర్ద్వాన్ మహారాజాధి రాజా బహదూర్ యీ విధంగా అన్నారు. "కాంగ్రెసు ఉన్నా, లేకపోయినా మన [illegible] మనమే నిలబడి, పోరాటాన్ని సాగి[illegible] యుంటుంది.... బీహార్ రాష్ట్రంలోనూ, [illegible] పి. రాష్ట్రంలోనూ నేను కాంగ్రెసుతో [illegible] కారం (కాంగ్రెసు మంత్రి వర్గాలు) బెంగాల్‌లో కూడా ఉంటే, అప్పుడు కాంగ్రెసు సంస్థతో మనం చేరవలసి యుండేది. కాని, వారింకా ఇక్కడ అధికారంలో లేరు." అమర్‌నాథ ముఖర్జీ అనే పేరుగల మరొక జమీందారు దీనికి వ్యతిరేకమైన అభిప్రాయం ఇచ్చారు. కాంగ్రెస్ సంస్థతో సహకారంచేసి, ఒడంబడిక చేసుకోవడం లాభదాయకంఅని అతడు జమీందార్లకు సలహా యిచ్చారు. "1928 లో జమీందార్లు కాంగ్రెసు (అప్పటి బెంగాల్ స్వరాజ్యపార్టీ)తో సహకారం చేయనందువల్లనే 1928 వ సంవత్సరపు టెనెన్సీ సవరణలు [illegible] అయినాయి." అని అతడు పలికారు. "కాంగ్రెసుతో జమీందార్లు రాజీ చేసుకోవలసి యుంది. జమీందార్లను అన్ని వైపులనుంచీ ఎదుర్కొంటున్న ప్రతి కూల శక్తులనుంచి రక్షించుకోవాలంటే [illegible] మనగా ఒక సమాధానానికి రావాలి. కాంగ్రెసు ఒడంబడికకు గాంధీగారి మధ్యవర్తిత్వాన్ని యిప్పుడు మనం కోరవలసి యుంది." అనే మాటలతో అతడు ఉపన్యాసాన్ని ముగించారు.

దీన్నిబట్టి, కాంగ్రెసు యెడల జమీందార్ల వైఖరి స్పష్టమవుతోంది. తమకు లాభకరంగా ఉంటుందని తోస్తేనే వారు కాంగ్రెసులో కలుస్తారు. లేకపోతే లేదు. యు. పి., బీహార్ రాష్ట్ర మంత్రివర్గాలు జమీందార్లతో చేసుకొన్న ఒడంబడికలు బెంగాల్ జమీందార్లకు ప్రోత్సాహం యిస్తున్నాయి.

మలబార్‌లో గాంధీ వాదుల వైఖరి.

మలబార్ కాంగ్రెస్ సోషలిస్టు నాయకులలో ఒకరైన కామ్రేడ్ యి. పి. గోపాలన్‌గారి అధ్యక్షత క్రింద అక్టోబరు 9 వ తేదీని [illegible] పత్తూర్ అనే గ్రామంలో మలబార్ రైతు సమావేశం జరిగింది. సుమారు 7000 మంది రైతులు హాజరు అయారు. హోప్ దుర్గకు చెందిన గాంధీ సేవాసంఘ సభ్యులు 30 మందికలిసి "రైతు సంఘాలు నశించుగాక!" "గాంధీకి జై" మొదలైన నినాదాలతో అక్కడికి వచ్చారు. రైతు లందరికీ కోపం వచ్చింది. "విప్లవం వర్థిల్లుగాక!" మొదలైన నినాదాలతో వారు జవాబిచ్చారు. తక్షణమే ఆ శాంతి సైనికులు వెళ్ళిపోయారు.

రైతులకు [illegible] హక్కు [illegible] సిందనీ, [illegible] రైతుల [illegible] తగ్గించ [illegible] తీర్మానాలు [illegible]

యు.పి. రాష్ట్రాలలో కాంగ్రెసునాయకులు జమీందార్లతో చేసుకుంటూన్న ఒడంబడికలను మరొక తీర్మానంలో ఖండించారు. సంపూర్ణ స్వరాజ్యమే రైతుల అవసరం అని ప్రకటిస్తూ ఒక తీర్మానం ఫెడరేషన్ను ధిక్కరిస్తూ మరొక తీర్మానం, సామ్రాజ్యవాద యుద్ధాలలో ప్రజలు పాల్గొనకూడదని హెచ్చరిస్తూ యింకొక తీర్మానం ప్యాస్ చేయబడ్డాయి.

బీహారులో రైతుల సత్యాగ్రహం

మోంఘీర్ జిల్లాలో బడాహియాఘాట్ అనే గ్రామం ఉంది. అక్కడి రైతుల సొంత భూమిని జమీందారు స్వాధీనం చేసుకోవడం వల్ల గత మాసం 10 వ తేదీ నుంచి రైతులు సత్యాగ్రహం చేస్తున్నారు.

గత సంవత్సరం కోతల కాలంలో యీ గ్రామస్థులకూ, జమీందారుకూ తగాదా ప్రారంభమయింది. పోలీసులు [illegible] గ్రామంలో [illegible]. కాని, బాబూ రాజేంద్ర ప్రసాద్, ప్రధాని మంత్రి యిరుపక్షాలకూ మధ్య రాజీ చేశారు. రాజీ షరతుల ప్రకారం, జమీందారు రైతుల భూమిని స్వాధీనం [illegible] చేయాలి. [illegible] కాని, యీ షరతుల్ని [illegible] జమీందారు [illegible]. రైతుల సొంత [illegible] ఆస్తి అయిన భూములనుంచి రైతుల్ని [illegible] తొలగించి, స్వయముగా [illegible] వ్యవసాయం చేయించడం [illegible]. రైతులు సత్యాగ్రహం [illegible]. తామే భూముల్ని దున్ని [illegible]. జమీందార్ల [illegible] రైతులు శాంతంగా ఎదుర్కొంటున్నారు. 2 ఎజెన్సీ పోలీసు దళం ఆక్రమణకు గ్రామంలో మకాం వేశారు. ఇంతవరకు ఎవర్నీ అరెస్టు చేయలేదు. కాని, జమీందార్లచేత నియమించబడ్డ తుంటరులు రైతులపై లాఠీ చార్జి చేస్తున్నారు. 60 మంది గ్రామస్థులకు గాయాలు తగిలాయి. ఒకని చెయ్యి పూర్తిగా విరిగిపోయాయి. 60 సంవత్సరాల వృద్ధ స్త్రీకి బలమైన గాయాలు తగిలి ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. స్త్రీలు-పురుషులు, పిల్లలు - వృద్ధులు, అన్ని తరగతులవారు సత్యాగ్రహం చేస్తున్నారు.


[illegible]లో అరెస్టు చేయబడి శిక్షించబడిన రైతు ప్రముఖులు జైళ్లలో సాధారణ ఖైదీలుగానే పరిగణింపబడుతున్నారు. అనేక సంవత్సరాల నుంచి కాంగ్రెసులో పని చేస్తూన్న రైతు సేవకుల్ని సహితం రాజకీయ ఖైదీలుగా పరిగణించడం లేదు.

హథ్వా ఎస్టేటులో మునేశ్వర్ గోప్ అనే రైతు ఉన్నాడు. అతను జమీందారుకు చెల్లించవలసిన పన్ను పూర్తిగా చెల్లించలేక బాకీ పడ్డాడు. ఇందుమీదట, జమీందారు యొక్క తహసిల్దారు, యితర గుమాస్తాలు స్వయంగా వెళ్ళి, మునేశ్వర్ గోప్ యొక్క ఇంటిని పడగొట్టడానికి ఉద్యమించారు. వారితో కూడా సుమారు 30 మంది మనుష్యులు ఉన్నారు. వారు లాఠీలు, కత్తులు, గొడ్డళ్లు తీసుకువచ్చారు. మునేశ్వర్ యొక్క [illegible] పడగొట్టడానికి తయారైనారు. [illegible] సంతంగా [illegible] ప్రారంభించారు. [illegible] మునేశ్వర్. [illegible] మునేశ్వర్. [illegible] తీవ్రమైన [illegible] తుంటరులు [illegible]

శ్వర్ మరొక ఉపాయంతోచక, ఆత్మ రక్షణ కొరకు ముగ్గుర్ని కొట్టాడు. వెంటనే యితరులు అతనిపైబడి, మరింత కఠినంగా హింసించారు. మునేశ్వర్ యొక్క చేయి పూర్తిగా విరిగింది స్పృహతప్పి పడిపోయాడు. తలమీద భయంకరమైన గాయం తగిలింది. అతడు జీవించే సూచనలు కనపడ్డంలేదు.

రాజేంద్రప్రసాద్ స్టేట్మెంట్.

బీహార్ రాష్ట్రంలో కాంగ్రెసు మంత్రివర్గం అధికారానికి [illegible] రైతులకు ఎన్నెన్నో ఉపకారాలు జరిగాయని రాష్ట్ర కాంగ్రెస్ సమితీ [illegible] బాబూ రాజేంద్ర ప్రసాద్ గారు స్టేట్మెంటు ఒకటి ప్రకటించారు. [illegible] కాంగ్రెస్ [illegible] ఎన్నికల ప్రణాళికలోనూ రైతుల కియబడిన వాగ్దానాలను కాంగ్రెసు మంత్రివర్గం వారు నెరవేర్చాలని స్టేట్మెంటులో చెప్పారు. కాని, జమీందారీ పద్ధతిని నిర్మూలించాలని; [illegible] ఆదాయం భూమినుంచి [illegible] అట్టి వారిపై పన్ను విధించాలని; ఆదాయాన్ని బట్టి [illegible] పన్ను విధించాలని; పేద తరగతుల [illegible] తగ్గాలని; అక్రమ వసూళ్లు పనికిరావని



బీహార్ కాంగ్రెస్ జమీందార్ ఒడంబడికవల్ల నలిగిపోతున్న రైతు.
ఇట్టి ప్రయత్నాలే యు. పి. లో కూడా జరుగుతున్నాయి.

అడవినుంచి రైతులు కలప మొదలైనవి ఉచితంగా తెచ్చుకోవడానికి హక్కు ఉండాలని; భూమిలేని రైతులు పన్నుకారం. శిస్తుబాకీ చాలావరకు తగ్గించబడాలని; రైతులకు ప్రభుత్వము భూములివ్వాలి, సహకార పద్ధతుల మీద వ్యవసాయం చేయించాలని; జమీందారీ రైతుల పాత బాకీలన్నీ నిర్మూలించబడాలని; రైతులు చెల్లించలేని ఋణాలు రద్దు చేయబడాలని; గో భూములు మొదలైన వచ్చిక బయలు రైతుల స్వాధీనం చేయాలని; వ్యవసాయ కూలీలకు కనీస వేతనం శాసనం ద్వారా యివ్వించాలని; రైతు సంఘాలను ప్రభుత్వం గుర్తించాలని ఫైజ్పూర్ తీర్మానంలో ఉంది. కాని, యీ సంస్కరణలలో ఒక్కటి కూడా బీహార్ రాష్ట్రంలో నెరవేరలేదు. ఈ 13 షరతులలో 5 షరతుల విషయంలో ఇంతవరకూ ప్రభుత్వం ఏమీ చేయలేదని రాజేంద్ర ప్రసాద్గారే వ్రాస్తున్నారు. అయితే, ఈ ఐదు షరతులూ నెరవేరితే గాని ఇతర షరతుల ప్రయోజనాన్ని రైతులు పొందలేరు. ఉదాహరణకు, ఆదాయం అంతే ఖర్చులు అధికంగా ఉండే భూములకు పన్ను విధించకూడదు. 13 షరతులలో ఈ ఒక్క

షరతు నెరవేరితే, దేశంలో ఉన్న రైతాంగంలో అత్యధిక భాగానికి సుఖం లభిస్తుంది ముఖ్యంగా బీహార్లో సగానికి సగం భూమి ఈ తరగతికి చెందుతుంది. కొత్త టెనెన్సీ చట్టం ప్రకారం, బీహార్ రైతుకు శాశ్వత జీతా యితే హక్కు లభించిందని రాజేంద్ర ప్రసాద్గారు వ్రాశారు. కాని, ఈ హక్కు ఇచ్చే రోజుల రైతు అసాధ్యమైన షరతు లెన్నింటినో నెరవేర్చాలి. జమీందారుకు రావల సిన శిస్తు ఏకేటా పూర్తిగా వసూలు చేసుకొనే లాగు చట్టంలో ఎన్నో కట్టుబాట్లు చేయబడ్డాయి (10-8-38 జనశక్తి చూడుడు). అందువల్ల, రైతు కియబడ్డ జిరాయితీ హక్కు పేరుకు మాత్రమే అని చెప్పవలసి వస్తుంది.

బీహార్ కాంగ్రెసు మంత్రివర్గం జమీందార్లతో [illegible] ఒడంబడిక ఫలితంగా యీ [illegible] చట్టం చేయబడింది. దీనివల్ల రైతులకు విశేషమైన మేలు కలుగక పోగా, అనేక గ్రామాల్లో జమీందార్ల రాక్షస పద్ధతుల ఎదిరించే రైతులవద్ద శిస్తు వసూలు చేసుకొంటున్నారు.

మదరాసు ఎస్టేట్సు ల్యాండ్ ఆక్టులో

ప్రభుత్వోప సంఘం సూచించిన మార్పులు

మదరాసు ప్రభుత్వంవారిచే నియమింపబడ్డ జమీందారీ ఉపసంఘ సభ్యులు 7-11-38 వ తేదీని మదరాసులో సమావేశమై తుది నిర్ణయాలతో కూడిన రిపోర్టును తయారుచేశారు.

ఉపసంఘ సభ్యులు తొమ్మండుగురూ రిపోర్టుపై సంతకాలు చేశారు. మీర్జాపురం జమీందారు, మరి ముగ్గురు సభ్యులు రిపోర్టుపై తమ ప్రతికూలాభిప్రాయాన్ని తెలియజేస్తూ, వేరే స్టేట్మెంటు వ్రాశారు. రిపోర్టు మొత్తం 2 పెద్ద సంపుటాలలో వ్రాయబడి ఉందట. జమీందారీ పద్ధతిని గురించి సాంగముగా యీ రిపోర్టులో చర్చించారు. ఈ పద్ధతి ఆరంభమైనది మొదలు నేటివరకు చరిత్ర యావత్తూ వివరంగా తెలియజేశారు. ఇదిగాక, జమీందార్లు, రైతులు, ఈనాందార్లు మొదలైనవారు ఉపసంఘము యెదుట ఇచ్చిన సాక్ష్యం కూడా 15 పెద్ద వాల్యూములలో అచ్చుపడి ఉంది.

జమీందారీ రైతు సమస్యలను పూర్తిగా చర్చించిన తరువాత, ఉపసంఘం వారు కొన్ని ప్రధానమైన సిఫారసులు, యీ సిఫారసులతో 130 క్లాజులు కలిగిన ఒక డ్రాఫ్టుబిల్లు తయారు చేశారు. ఈ రిపోర్టును నివంబరు నెలాఖరున జరుగబోయే [illegible] సమావేశంలో ప్రవేశ పెట్టబడును. అప్పుడే దాన్ని ప్రకటించడానికి నిర్ణయించారు.

రిపోర్టులో యీ క్రింది సూచింపబడ్డ మార్పులు ఎస్టేట్సు ల్యాండ్ ఆక్టులో చేయ వలసి ఉంటుందని [illegible] ఉన్నాయి:—

1\. జమీందారీ భూములపై పన్నులు చేయవలసిన పన్ను రేట్లు 1802 వ సంవత్సరం నాటికి, అంటే పెర్మనెంటు సెటిల్మెంటు అమలోకి వచ్చేనాటికి, ఉన్న రేట్లతో సమానంగా ఉండాలి.

2\. కొండలు, అడవులు, చెరువులు, కాలువ పరిసరాలు జమీందార్ల స్వాధీనంలో నుంచి తొలగించి ప్రభుత్వంవారు స్వాధీన పరచుకొని, రైతుల ఉపయోగార్థము "నావ్ [illegible]" వలె పరిగణించాలి.

3\. [illegible] హక్కులు, లోపాయికారీ రైతుల హక్కులు ఈ బిల్లులో చేర్చుతుంటా, ప్రత్యేకంగా వాటికోసం శాసనం చేయాలి.

4\. ప్రత్యేక [illegible] నెలకొల్ప బడాలి.

5\. ఇరిగేషన్, జలాధారములు ప్రభుత్వం వారి స్వాధీనంలో ఉండాలి.

తుని డివిజన్లో కౌలుదార్ల స్థితి

తుని డివిజన్ తూర్పు గోదావరి జిల్లాలో ఒక పెద్ద తాలూకా 49 గ్రామములు కలవు. అన్నీ జమీందారీ గ్రామాలే. వర్షాధారము తప్ప వేరు నీటి ఆధారము లేదు. అక్కడక్కడ చెరువు లున్నప్పటికి, వాటికెట్టి మరమ్మతు లేదనే చెప్పాలి. కారణం జమీందారీ పాలనమే. పండే పంటలన్ని మెట్టపైరులే. అక్కడక్కడ కొద్దిగా మాత్రం వర్షాధారమునకు పల్లపుసాగు చేస్తారు. ఏదైనను సకాలములో వర్షించితే పంటలు. లేకపోతే ఎండుటే. సామాన్యంగా రెండు సంవత్సరములు పండితే నాలుగు సంవత్సరములు కరువు.

ఇక పన్ను విధానం చూద్దామంటే జమీందార్లు "వంతు వారది" పద్ధతిని విపరీతంగా పెంచేశారు. ఉద్యోగుల లంచాలు మితిమీరాయి. కిస్తీల సమయాలలో కాటివగ్గర పక్కలవలె కాచుకొని షావుకార్లు పండిన పంటను సరియైన ధర పెట్టక దిగగొని వేస్తారు. వడ్డీ వ్యాపారస్తుల దోపిడి వేరే వర్ణించాలా?

భూమి ఈవిధముగ సుమారు 16 గురు పీడించే గ్రహాలైన భూస్వాముల వశమయింది. అందువల్ల కౌలుకు దున్నే లోపాయికారీ రైతుల సంఖ్య విపరీతంగా పెరిగిపోయింది.

వీరి స్థితి చూద్దామంటే కడుపు కూడు త్రాగ మంచినీరు లేక బాధపడుతున్నారు. ఇండ్లు గాలి, వెలుతురులేని కాటాకు కొంపలే. అవికూడా లేనివారనేకులున్నారు. "గోరు చుట్టుపై రోకటిపోటు" అన్నట్లు ఈ మధ్య పైడికొండ, అమారు మొదలగు - గ్రామాలలో వీరి పశువులు రోగాలచే చనిపోయాయి. అనేకుల పాడిదూడలు, ఎండి యెడ్లు పోవుటచే జీవనాధారము లేక మలమల మాడిపోతున్నారు. వారి రక్షణ కొరకై ప్రభుత్వము కూడా తగు చర్య తీసుకొనుట లేదు.

చిరకాలం నుంచి పట్టి వ్రేలాడుతున్న ఈ వ్యవసాయ వృత్తిని వదలలేక, వేరు వృత్తి ఏమి చేతగాక, పాపం—యీ వ్యవసాయదార్లందరు, భూములు వస్తావేజులతో తమ వేసగరిగిన షాహుకార్ల చెంతచేరి, పలువిధములప్రాసులాడి, కౌలుకు పుచ్చుకొనుచున్నారు. ఇదివరలో కౌలు కొద్ది సంవత్సరములకే ఇచ్చినప్పటికి, గత సంవత్సరము నుంచి యిచ్చుచున్నపన్నయు పెరసాగితే అట్లు యిమ్మటను కూడా మానవేసి, నాటుపోసిన తరువాత, చేను మదుమ్మటు చేసిన తరువాత, పాత రైతులను మార్చేస్తున్నారు. కౌలుకిచ్చిన భూమికి లోపాయికారీ రైతుచే "కౌలు" వ్రాయించుకుంటారు గాని, అతనికి చీటీ పదిపా, లేక ముచ్చిలికా, వ్రాసియివ్వరు. వ్రాయించుకునే కౌలు కూడా రిజిష్ట్రీ చేయించరు. శిస్తు యిచ్చిన పిమ్మట కూడా వ్రాతమూలకమైన రసీదు యివ్వరు.

గత సంవత్సరం నుంచి ఒక సంవత్సరము శిస్తుకు మించిన సొమ్ము ధరావతు పుచ్చుకొను మరాచారం కూడా ప్రబలించి. ధరావతు సొమ్ముకు భూనాందారు దమ్మిడీ వడ్డీ ఇవ్వరు. కాని రైతు మాత్రము పుస్తీ, పూసో తాకట్టు పెట్టో, మరో విధముగనో, నూటికి రు 1-9-6 వడ్డీ చొప్పున తెచ్చియిస్తారు. ఈ మధ్య హెచ్చు వడ్డీ చెల్లదనే కారణం చేత నూటికి 70 వంతున మాత్రమే ప్రామిసరి నోటు పొంది పట్టుకొచ్చి పూరా, మురుపు చెల్లిస్తున్నారు. ఈ విధమైన వడ్డీ వ్యాపారము చేయువారు కూడ ఆ భూస్వాములే!

ఇదివరలో కోత, నూర్పు కూలిపనులు, రాశి పంటలో నుంచి తీసివేసి మిగిలినది భూస్వామి లోపాయికారీ రైతు ఉభయులూ చేలోనే పంచుకొనేవారు. భూమి పన్ను ఈనాందారు, మిగిలిన పెట్టుబడి కౌలుదారు భరించేవారు. గడ్డి, ఆకు, కాయ వగైరా కౌలుదారే అనుభవించేవారు. కాని నేడు కోత, నూర్పు కూలి పనులూ రైతే భరించాలి. యీనాందారు భాగం రైతు ఖర్చులమీదే పట్టుకవెళ్ళి పురి కట్టాలి. యీనాందారుకే అనుమానం కలిగితే రైతు ఖర్చుపై కాపలా వేస్తారు. మూడోవంతు గడ్డి వట్టుకవెళ్ళి మేటివేయ్యాలి. వాటికితోడు తరుచు, యివ్వవలసిన కూరగాయలు వగైరా మాట, చెయ్యవలసిన వెట్టి చాకిరీల మాట, వేరే చెప్పాలా? ఇన్ని బాధలు వహించి వ్యవసాయం చేస్తుంటే ఏటేట హెచ్చు శిస్తు కట్టకుంటావా చేను వదలివేస్తావా, యని బెదరిస్తారు. ఈ హిరణ్యాక్ష వరాలన్ని అంగీకరించి వ్యవసాయం ప్రారంభిస్తే వర్షం ఉంటుందో ఉండదో నమ్మకం లేదు. ఇక ఎండిన సంవత్సరము కరువే. మొత్తము మీద కరవుకాలమే హెచ్చు.

పాలుకు తీసుకున్న భూములలో చెట్లు అడవి కాయ, కంప, కర్ర, గీత చెట్లయితే మొదలు వన్ను, యావత్తు ఆదాయం యీనాందారుచే. వ్యవసాయమున కవసరమైన సామగ్రి కూడా రైతు నుపయోగించుకో నివ్వరు.

ఏదైన చేను మెరకా పల్లం సరాసరి చెయ్యవలసివస్తే రైతే చెయ్యాలి. నుయ్యి, కాలువలు త్రవ్వినా, ఖర్చు రైతుదే. అక్కడక్కడ యీ పనులకు వడ్డీ వ్యాపారస్తులైన యీ భూస్వాములు విపరీతమైన వడ్డీలుకట్టి పెట్టుబడి పెడతారు. ఆ బాకీల క్రింద పండిన పంటలో రైతుకొచ్చే భాగమునుండి తీసుకొని చివరకు, లోపాయికారీ రైతుకు, అతని పాలుకావుకు పప్పు అడుగు గింజలు, అర్థకాయలు వదలుతున్నారు. ఇన్ని నష్టాలకోర్చి చేను చదునుచేసి మరమ్మతుచేస్తే మళ్ళీ సంవత్సరం క్రొత్త రైతును పిలిచి హెచ్చు శిస్తుగట్టి యిస్తారు.

ఈ విధముగ బాధపడుచున్న కౌలుదార్లను కాపాడెదమని కాంగ్రెసువారు తమ ఎన్నిక ప్రణాళికలో చెప్పారు కాని నేటివరకు అట్టి ప్రయత్నమేమీ కానరాదు. కావున్న రాష్ట్రము లోని 15 లక్షల మంది కౌలుదార్లు, వారి శ్రేయోభిలాషులు, వెంటనే యీ హక్కు నిర్ణయ చట్టము కొరకు, కౌలుదార్ల హక్కుల కొరకు, విశేషముగ ఆందోళన సాగించాలి.

మునగాల మొఖాసాదార్ల దౌర్జన్యాలు

మునగాల ఎస్టేటులో, నేలమర్రి మొఖాసాదార్లు కనుముకొండ్డి హనుమయ్య, శీనయ్య మొదలైన పేర్లు గలవారు 24-10-38 వ తేదీ రాత్రి మొగిలి రాములు అనే చాకలివాని చేలో ప్రవేశించి, అతన్ని—అతని కుమారునీ కట్టివేసి, కర్రలతో చావగొట్టి సుమారు 15 పుట్ల వేరు సెనగకాయలు దౌర్జన్యంగా లాగుకొని పోయారని మునగాల పోలీసు స్టేషనులో కంప్లెయింట్ దాఖలు చేశారు. మొగిలి రాములకు మోకాళ్ళ మీద బలమైన దెబ్బలు తగిలాయి. జగ్గయ్యపేట హాస్పిటల్లో అతన్ని చేర్చారు.

కాంగ్రెసులో సభ్యుడుగాచేరి, జమీన్ రైతు సంఘంలో గట్టిగా పని చేస్తున్నందుకే ఆచాకలివానిని యీ విధంగా హింసించారట. ఇందు విషయమై ప్రజలలో ఆందోళన ప్రబలి మొఖాసాదార్ల దౌర్జన్యాలను అరికట్టడానికి మార్గాలు ఆలోచిస్తున్నారు. ఆంధ్రరాష్ట్ర రైతు సంఘం తరపున నంబూరి ప్రసాదరావుగారు మునగాల ఎస్టేటు రైతుల్లో ప్రచారం చేస్తున్నారు.

తనకూ, తనకు యిష్టమైన వారికి, వెట్టి చేయ నిరాకరించి నందుకు మునగాల జమీందారుగారు అనేకమంది ఈనాందార్ల భూముల్ని స్వాధీనం చేసుకొంటున్నారు.

ఈ ఎస్టేటులోనే నిరిపురం గ్రామ రైతులకూ—జమీందారుగారి మనుష్యులకూ మధ్య గత మాసంలో తగవు ప్రారంభమైంది 10 మంది తుంటరులు ఆ గ్రామంలో నివసిస్తూన్న హరిజనుల్ని చితుకకొట్టారు. వెంటనే హరిజనులు పోలీసు స్టేషనులో కంప్లెయింట్ చేశారు. కాని, పోలీసు ఉద్యోగస్థులు జమీందారుగారి కంప్లెయింటునే ఆధారంగా తీసుకొని ఎంక్వయిరీ చేస్తున్నారు. కొద్ది రోజుల తర్వాత ఆగ్రామంలోనే ఉన్న దేవాలయంలో తుంటరులు ప్రవేశించి, పూజారినీ, ఆయన కొడుకు 13 సంవత్సరాల బాలుణ్ణికూడా తరిమి, ఆలయములో ఉన్న అలంకార వస్తువుల్ని దొంగిలించుకు పోయారు.

మునగాల జమీందారుగారు పోలీసుల కిచ్చిన రిపోర్టుపై, వెలిదండ్ల రంగారావుగారు (మునగాల జమీన్ రైతు సంఘాధ్యక్షులు) మొదలైన 30 మంది రైతుల మీద 407, 112, 114 సెక్షన్లు (ఖామీను) ప్రయోగించి, బెజవాడ సబ్ కలెక్టరుగారి కోర్టులో ఫోజుచు కమ్మన్నారు: 7వ తారీఖున ఈ 30 మందీ సుమారు 70 మైళ్ళు నడిచి బెజవాడ చేరుకున్నారు. కేసు 30 తేదీకి వాయిదా వేసారు. జామీనుపై ముద్దాయిలను వదిలారు. ప్రెస్, రైల్వే కార్మిక సంఘాల పై రైతులకు బెజవాడలో భోజనం ఏర్పాటు చేసారు.

మునగాల జమీందారుగారు కాంగ్రెసు అభిమాని అని కూడా పేరు ఉంది. కాంగ్రెసు కమిటీని స్వాధీనం చేసుకోవడానికి ఈ మధ్య ఆయన చాలా ధనం కొందరికి ఇచ్చారట!

లింగగిరి ఎస్టేటు

లింగగిరి జమీందారిణీగారు ఈ మధ్య రైతాంగ సంస్థానం నుంచి కొంతమందిని తెప్పించారట. అమరవరం అనే గ్రామంలో రైతులను వారు టపాకులతోనూ, కర్రలతోనూ "పంపుతాం" అని బెదరించారట కాని, రైతులు భయపడక, వారిని ధిక్కరించారట, స్వరక్షణకై ఒక తుపాకిని లక్కొన్నారట. వెంటనే రైతులు జమీందారిణీగారి వద్దకు వెళ్ళి, పరిపాలన సౌమ్యంగా జరిగేటట్లు చూడమని ప్రార్థించారట. మరునాడు పోలీసులకు రిపోర్టు. ఏమని? రైతులు తన భవనాన్ని ముట్టడించి, తన్నూ—తన భవనాన్ని తగలబెట్టడానికి బెదరించారని! పోలీసులు విచారణ సాగిస్తున్నారు.

వంశధారా వరదలు

వంశధారా వరదలవల్ల ఉత్తర విశాఖ పట్టణంలో రైతులకు కలిగిన నష్టం అపారము, ఇచ్ఛాపురం, తలతంపర తాలూకా ప్రజలు ముఖ్యంగా ఎన్నో దురవస్థలకు పాలయ్యారు. కామనపల్లి, నవిరికటకం, హీరమండలం— యీ గ్రామాలలో చాలాఇండ్లు కూలిపోయాయి, నదికి యిరుప్రక్కల ఉన్న ఇంకా యెన్నో గ్రామాలు జలమయమై, పంటలు పూర్తిగా నాశనం ఆయాయి. పశువులు ప్రవాహంలోపడి కొట్టుకొని పోయాయి. జిల్లా కాంగ్రెసు కమిటీ వారు ప్రజల సహాయాన్ని అర్థిస్తున్నారు. రివెన్యూ మంత్రిఅయిన శ్రీ ప్రకాశం పంతులు గారు కూడా నష్టపడిన గ్రామాలకు స్వయంగా వెళ్ళి చూచారు. తక్షణమే రైతులకు ఈ యేడు పంట రెమిషన్ యిప్పించే ఏర్పాటు ప్రభుత్వం చేయాలి. జలాశ్రయములను మరమ్మతు చేయించాలి. బీద సాదలకు పని పాటలు కల్పించాలి.

సత్రంపాడు రైతులమొర

ఏలూరు తాలూకా, సత్రంపాడు గ్రామంలో గత సంవత్సరం వర్షాలులేక పంటలు పండలేదు. కాలువలలో యితర గ్రామాలకు ఇంతే, సత్రంపాడు చెరువుకు మాత్రం కొద్దిగా నీరు వచ్చినందున, రైతులు దం ఒక యుకరం నేల ఉడుపుతున్నారు. యుకరానికి 3 రుపాయలకొచ్చిన కూడా పండలేదు. అయినప్పటికీ, [illegible] భూములకూ—ఉడ్పని భూములకూ [illegible] వారు పూర్తిగా పన్ను వసూలు [illegible] రెవిషన్ యిప్పించ వలసిందని [illegible] సంఘంవారు డిప్యూటీ కలెక్టరుగారికి అర్జీ పెట్టుకొన్నారు. కాని, ఏమీ లాభం కలగలేదు. కాంగ్రెసు మంత్రి వర్గానికి కూడా [illegible] అవస్థను గురించి మొర పెట్టుకున్నారు.

చిన్న గంజాంలో రైతుల సభ

2-11-38 సాయంత్రం 3 గంటలకు చిన్న గంజాములో పోస్టు ఆఫీసు వద్ద సుమారు 1500 మంది రైతులు సమావేశమైరి. సభకు జిల్లా రైతు సంఘ అధ్యక్షులగు భూశీపాళ కోటయ్య గారు అధ్యక్షత వహించి రైతు సంఘ ప్రాముఖ్యమును తెలియజెప్పుచూ రైతులందరూ జిల్లా బోర్డు ఎన్నికయందు యీ పిర్కా కాంగ్రెసు అభ్యర్థి పూటుకూరి తులుకాం దాసుగారికే ఓటు నిచ్చి కాంగ్రెసును బలపరచ వలసినదనిగా చెప్పిరి. తదనంతరం ఎనమంద్రి వెంకటప్పయ్య గారు నేతి వెంకటా చలపతిగారు గోగినేని లక్ష్మీనారాయణగారు మొదలగువారు కాంగ్రెసు అభ్యర్థిని బలపరచుచూ రైతు సంఘముల, ఎన్నికల వైఖరిని తెలియజెప్పుచు ఉపన్యసించిరి. అభ్యర్థి అయిన [illegible] కూడా రైతు సేవజేసి రైతులకు సర్వ విధముల సహాయము చేసెదనని వాగ్దానము చేయుచు ఉపన్యసించిరి.

మున్నవారి పాలెం రైతు జండా ప్రతిష్ఠాపన.

2-11-38 యీనాడు యీ గ్రామ రైతు సంఘ యాజమాన్యమున బ్రహ్మాండముగా 1000 మంది రైతుల జండా ఊరేగింపులతో పాల్గొని సాయంత్రం 6½ గంటలకు శ్రీరాముల వారి దేవాలయము సమీపమున శ్రీ గోగినేని లక్ష్మీనారాయణగారు రైతు జండా జాతీయ జండాల చరిత్ర విపులముగా చెప్పి ప్రతిష్ఠించిరి. పై ఉత్సవములో రైతు నాయకులూ జాతీయ నాయకులూ చాలమంది వచ్చిరి రైతులు ఉత్సాహముతో సంఘ తీర్మానమును ఆమోదించి కాంగ్రెసుకే ఓటు చేయుటకు నిశ్చయించుకొనిరి.

"ఆ సంగతి ఇందాకనే చెప్పాను."

"ఒకవేళ వాడు తబ్బు ఎగవేస్తే—"

చంద్రముఖి భయపడలేదు. శాంతముగానూ చాలా సహజంగానూ "అలా జరిగినా ఆశ్చర్యంలేదు. అలాంటి అశాంతరం వస్తే మిమ్మల్ని యాచిద్దామనుకున్నాను." అన్నది.

దేవదాసు కొంచెం ఆలోచించి—"అలాగే తీసుకో. ఇక నువ్వె క్కడికన్నా వెళ్ళే ప్రయత్నాలు చెయ్యి." అన్నాడు.

"రేపే వెళ్తాను. గాజులు అమ్మి, ఒక మాటు షరాబును కలుసు కోవాలి."

దేవదాసు జేబులోనుంచి వంద రూపాయల కాగితం తీసి దిండు క్రింద పెట్టి—"గాజులు అమ్మబోకు. షరాబును మాత్రం కలుసుకో. అయితే ఎక్కడికి వెళ్తావు? ఏదన్నా తీర్థానికా?" అన్నాడు.

"కాదు దేవదాస్? తీర్థాలమీద నాకు నమ్మకంలేదు: కలకత్తాకు ఎక్కువ దూరంకాదా పోను: దగ్గరలో ఏదన్నా పల్లెటూరిలో ఉంటాను."

"ఎవరింట్లోనన్నా దాసి పని చేస్తావా?"

చంద్రముఖి కళ్లల్లో నీరు తిరిగింది. కళ్లు తుడుచుకుని—"నా కిష్టం లేదు. స్వతంత్రంగా ఉంటాను. ఎందుకు శ్రమపడ బోతాను? శరీర కష్టం నే నెప్పుడూ చేయలేదు — ఇప్పుడూ చేయలేను. ఎక్కువ పీకులాడితే ఈ పుల్లలు కాస్త రాలి పోతవి." అన్నది.

దేవదాసు విషణ్ణ ముఖంతో మందహాసం చేశాడు.

"పట్నానికి దగ్గరగా ఉంటే ప్రలోభాలు ఎక్కువవుతవిగా? మనస్సును నమ్మరాదమ్మ?" అన్నాడు.

ఈ మాటు చంద్రముఖి ముఖం వికసించింది. నవ్వుతూ—"ఆ మాట నిజమే. మానవుని మనస్సును విశ్వసించరాదదు. కాని నేనిక అలాంటి ఎరలకు చిక్కకోను. స్త్రీలకు లోభనాలు ఎక్కువని నేనూ ఒప్పుకుంటాను: కాని అవన్నీ నేను స్వేచ్ఛగా వదులుకున్నప్పుడు నా కింకా భయమేముంది? హఠాత్తుగా ఏదన్నా ఉద్రేకంలో వదులుకున్నట్ల యితే, నేను జాగ్రత్తపడాల్సి ఉండేది. ఇన్నాళ్ల నుంచీ నేను ఒక్కనాడు కూడా పశ్చాత్తాప పడలేదు: సుఖంగా ఉన్నాను." అన్నది.

దేవదాసు నమ్మనట్టుగా తల తిప్పుతూ—"స్త్రీల మనస్సు చాలా చంచలం—నమ్మరానిదికాదు." అన్నాడు.

ఈ మాటు చంద్రముఖి బాగా దగ్గరికి వచ్చి కూర్చుని, అతని చేతులు రెండూ పట్టుకుని—"దేవదాస్!" అన్నది.

దేవదాసు ఆమె ముఖంవంక చూశాడు. కాని ఈ మాటు— "నన్ను ముట్టుకోవద్ద"ని అనలేక పోయాడు.

చంద్రముఖి స్నేహ విస్ఫారిత నేత్రాలతో అతని వంక చూస్తూ, చేతులు రెండూ దగ్గరికి లాక్కుని, కంపిత స్వరంతో అన్నది:

"ఇదే ఆఖరి రోజు. ఇవ్వాళ నన్ను కోప్పడకండి: ఒక్క మాట మిమ్మల్ని అడగాలని నాకు చాలా కుతూహలంగా ఉన్నది"—అని ఒక్క క్షణం రెప్ప వాల్చకుండా దేవదాసు ముఖంవంక చూసి—"పార్వతి మిమ్మల్ని మోసం చేసిందా?" అన్నది.

"నీ కెందుకా సంగతి?" అని దేవదాసు కనుబొమ్మలు చిట్లించాడు.

చంద్రముఖి తొణకలేదు. శాంత దృఢ స్వరంతో అన్నది:

"నా కవసరం ఉన్నది. నేను నిజం చెప్తున్నాను—మీరు కష్ట పడుతూ ఉంటే నాకు ఎలానో ఉంటుంది. ఇంతేగాక, మీ సంగతులు నాకు చాలా తెలుసుననుకుంటాను. కైపులో ఉండగా మీరు అనేక సంగతులు వెల్లడించేవారు. కాని వాటిని బట్టిచూస్తే, పార్వతి మిమ్మల్ని మోసగించినట్టు నాకేమీ నమ్మకం కలుగలేదు. పైగా మిమ్మల్ని మీరే మోసపుచ్చుకున్నట్లు తోచేది. నేను మీ కంటె పెద్దదాన్ని. బోలెడు ప్రపంచం చూశాను. అప్పుడు నేను ఏమనుకునేదాన్నో ఎరుగుదురా? మీదే పొరపాటనుకునేదాన్ని. స్త్రీలు చంచల చిత్తలనీ, స్థిరత్వంలేనివారనీ ప్రఖ్యాతి. నిజానికి, వారంత అపకీర్తికి తగినవారు కారని నా ఉద్దేశము. కీర్తి తెచ్చినా అపకీర్తి తెచ్చినా మీరే. మీరు అనదలచిందేమిటో అనాయాసంగా అనేస్తారు. వారలా అనలేరు. తమ మనస్సులోని మాట వెల్లడించలేరు. అథవా వెల్లడించినా ఎవ్వరూ గ్రహించలేరు. ఎందుకంటే, అది చాలా అస్పష్టంగా ఉంటుంది—మీ నోళ్ళముందు అణగిపోతుంది. ఇక అపకీర్తి మాత్రం లోకులందరికీ వినిపిస్తుంది."

చంద్రముఖి కొంచెం ఆగి గొంతు సవరించుకుని చెప్ప నారంభించింది:

"ఈ జీవితంలో నేను ప్రేమ వ్యాపారం చాలాకాలం చేశాను. కాని ఒక్కమాటు మాత్రమే ప్రేమించాను. ఆ ప్రేమకు చాలా విలువకూడా ఉన్నది: ఎరుగుదురా? ప్రేమ వేరు: రూపమోహం వేరు. వీటిల్లో చాలా తికమక ఉంది. ముఖ్యంగా పురుషులే చాలా తికమకపడుతూ ఉంటారు. రూప-మోహం మీకంటే మాకు చాలా తక్కువ: మనిషిని చూడగానే మేము ఉన్మత్తులము కాము. మాదగ్గరికి వచ్చి మీరు ప్రేమను ఎన్నో రకాల హావభావాలతో వ్యక్తం చేస్తారు. మేమేమీ మాట్లాడము. మీ మనస్సును కష్టపెట్టటానికి మాకు సిగ్గూ, సంకోచమూ—దుఃఖమూ అడ్డు పడుతూ ఉంటుంది. మీ ముఖం మాకు అసహ్యంవేస్తున్నా, మిమ్మల్ని మేము ప్రేమించటం లేదని చెప్పలేము: కారణం సిగ్గు అడ్డుపడుతూ ఉంటుంది. ఇక ప్రణయాభినయం ఆరంభమౌతుంది. తర్వాత కొన్నాళ్ళకైనా అసలు సంగతి బయటపడక మానదు. అప్పుడు మీరు కోపంతో అస్థిరులై—"విశ్వాస ఘాతకి!" అంటారు. అందరూ అదే వింటారు. నమ్ముతారు కూడా. మేము అప్పటికీ మౌనంగానే ఉంటాము. మామనస్సు ఎంతో కష్టపడుతుంది. కాని అదెవరు చూస్తారు?

దేవదాసు మాట్లాడలేదు. చంద్రముఖి కాసేపు మాట్లాడకుండా అతని ముఖం వంక చూస్తూ ఉన్నది: తర్వాత మరల చెప్ప నారంభించినది.

"ఆ సమయాన మా మనస్సులో కొంచెం మమత కలిగినా కలగవచ్చు. స్త్రీలు దాన్నే ప్రేమ అనుకొంటారు: వారు శాంతంగానూ స్థిరంగానూ ఇంటి పనులు చేసుకుంటూ మీ కష్టాలకు అడుకొంటూ ఉంటే: ఓ, మీరు వాళ్లని ఎంత పొగుడుతారు: ఎంత ఆదర్శంగా చెప్పుకుంటారు: కాని ఆ సమయంలో వాళ్ళకు బహుశా ప్రేమంటే ఏమిటో కూడా తెలియదు. తర్వాత వారి హృదయం తీరని వేదనతో తపించి, ఏదన్నా అశుభ ముహూర్తాన ఇల్లు వదలిపెట్టితే అప్పుడు—"అని ఆమె దేవదాసు ముఖం వంక తీవ్రంగా చూసి— "అప్పుడు మీరు 'కళంకిని' అని చీత్కారం చేస్తారు. ఛీ, ఛీ—"

దేవదాసు చప్పున చంద్రముఖి నోరు మూసి— "అదేమిటి చంద్రముఖీ?" అన్నాడు.

చంద్రముఖి నెమ్మదిగా చేయి తీసివేసి— "భయపడకు దేవదాస్? నేను మీ పార్వతి సంగతి చెప్పటంలేదు" అని ఊరకున్నది.

దేవదాసు కాసేపు మాట్లాడకుండా ఊరకుని, అన్యమనస్కుని మాదిరిగా—"కాని కర్తవ్యం అనేది ఒకటున్నదిగా? ధర్మాధర్మాలు ఉన్నవిగా?" అన్నాడు.

"ఎందుకులేవు? అందుకనే దేవదాస్, నిజంగా ప్రేమించిన వారు అన్నీ సహించి ఉంటారు. అంతరంగంలో ప్రేమించినంత మాత్రంచేతనే ఎంత సుఖం, ఎంత తృప్తి కలుగుతుందో గ్రహించినవారు అనవసరంగా కుటుంబ కల్లోలము తీసుకురారు. ఆఁ, నేను ఏమి చెప్తున్నానూ?— పార్వతి మిమ్మల్ని ఎంత మాత్రం మోసపుచ్చలేదు. మిమ్మల్ని మీరే వంచించుకున్నారని నాకు గట్టినమ్మకం. కాని, ఈ సంగతి ఇప్పుడు మీరు గ్రహించలేరు దాని సమయం వచ్చినప్పుడు మాత్రం నేను నిజం చెప్పానని మీరు తప్పక అనుకుంటారు."

దేవదాసు కళ్లు నీటితో నిండిపోయినవి. ఇవ్వాళ అతనికి చంద్రముఖి మాటలే సత్యంగా తోచ నారంభించినవి. చంద్రముఖి కన్నీరు చూసింది. కాని తుడవ ప్రయత్నించలేదు. మనస్సులో అనుకోసాగింది:

"నేను అనేకసార్లు అనేక విధాలుగా మిమ్మల్ని చూశాను. మీ మనస్సు నేను ఎరుగుదును. సామాన్య పురుషులవలె మీరు మీ ప్రేమను వెల్లడించరని కూడా నాకు తెలుసును: ఇక రూపం సంగతి—రూపాన్ని ఎవరు ప్రేమించరు? కాని, కేవలం రూపం కోసం మీరు మీతేజాన్ని బలి ఇస్తారని నాకు నమ్మకం కలగటం లేదు. పార్వతి అందకత్తె కావచ్చును. కాని, మిమ్మల్ని ప్రేమించానని ఆమే ముందుగా మీకు తెలిపిందని నాకు తోస్తున్నది."

ఇలా అనుకొంటూ ఉండగా హఠాత్తుగా ఆమె నోటి నుంచి— "నన్నుబట్టే గ్రహించుకున్నాను. ఆమె మిమ్మల్ని ఎంతగా ప్రేమించిందో!" అని అస్పష్టంగా వెలువడింది.

దేవదాసు

శరత్ బాబు

విదభితం

దేవదాసు చప్పున లేచి కూర్చుని—"ఏమన్నావు?" అని అడిగాడు.

"ఏమీలేదు. ఆమె మీ లాగంటూచి భ్రమపడ లేదంటున్నాము. మీకు అందం ఉన్నదికాని దాన్ని చూసి ఎవరూ మోసపోరు. ఇక మీ ఈ తీవ్ర కటురూపం అందరికీ కనపడదు: కాని చూచినవారు మాత్రం దాని నుంచి దృష్టి మళ్ళించుకోలేరు" అని చంద్రముఖి నిట్టూర్చి—"మీలో ఎంత ఆకర్షణ ఉన్నదో మిమ్మల్ని ప్రేమించిన వారికే తెలుస్తుంది. ఈ స్వర్గాన్ని తనకై తాను వదలుకునే స్త్రీ ఈ ప్రపంచంలో ఉన్నదా?" అన్నది.

తర్వాత కొంచెంసేపు మౌనంగా అతని ముఖంవంక చూసి మరల చెప్పసాగింది:

"ఈ రూపం కళ్ళకు కనపడదు: దీని ఛాయ మాత్రం హృదయం మీద పడుతుంది."

దేవదాసు విహ్వల దృక్కులతో చంద్రముఖి వంక చూసి— "ఇవ్వాళ ఏమిటి నువ్విలా వాగుతున్నావు?" అని అడిగాడు.

చంద్రముఖి మందహాసం చేస్తూ— "దేవదాస్? తనని ప్రేమించని వాళ్లకు బలవంతంగా తన ప్రేమను వెల్లడించ బోవటం కంటే తెలివి తక్కువ పని ఈ ప్రపంచంలో మరొకటి ఉండదు: నేను నాకోసం మాట్లాడడం లేదు: పార్వతి తరఫున వకాల్తా తీసుకున్నాను" అన్నది.

దేవదాసు లేవటానికి ఉద్యుక్తుడై— "ఇక వెళ్తాను" అన్నాడు.

"ఇంకాకాసేపు కూర్చోండి. మిమ్మల్ని ఎప్పుడూ తెలివిలో ఉండగా నేను చూడలేదు—ఇలా ఎప్పుడూ చేతులు పట్టుకుని మాట్లాడలేదు. ఎంత తృప్తి!" అని కిలకిల నవ్వింది.

"చక్రపాణి"

అనువాదం

"నవ్వుతా వెందుకూ?" అన్నాడు దేవదాసు ఆశ్చర్యంతో.

"ఊరకనే—వెనకటి సంగతులు జ్ఞాపకం వచ్చాయి. పది సంవత్సరాల క్రిందట నేనూ ఒకర్ని ప్రేమించే ఇల్లు వదిలి వచ్చాను. ఎంత ప్రేమించాననుకున్నారు: అవసరమైతే ప్రాణాలు కూడా ఇవ్వగలను అనుకునేదాన్ని. ఆఖరికి చిన్న నగకోసం మేమిద్దరం పోట్లాడుకున్నాము. అది తుదా ఒకరి మొహం ఒకరు చూసుకోలేదు: అతను నన్ను ప్రేమించలేదు: ప్రేమిస్తే ఈ చిన్న నగ తెచ్చిపెట్టే వాడు కాడా అని మనస్సును తృప్తి పరచుకొన్నాను" చంద్రముఖి లోలోన నవ్వుకున్నది. తర్వాత శాంత గంభీర స్వరంతో చెప్ప నారంభించింది.

"నీ నగలు నాకసంకాను: మామూలు తలనొప్పి నయం చేసినందుకే ఈ ప్రాణం 'ఉస్, ఉస్' అనకుండా ఇవ్వవచ్చునని అప్పుడు నాకేమి తెలుసు: అప్పుడు నలదమయంతుల వ్యథ నాకు తెలియదు. జగ్గాయీ మాధాయీ కథ నేను నమ్మేదాన్ని కాను. సరే, కాని దేవదాస్? ఈ ప్రపంచంలో అంతా సంభవమే కాదూ?"

దేవదాసు జవాబివ్వలేక పోయాడు. నివ్వెరపోయిన వానివలె ఆమె వంక చూచి—"ఇక పోతాను" అన్నాడు.

"భయమేమిలేదు. ఇంకొంచెం సేపు కూర్చోండి. నేనిక మిమ్మల్ని మభ్యపెట్ట దలచలేదు—ఆ రోజులు గతించాయి. ఇప్పుడు, మీరు నన్నెంత అసహ్యించు కుంటున్నారో, నేను కూడా నన్నంత అసహ్యించు కుంటున్నాను. సరే, ఆసంగతి పోనివ్వండి. మీరు పెళ్లెందుకు చేసుకోకూడదు?"

ఇంతసేపటికి దేవదాసుకు ఊపిరి సలిపింది. నవ్వుతూ—"చేసుకోటం మంచిదేకాని నాకు ఇష్టంలేదు." అన్నాడు.

"ఇష్టం లేక పోయినా చేసుకోండి. పిల్లల మోహం చూస్తే కొంతవరకు శాంతి లభిస్తుంది. పైగాను నాకు కూడా దోవ దొరుకుతుంది. మీ ఇంట్లో దాసిగా ఉండి ఈ జీవిత శేషం సుఖంగా వెళ్ళ పుచ్చుతాను.

"ఇంతేం నిన్నప్పుడు తప్పక పిలుస్తాను!" అన్నాడు దేవదాసు నవ్వుతూ.

చంద్రముఖి అతని నవ్వును చూడనట్లుగా—"మిమ్మల్ని ఇంకో మాట అడగాలని ఉన్నది." అన్నది.

"ఏమిటీ?"

"ఇవ్వాళ మీరింతసేపు నాతో ఎందుకు మాట్లాడారు?"

"ఏం, తప్పా?"

"ఆసంగతి చెప్పలేను: కాని కొత్త. తప్పతాగి పడిపోనిది మీరు ఎప్పుడూ నా ముఖం చూసేవారుకాదు."

దేవదాసు ఆ మాటకు జవాబివ్వకుండా—"మా తండ్రిగారు చనిపోయినప్పటినుంచే మద్యం మానేశాను." అన్నాడు విచారంగా.

చంద్రముఖి చాలాసేపు కరుణా దృక్కులతో అతని వంకచూసి— "ఇక త్రాగరా?" అని అడిగింది.

"చెప్పలేను."

చంద్రముఖి అతని చేతులు ఇంకా కొంచెం దగ్గరకు లాక్కుని అశ్రువ్యాకుల స్వరంతో—"వీలుంటే వదిలిపెట్టండి. బంగారం లాంటి శరీరాన్ని పాడుచేసుకోకండి." అన్నది.

దేవదాసు చప్పున లేచి నిలబడి—"నేను వెళ్లుతున్నాను. నువ్వు ఎక్కడ ఉన్నదీ నాకు కబురు చెయ్యి. నీ కెప్పుడన్నా ఏదైనా అవసరమొస్తే నా దగ్గర సిగ్గుపడమాకు" అన్నాడు.

చంద్రముఖి నమస్కారంచేసి పాదధూళి తీసుకుని అన్నది:

—"నన్ను సుఖపడమని ఆశీర్వదించండి: ఇంకో యాచన దేవుడు లాకుండా చెయ్యాలి—ఎప్పుడన్నా దాసీ అవసరముంటే పిలిపించండి."

"అలాగే"నని దేవదాసు వెళ్ళి పోయాడు.

చంద్రముఖి చేతులు జోడించి రోదన స్వరంతో—"ఇంకో మారు వారు కనపడేటట్టు చేయి భగవంతుడా!"అని దేవుని ప్రార్థించింది.

౧౪

దాదాపు రెండేళ్లు గడచినవి. మహేంద్రుని వివాహం చేసి పార్వతి చాలా వరకు నిశ్చింతురాలయింది. జలదబాల బుద్ధిమతి. పని పాటల్లో నిపుణ. పార్వతికి బదులు ఇంటి పనులు ఆమే చూస్తూ ఉండేది. పార్వతి ఇప్పుడు మనస్సును ఇంకోవైపుకు మరల్చింది. వివాహమై చాలా కాలమయినా ఇంకా ఆమె సంతాన ముఖం చూడలేదు. తనకు సంతు లేక పోవటంచేత ఎవరి పిల్లలన్నా చాలా ఆపేక్ష చూపించేది. పేద సాదల మాట అలా ఉంచండి; కాస్త నోటికి చేతికి ఉన్నవారి సంతాన బాధ్యత కూడా తానే వహించేది. ఇంతేకాక దేవాలయంలో పూజలూ సాధు సన్యాసులకు సేవలూ, కుంటి-గుడ్డివారికి పరిచర్యలూ చేసి ఆమె కాలం గడుపుతూ ఉండేది. భర్తతో చెప్పి ఇంకో సత్రంకూడా కట్టించింది. అందులో అనాథులూ అసహాయులూ ఇష్టం వచ్చినంత కాలం ఉండవచ్చు. జమీందారుగారే వారి తిండీ-తిప్పలూ చూస్తూ ఉంటారు. పార్వతి చాటుగా ఇంకో పని కూడా చేస్తూ ఉంటుంది: భర్తకుకూడా ఈ సంగతి తెలియనివ్వదు—బ్రతికి చెడ్డవారికి గుప్తంగా ధన సహాయం చేస్తూ ఉంటుంది: ఈ డబ్బు ఆమె సొంతది-భర్త ప్రతి నెలా తన ఖర్చుకు ఇచ్చేదంతా ఇలానే ఖర్చు పెట్టుతూ ఉంటుంది. ఎంత చాటుగా ఖర్చు పెట్టినా కచేరీ గుమస్తాలకూ, మేనేజరుకూ తెలియకుండా ఉండదు. ఇప్పుడు పూర్వం కన్నా ఖర్చు చాలా ఎక్కువైందని వారిలో వారు తర్కించుకుంటూ ఉంటే దాసీల చెవిని పడేది. ఇక వారి దగ్గరనుంచి జలదబాల దగ్గరికి చేరటం ఎంత సేపు పట్టుతుంది?

ఒకనాటి రాత్రి ఆమె—"ఈ యింటితో మీకేమీ సంబంధం లేదా?" అని భర్తను అడిగింది.

"ఎందుకో చెప్పు!"

"దాన దాసీలదాక పోయినా మీకు కనపడటంలేదు. మామగారికి ఖర్మంటే చాలా ప్రాణం—వారేమీ అనరు. మీరైనా చెప్పటం మంచిది."

మహేంద్రునికి ఏమీ అర్థం కాకపోయినా ఉత్సుకతతో "ఏమిటి సంగతి?" అని అడిగాడు.

జలదబాల గంభీరంగా భర్తకు సలహా నివ్వ నారంభించింది.

"మీ పిన్నికి పిల్లా జల్లా లేరు. ఆమెకు సంసారంమీద ఎందుకు ఆపేక్ష ఉంటుంది? అందుకనే పాడుచేస్తున్నది. మీరు చూడటం లేదా?"

"ఏం చేస్తున్నది?" అన్నాడు మహేంద్రుడు కనుబొమలు చిట్లించి.

'కాస్త కళ్లు తెరిస్తే మీకే కనపడేది. ఇప్పుడు పూర్వంకంటె కుటుంబఖర్చు రెట్టింపవుతూ ఉంది. అతిథి అభ్యాగతులకూ, సదా వ్రతాలకూ, దానధర్మాలకూ తెంపులేదు. సరే, ఆమె పరం ఆమె చూసుకుంటూ ఉన్నది. ఇక మన ఇహం? మనకిక పిల్లలు పుట్టరా? అప్పుడు వాళ్ళేమి తింటారు?'

మహేంద్రుడు పక్కమీదనుంచి లేచి కూర్చున్నాడు.

'నువ్వు ఎవ్వరి సంగతి చెప్పేది? అమ్మ సంగతేనా?' అన్నాడు.

'నా రాత ఇలా తగలడింది! అన్నీ విప్పి చెప్పాల్సిన ఖర్మం నాకు పట్టింది.'

'నువ్వు అమ్మమీద ఫిర్యాదు చేస్తున్నావా?'

'నేను ఫిర్యాదూ చేయటంలేదు, చాడీలు చెప్పటంలేదు. ఆ అవసరంకూడా లేదునాకు. ఆఖరికి నా మీద నేరం వేస్తారని జరుగుతున్నదేమిటో చెప్పాను!' అన్నది జలద విసురుగా.

మహేంద్రుడు మాట్లాడకుండా కాసేపు ఆలోచించి 'మీ కన్నవారి ఇంటిలో రోజూ కుండ పొయ్యి ఎక్కదు. నీకు జమీందారుగారి ఇంటి ఖర్చు లేమి తెలుస్తవి?' అన్నాడు.

ఈ మాటకు జలద మండి పోయింది—'మీ అమ్మ కన్నారు ఎన్ని సత్రాలు కట్టించారో చెప్పండి?' అని అడిగింది.

మహేంద్రుడిక తర్కించలేదు. ఉదయాన లేవగానే పార్వతి దగ్గరికి వెళ్ళి—"నాకు మంచి పెళ్ళే చేశావమ్మా! నేనిక దీనితో వేగలేను, కలకత్తా వెళ్ళుతున్నాను" అన్నాడు.

"ఎందుకు నాయనా?" అన్నది పార్వతి విస్తుపోయి.

"నిన్ను తూలనాడింది. నేను దాన్ని వదలివేశాను"

కొన్నాళ్లనుంచి పార్వతి కోడలి ఆచరణ చూస్తూనే వస్తున్నది. కాని తన కేమీ తెలియనట్టుగా, నవ్వుతూ— "కాదు, నాయనా! అమ్మాయి చాలా మంచిది;" అని తర్వాత జలదబాలను చాటుకు పిలిచి— "మీరి మన్నా పోట్లాడుకున్నారా అమ్మాయీ!" అని అడిగింది.

ఉదయానే భర్త కలకత్తా పోవటానికి ప్రయాణ సన్నాహాలు చేయటం చూసి జలదబాల భయపడింది; పశ్చాత్తాపము చెందింది. అత్త ప్రశ్న వినగానే ఏడుస్తూ—"తప్పు నాదే అత్తయ్యా! దాసీల మాటలు విని బుద్ధి గడ్డి కరిచింది" అన్నది.

తర్వాత వివరాలు పార్వతి విని సిగ్గుపడింది. కోడలి కళ్లు తుడుస్తూ "నువ్వు చెప్పేదే నిజం అమ్మాయీ! నాకు సంసారం పొదుపుగా ఉంచాలని తెలియదు. నేను అంత దూరం ఆలోచించలేదు కూడా" అన్నది.

పిమ్మట మహేంద్రుని పిలిచి—"తప్పు లేనిది ఎవ్వరినీ శిక్షించకు నాయనా! నువ్వు భర్తవు—నీమేలు కంటే భార్యకు కావలసింది ఏముంది? అమ్మాయి నీ లక్ష్మి" అన్నది.

ఆరోజు నుంచి పార్వతి చెయ్యి వెనకాడింది. సత్రంలో వెనకటి మాదిరిగా సేవలు జరగటంలేదు. అనేకమంది వికలాంగులూ, అనాథులూ తిరిగి పోసాగారు. ఈ సంగతి భర్తకు తెలిసి పార్వతిని పిలిచి—"ఏమి అమ్మీ! అన్నపూర్ణ భండారం ఖాళీ అయిందా ఏమిటి?" అని అడిగాడు.

"ఊరక ఇచ్చుకుంటూ పోతే కుబేరం ఎన్నాళ్ళు గడుస్తుంది? కొన్నాళ్ళు కూడబెట్టాలిగా, ఇప్పుడు ఖర్చెంత పెరిగిందో మీకు తెలుసా? ఇం...టం లేదా?" అన్నది పార్వతి నవ్వుతూ.

"నేనింకా ఎన్నాళ్లు బ్రతుకుతాను? ఉన్న నాలుగు రోజులూ దానధర్మాలు ...ద్యాలుచేసి పరలోకం వంక చూడటం మంచిది."

పార్వతి నవ్వుతూ— "ఇది చాలా స్వార్థపరుల పాటండీ! మీ సంగతే మీరు చూచుకుంటే ఇక పిల్లలేమైపోతారు? కొంత కాలం ఊరుకోండి; తర్వాత మళ్ళీ మొదలు పెట్టవచ్చును. మానవుల కార్యాలకు అంతి మెప్పుడూ ఉండదు." అన్నది.

చౌదరిగారు ఇక విధిలేక ఊరుకున్నారు.

పార్వతికి ఇప్పుడుచేసే పనులేవీ లేవు. అందుకని ఆలోచనలు ఎక్కువైనాయి. ఈ ఆలోచనలలో కూడా రకాలున్నవి. ఆశ ఉన్నవాళ్లు ఒక రకంగా ఆలోచిస్తారు; ఆశ ఉడిగిన వాళ్ళు ఇంకో రకంగా ఆలోచిస్తారు. మొదటి రకం ఆలోచనలో జీవం ఉంటుంది. సుఖం ఉంటుంది. దుఃఖం ఉంటుంది, తృప్తి ఉంటుంది. ఉత్కంఠ ఉంటుంది. అందువల్ల అవి మనుష్యుని శ్రాంతుని చేస్తవి. రెండవ రకపు ఆలోచనలు [illegible] విఘ్నము. వాని ఉత్సాహములకు సుఖంలేదు. దుఃఖంలేదు. ఉత్కంఠ లేదు. కాని తృప్తి ఉంటుంది. తింటినుంచి వీల్లా కాలేదు. గంభీరత్వమూ ఉంటుంది. వాని పరిపూర్తి వ్యాపించేవరకు ఉంటుంది. ఆ ఆలోచన వెలి ముఖ్యంగా ఉటుపడితే ఆడు కొట్టుకు పోతుంది. గాలి తగలనిచోట విలువ ఉంటుంది; తగిలేచోట మండి ఎప్పటికి పోతుంది. తన్మయావస్థలో ఉన్న మనుష్యుని ఉద్వేగములేని ఆలోచనలో ఒక విచిత్రమైన చపలం పొందుతుంది. ఇప్పుడు పార్వతి స్థితి సరిగ్గా ఇలానే ఉన్నది. పూజవద్ద కూర్చున్నప్పుడు ప్రీతియూ, ఆశా, ఉద్దేశమూ లేని ఆమె మనస్సు చిన్నప్పుడు 'తాళ్ సోనాపురం'లో ఉండే వెదురుగుమ్మలా, మామిడితోపా, చెరువూ, నది ఒడ్డూ మొదలగు చోట్ల తిరిగి వచ్చేది. ఒక్కొక్కప్పుడు వాటిలో ఎందులోనైనా చిక్కుపడేది. అప్పుడు పార్వతీకూడా వెతికి బయటి తీసుకురావలసి వచ్చేది. పూర్వం ఆమె పెనవిప్పినకు నవ్వు వచ్చేది: ఇప్పుడు ఒక అశ్రుబిందువు చప్పున పంచపాత్ర పీటలో పడి కలిసి పోయి ఉంది. అయినా కాలం గడచిపోతూనే ఉన్నది: పని పాటలు చేస్తూ, ఇంటి పెత్తనం చూస్తూ, సేవా శుశ్రూషలు చేసి గడచింది. అన్నీ పదిరెట్లు సన్నయోగినివలె ఉన్నా గడుస్తున్నది. కొంతమంది లక్ష్మి అన్నపూర్ణ అనేవారు: మరి కొందరు అన్యమనస్క, ఉదాసీన అనేవారు. కాని చిన్న ఉదయంనుంచి ఆమెలో ఇంకో మార్పు కనపడుతూ ఉంది. కొంచెం తీవ్రంగానూ, కఠోరంగానూ కనపడుతూ ఉంది—పూర్తిగా పాటుగా ఉండే గంగలో ఎక్కడనుంచో పోటు వచ్చింది. దీనికి కారణం ఇంట్లోవాళ్ళ కెవ్వరికీ తెలియదు. నాకు మాత్రం తెలుసును: మనోరమ చిన్న వాళ్ళ ఊరినుంచి ఉత్తరం వ్రాసింది:—

"పార్వతీ! మనం చాలా కాలంనుంచి ఒకరికొకరం వ్రాసుకోలేదు. ఈ తప్పు ఉభయులమీద ఉంది. ఇది పరిష్కారం చేసుకోవటం మంచి దని నా అభిప్రాయం. ఇద్దరమూ తప్పు ఒప్పుకుని అభిమానాన్ని చంపుకోవటం ఉత్తమం: పెద్దదాన్ని కాబట్టి ముందుగానే నే క్షమాపణ కోరుతున్నాను. వెంటనే జవాబిస్తావనికూడా అనిస్తున్నాను.

"నేను ఇక్కడికి వచ్చి ఒక మాసం కావచ్చింది. మనం కాపురం చేసే స్త్రీలం కాబట్టి దేహారోగ్యాన్ని గురించి అంత శ్రద్ధ తీసుకోము. లక్ష్య పెట్టము. వచ్చిపోతే చద విరగడ చేసుకున్నదంటాము: బ్రతికుంటే బాగానే ఉన్నా మంటాము. నేను ఆ లెక్కని బాగానే ఉన్నాను. ఇక నా గొడవ అయింది. ఇది లోకాభి రామాయణం. విశేషాలు ఎక్కువలేవు. అయినా ఒక సంగతి నీకు వ్రాయాలని నాకు చాలా కుతూహలంగా ఉన్నది. వ్రాయాలా వద్దా అని చిన్నటినుంచి ఆలోచిస్తున్నాను. వ్రాస్తే నీకు దుఃఖం కలుగుతుంది: వ్రాయక పోతే నా ప్రాణం మీదకు వస్తుంది— పాతీమని మాదిరి అయింది నా స్థితి: దేవదాసు సంగతి వింటే నీకు ఎప్పటి దుఃఖం గుర్తుకుంది: ఇక నీ దుఃఖంచూసి విలపించకుండా ఉండలేను. దేవుడు కాపాడాడు: లేకపోతే, అతని చేతిలో పడివట్లయితే ఏ వంటి అభిమానిని విషమైనా తినేది. లేక ఏ నుయ్యో గొయ్యో చూచుకునేది: ఇవ్వాళ కాకపోతే ఇంకా కొద్దాళ్ళకైనా అతని సంగతి నీకు తెలుస్తుంది. లోకాన్ని ఎలా మూయగలం?

"దేవదాసు ఇక్కడికి వచ్చి ఒక వారం రోజులయినది. అతను కలకత్తాలో ఉంటున్నాడట. తల్లి కాశీలో ఉంటుందట. నీకు తెలుసునుగా: అన్నతో గిల్లి కజ్జా పెట్టుకుని డబ్బు గుంజుకు పోవటానికి మాత్రం మధ్య మధ్య ఇలా వస్తూ ఉంటాడని నాకు తెలిసింది. డబ్బు చిక్కిందాకా ఉండి చేతిలో పడగానే వెళ్ళి పోతాడట. అతని తండ్రి చనిపోయి రెండు మూడు సంవత్సరాలుకూడా కాలేదు. నీకు, వింటే ఆశ్చర్యం కలగవచ్చు. ఈ మధ్యలో అతను సగం ఆస్తికిపైగా అర్పు పెట్టాడట. ద్విజదాసు చాలా పెద్దగారు. పెద్దలు సంపాదించిన ఆస్తిని చెయ్యి దాటనివ్వలేదు. లేకపోతే లోకం ఎప్పుడో కాజేసి కూర్చునేవారు. తాగుడికి, వేశ్యలకి తగిలేచోట్ల ఏమీ కాపాడగలరు? ఒక్క యముడు తప్ప: బహుశా అది కూడా దగ్గరకు వచ్చిందనుకుంటాను. గుడ్డిలో మెల్ల ఏమంటే అతను పెళ్ళి చేసుకోక పోవటమే!

"అమ్మో! అతన్ని చూస్తే ఏడుపొస్తుంది: ఎప్పటి శరీరం నల్లబడింది. ఆ చక్కదనం పోయింది: సిరి పోయింది—గుర్తు పట్టలేము. జుట్టు ఎప్పుడూ దువ్వినట్టు ఉండదు. గాడిద ఎగురుతూ ఉంటుంది. కళ్లు పీక్కు పోయినవి. ముక్కు కొంచెం మాదిరిగా లేచింది. ఇంత రోతగా ఉన్నాడని ఏమి చెప్పేది: చూస్తే అసహ్యం పుట్టుతుంది. భయంకూడా కలుగుతుంది: పగలంతా నది ఒడ్డునే తుపాకి తీసుకుని పిట్టలు కొడుతూ ఉంటాడు. మరీ ఎండకు అగలేకపోతే, ఆ వంతెన దగ్గర ఉన్న రేగు చెట్టుక్రింద తల వంచుకుని కూర్చుంటాడు. సాయంకాలం ఇంటికి వచ్చి మద్యం త్రాగుతాడు. ఇక రాత్రి నిద్రపోతాడో గస్తీ తిరుగుతాడో దేవుడికే తెలియాలి!

"అనాళ సాయంకాలం నేను నీళ్ళు తేవటానికి నదికి పోయాను. దేవదాసు తుపాకి చేత పట్టుకొని నది కట్టనే నడచి వస్తున్నాడు. నన్ను చూచి గుర్తించి నా దగ్గరికి వచ్చి నిలబడ్డాడు. నేను భయంతో వణికిపోయాను: రేవు దగ్గర ఒక్క పురుగు కూడా లేదు. నా ప్రాణాలు పైకే పోయినవే దేవుడు కాపాడాడు. తాగుబోతు చేష్ట లేమీ చేయలేదు. చాల పెద్దమనిషి తరహాగా—'మనో, బాగా ఉన్నావా, చెల్లీ' అన్నాడు శాంతంగా.

"నే నేమి చేస్తాను: భయంతో— 'ఊఁ' అన్నాను తల తిప్పి. అప్పు డతను నిట్టూర్చి—'సుఖంగా ఉండు చెల్లీ! మిమ్మల్ని చూస్తే నాకు చాలా ఆనందంగా ఉంటుంది.' అని నెమ్మదిగా వెళ్ళిపోయాడు. నేను వణుకుతూ లేస్తూ ఇంటికి పరిగెత్తాను. అమ్మయ్యో! నా అదృష్టం బాగా ఉండింది—చెయ్యో గియ్యో పట్టుకొని లాగ లేదు: సరే. పోనీయి ఆ సంగతి ఆ భ్రష్టుని సంగతులు వ్రాయాలంటే ఒక గ్రంథం అవుతుంది.

"పాపం, నిన్ను చాల కష్టపెట్టాను కాబోలు: నీకు ఇప్పటికైనా అతన్ని మరచిపోలేకపోతే, నీకు దుఃఖం ఎలాగూ తప్పదు. దీనికి మరో ఉపాయ మేమున్నది: అతివిషయంలో నాపిల్ల ఏమైనా జరిగి ఎంతో ప్రేమ కోరే మనోదివీని క్షమించు. నీతోటి గుణవంతురాలి కిది ఒక గొప్పకాదు."

విన్నవే ఈ ఉత్తరం వచ్చింది. ఇవ్వాళ మహేంద్రుని పిలిచి— "రేపు పల్లకీలూ మనుష్యులు ఇద్దరు పోయేలాగా కావాలి. నేనిప్పుడే తాల్ సోనాపురం పోతాను." అన్నది.

మహేంద్రునికి ఆశ్చర్యం వేసింది. "అలాగే ఏర్పాటు చేయిస్తాను. కాని రేపు పల్లకీలు ఎందుకమ్మా?" అని అడిగాడు.

"నీవు కూడా వెంట రావాలి నాయనా. దోవలో నేను చచ్చిపోతే తల కొరివి పెట్టటానికి కొడుకు ఉండాలిగా."

మహేంద్రు డిక మాట్లాడలేదు. పల్లకీలు రాగానే ఇద్దరూ బయలు దేరారు.

చౌదరి గారికి ఈ సంగతి తెలియగానే వ్యాకులపడి దాస దాసీలను పిలిచి అడిగారు. కాని వాళ్లెవరూ కారణం చెప్పలేక పోయారు. చివ్వు నాయన బుద్ధి నంతా వినియోగించి ఇంకా కొంతమంది సిపాయీలనూ దాసీలనూ పంపించాడు.

'దోవలో కనపడితే పల్లకీలు తిప్పించుకు రమ్మంటారా బాబూ!' అని ఒక సిపాయి అడిగాడు.

నాను కొంచెం ఆలోచించి— 'అక్కర్లేదు. మీరు కూడా వెంటనే పోయి ప్రమాదా లేవీ రాకుండా చూడండి.' అన్నారు.

ఆనాడు పొద్దు కుంకేవరకు పల్లకీలు రెండూ తాల్ సోనాపురం చేరినవి. కాని దేవదాసు ఊళ్ళో లేడు. మధ్యాహ్నమే కలకత్తా వెళ్లిపోయాడట.

పార్వతి తల బాదుకుని—'నా దురదృష్టం' అనుకున్నది. తర్వాత మనోరమను కలుసుకున్నది.

"ఏం పారూ దేవదాసును చూడటానికి వచ్చావా?" అన్నది మనోరమ.

'కాదు, వెంట తీసుకుపోవటానికి వచ్చాను. ఇక్కడ అతనికి 'నా' అనే వాళ్లెవరూ లేరు.'

మనోరమ దిగ్భ్రమ చెందింది.

"ఏమిటే నువ్వు వాగేది: సిగ్గన్నా వేయటంలేదూ?"

"సిగ్గెందుకు: ఎవరి వస్తువు వాళ్లు తీసుకువెళ్ళటానికికూడా సిగ్గేనా?"

"ఛీ,ఛీ. అలా అనకు: కొత్త చుట్టరికం అన్నా లేదు. అలాంటి మాటలు నోట రానీయకు."

పార్వతి మ్లానంగా నవ్వి—"మనోరమా! నాకు జ్ఞానం తెలిసినప్పటినుంచి మనస్సులో నాటుకుపోయిన సంగతి. ఎప్పుడన్నా బయట పడుతూ ఉంటుంది. నువ్వు నా అక్కవు. అందుకనే ఈ మాట విన గలిగావు."

మర్నాటి ఉదయం పార్వతి తల్లిదండ్రులకు నమస్కారంచేసి, మళ్ళీ పల్లకీ ఎక్కింది.

కాశీపట్టణ యదార్థగాథ

కొమ్మారెడ్డి సత్యనారాయణమూర్తి

ఆంధ్ర రాష్ట్ర రైతు సంఘాధ్యక్షులు.

గత నెల 27 వ తేదీని నేను, ఆచార్య రంగా, పశ్చిమగోదావరి జిల్లా రైతు సంఘ కార్యదర్శి పేటేటి వెంకటరత్నం, నర్సాపురం తాలూకా కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు వు. రామం, ఆం॥ కా॥ సో॥ పార్టీ సహాయ కార్యదర్శి బొమ్మలగడ్డ రామలింగయ్యతో కలసి అచటి పరిస్థితులు విచారించుటకు వెడలితిని. సభకు పంచలకొలది రైతులు హాజరైరి. కాశీపట్నం పరిసర గ్రామాదులనుండి పెక్కుమంది రైతులు, రైతు ప్రముఖులు హాజరైరి. ఆ రాత్రి నా అధ్యక్షతను జరిగిన బహిరంగ సభలో ఆచార్య రంగా గారు కోరగా పలువురు కాశీపట్నం రైతులున్ను, ఆ రైతుల స్థితి గతులు నెరింగిన యితర పరిసర గ్రామ రైతులున్ను, ప్రముఖులును సభలో నిలబడి వారి స్థితి, నేమ జమీందారు, వారి తాబేదార్లు, వారికి సహాయభూతులుగ నున్న పోలీసు ఉద్యోగీయులు వారి మెద జరుపుచున్న నిర్బంధములు అక్రమ దుష్ట ప్రచారములను గురించి స్టేటుమెంట్లు నొసంగిరి. అమాయకులును, నిరుపేద రైతులును అగువారు నిర్భయముగా బంధానుభవపూర్తియైన ఆవేదనతో వెల్లడించిన విషయములు సత్యదూరములని అనుకొనజాలను. ఈ విషయంలో కోర్టులలో గల రికార్డులను పరీక్షించినను, ఇంతకు పూర్వము జరిగిన రైతుల పోరాట చరిత్రను పరిశీలించి నిష్పక్షపాతముగ విచారణ జరిపినను, రైతు లెట్లు జమీందారు వల్ల మోసగింపబడినదియు, స్పష్ట మగుటయే గాక, మహాత్మా గాంధీగారు ఈ సమస్యను దృష్టియందుంచుకొని యిచ్చిన స్టేటుమెంటు, వా రా విధముగ స్టేటుమెంటు నిచ్చుటకు కారణభూతమైన డాక్టరు పట్టాభిగారి స్టేటుమెంటు సమగ్ర విచారణ ఫలితము గాదని నేను అభిప్రాయపడుచున్నాను. గాంధీగా రిచ్చిన స్టేటుమెంటులో "నేను భూమిపై పని చేయు వానికే భూమి హక్కు ఉండాలను సోషలిస్టు సిద్ధాంతము అంగీకరింతును గాని, ఆంధ్ర సోషలిస్టులు నే డవలంబించుచున్న విధానమును నేను అంగీకరించజాలననియు, వారు దౌర్జన్యము పురిగొల్పుచున్నారనియు, కాంగ్రెసుకమిటీ వారు చర్య తీసుకోవాలనియు, లేనిచో రాజాజీ గవర్నమెంటు చర్య తీసుకొను ననియు" ప్రకటించినారు;

ఈ స్టేటుమెంటువలన ఆంధ్ర సోషలిస్టు ప్రేరితులై రైతులు తమ హక్కులేనిభూమిని దౌర్జన్యముగ జమీందారు దగ్గరనుండి లాక్కొనుచున్నటుల గాంధీగారభిప్రాయమైనటుల స్పష్టపడుచున్నది. ఇందలి సత్యాసత్యములను గూర్చి పరిశీలింతము. కాశీపట్నం భూమి ప్రస్తుత జమీందారు యెటుల సంక్రమింప చేసుకున్నదితా నా ఆస్తికి ధర్మకర్తృత్వము యెటుల పొందగలిగినది సదరు భూమిపై రైతుల కెట్టి సంబంధ మున్నది గమనింతము. ఈ ఆస్తి 1777 సం॥లో కలిదిండి తిరుపతిరాజు గారు సత్రం నిమిత్తం దానం చేసిరి. 1813 సం॥లో బ్రిటిష్ గవర్నమెంటు ధర్మసత్ర పోషణకై ఖాయము చేసిరి. 1197 వ ఫసలీలో ధర్మ అగ్రహారముగా రిజిష్టరు చేయబడెను. 1246 వ ఫసలీలో ప్రభుత్వంవారు జమీందారుగారి పేర సదరు ఆస్తిని సుమారు 1000 రూపాయలు ఖరీదు కట్టి జమీందారుగారి పేర సత్రం పోషణార్థం క్రయం చేసిరి. ఈ దాన ధర్మ ఆస్తిని "అత్తసొమ్ము అల్లుడు దానం చేసినట్లు" 1923 లో శ్రీ బారిష్టరు అద్దేపల్లి వెంకట్రామన్ గారికి ప్రాజెక్టు నిర్మింప చేసుకొని రస్తు కట్టి సాగు చేసుకొనే నిమిత్తం దాదాపు 2500 యకరాల భూమిని ఇజారాకు యిచ్చిరి. ఇజారాదారు, జమీందారు ప్రాజెక్టు నిర్మాణ ప్రయత్నములకు పూనుకొనిరి. కాని అప్పటి గవర్నమెంటు అధికారులు ప్రాజెక్టు నిర్మాణమును ఏ యిద్దరి వ్యక్తుల లాభం కొరకు చేయుటగాని సదరు భూమిపై పన్ను పన్ను వసూలు కొరకు యిద్దరి వ్యక్తుల బాధ్యతపై ఆధారపడిగాని కూడదని అభిప్రాయపడి ప్రాజెక్టు నిర్మాణమునకు అభ్యంతరము కల్పించిరి. అప్పుడు అనాదినుండి ఆ పద్రభూములనే తమ పాలి గోవుగా పూజించుచు మళ్ళు కట్టుకొని చేపలు పట్టుకొనుచు జీవించుచున్న అమాయక బీద రైతులను జమీందారు గారు, యిజారాదారు కలసి యెటుల మోసగించినది నీ క్రింది విషయముల వలన తెలియ గలదు.

అప్పట్లో రైతులకు జీవన భృతి కల్గునని ఆశ కల్పించి భూమిని తమ కొనగెదమని ఆశపెట్టి ప్రాజెక్టు నిర్మాణావశ్యకతనుకోరుచు రైతులతో పిటీషను పెట్టించినారు. మరియు వారుభయులు కలిసి 1928 సం॥లో లేబరు కమీషనరు గారికి జిల్లా కలెక్టరు ద్వారా సదరు 4000 యకరముల భూమిలో 1/5 భాగం అనగా 800 యకరముల భూమిని డిప్రెస్డు క్లాసునకు ఖరీదు లేకుండ అనుభవించుటకు యిచ్చెదమని అంగీకరించుచు ప్రాజెక్టు గ్రాంటు చేయవలసినదికా పిటీషను పెట్టి యుండిరి. అందు యిజారాదారు వాటాకు రాబడిన భూమిలో 500 యకరములు రైతులకు ప్రత్యేకింపబడినటుల తెల్పుకొని యున్నారు. ఈ పిటీషను భావమేమి? అటు పిమ్మట జరిగిన దేమి?

రైతులను మభ్యపెట్టి ప్రాజెక్టు విధానమును పూర్తి గావించుకొని రైతులకు యిచ్చెదమని వాగ్దానం చేసిన భూమిని వారికి యివ్వకపోవటమే గాక వారిని భూమినుండి వెళ్ళగొట్టచూచుట జమీందారును రైతులు మోసగించిరో, లేక అనాదినుండి అనుభవించుచున్న రైతులే జమీందారు భూమిని నూతనముగా ఆక్రమింప చూచుచున్నారో పాఠకులే గమనింతురు గాక.

అప్పటి ప్రభుత్వ ఒత్తిడిచే జమీందారు, యిజారాదారు అనాథ రైతుల వాగ్దానం చేయబడిన భూమిని రైతుల కిప్పించుట ప్రజలు బాధ్యయుత ప్రభుత్వమనందగు కాంగ్రెసు ప్రభుత్వ ధర్మమని వేర్రుగ నుడువపని లేదు.

ఇక రైతులకు సోషలిస్టులు దౌర్జన్యమును పురుగొల్పు చున్నారను విషయం పరిశీలింతము. స్వాభావికముగ రైతులు ప్రత్యేక శిక్షణ యున్ననే తప్ప తమ భూమిని అన్యులవచ్చి ఆక్రమింప దలచినప్పుడు తుదకు తమకు పొలమునకు రావలసిన నీరును యితర రైతు ఆర్జగించినప్పుడు, వెయ్యేల ఎవరి వలననైనను తుదకు తనతోటి రైతువలన నైన తనకు నష్టము కల్గు చున్నప్పుడు రైతులు సర్వవిధముల వారిని నిరోధించుటకు పూనుకొనుట సహజము. అందు ముఖ్యముగా జీవన కోల్పోవలసి వచ్చినప్పుడు తిండికి వేరు గతిలేనప్పుడు తిండి కొరకు తన ప్రాణములనైన [illegible] యే విధముగనైన భుక్తి నిల్పకొన చూచుట [illegible] స్వభావము. ఆ హక్కును నిల్పుకొనుటకు [illegible] మార్గం అవలంబించుట లేక దౌర్జన్య [illegible]ముగా సాధించకొన చూచుట, వారి క్రమ శిక్షణ [illegible] వేదనతో గూడిన ఉద్రేక మానసికత స్థితిని అనుసరి[illegible]యుండును. పూర్వం ఈ రైతులు భూమిహక్కు కొరకు పోరాడిన చరిత్రను అవలోకించిన క్రమ శిక్షణ లేక వేరు మార్గము తెలియక, గత్యంతరము లేక పశు బలమునే ఉపయోగించుచు వచ్చిరి. ఇందుకు తార్కాణము 1914 సం॥లో సత్రం ధర్మకర్త తన హక్కును స్థిరపర్చుకొనుటకు ఈ రైతులకు సదరు భూములను తొలగించుకొరకై ప్రక్కనున్న నాగిడిపాలెం కాపు రస్తులను పురికొల్పి సదరు భూమిని చేపలు పట్టుకొనుటకు కౌలుకివ్వగా అనాదినుండి ఆ భూములలో చేపలు పట్టుకొని జీవించుచున్న కాశీపట్నం రైతులు, ఆ కౌలుదారును దౌర్జన్యంగా అర్జగించుటవలన పెద్ద దెబ్బలాటలు జరిగి కూనీలు జరిగినవి. ఆ కేసులో విద్యార్థి కర్త దెబ్బలాడుకొన్నందుకు శిక్షలు విధించుచు చేపలు పట్టుకొను హక్కు కాశీపట్నం రైతులదేనని తీర్పు నొసగినటుల వింటిని. అటు పిమ్మట జమీన్‌దారుకు, యిజరాదారుకు తమలో తాము తగవులుపడి ఈ భూమి స్వాధీన అనుభవ విషయమై పోరాటానికి దిగినప్పుడు జమీన్‌దారుగారే నోరులేని రైతుల భుజ బలమును తన స్వార్థమునకు ఉపయోగించుకొనుటకుగాను వారికి భూముల నొసగెదనని వాగ్దానాలు గావించియు, యిజరాదారును భూమిలోనికి రాకుండా రైతులను దౌర్జన్యమునకు ప్రేరేపించి వారి పశు బలమును ఉపయోగించుటయే గాక వారిలో యిజరాదారునకు వ్యతిరిక్తముగా సాక్ష్యము చెప్పించుకొనిరి. వీటి వలన ఏమి స్పష్టపడుచున్నది: ఇంతకు పూర్వం తమ హక్కులను యెటుల శాంతియుతముగ సక్రమ పద్ధతులపై సాధించుకొనవలయునో వారికి తెలియని రోజులలో క్రమ శిక్షణ నొసగి వారిని నడిపేవారు లేని రోజులలో స్వార్థులగు జమీన్‌దారుగారి చేతులలో కీలు బొమ్మలై సంచరించిన రోజులలో అనాథ రైతులను ఈ జమీన్‌దారుగారే తమ ప్రత్యర్థిపై దౌర్జన్యమునకు పురికొల్పినటులను వారి దౌర్జన్య ఏకైక రైతాంగ బలములోన స్వార్థమునకు ఉపయోగించుకొనినటుల స్పష్టముగ కనపడుచున్నది. ఇప్పుడు పోరాటము ప్రారంభమై ఆరు మాసములు దాటెను. ఏ ఉద్యోగినైనను ఏ విధముగను దౌర్జన్యము చేయకపోవుటకు కారణమేమి? పరిస్థితులు నిష్పక్షపాతముగ విచారించిన నర్సాపురం తాలూకా కాంగ్రెసు కమిటీవారు రైతుల రిపోర్టునైని అచ్చటికి వెడలి రైతులలో తనగలటు కానుగ ప్రజ్వరిల్లిన చైతన్యమును [illegible] శాంతియుతముగ,

(మిగతా [illegible])

On the Eve of October Revolution

By LENIN

IN THE PRESS
will be ready by the 15th November.

About 200 Pages — Price As. 12 only
Read below the offer given during the Month of Nov.

CONTENTS:

Send Annas Six only by M. O.

(NO STAMPS ACCEPTED). PLEASE WRITE YOUR ADDRESS LEGIBLY ON THE M. O. COUPON.
THE MANAGER, THE SOCIALIST LITERATURE PULISHING CO., GOKULPURA, AGRA.

NOTE: "Pamphlet Service" Subscribers need not order for this publication. It will reach them by the middle of November.

హైద్రాబాద్ సత్యాగ్రహోద్యమం

నియంతల అరెస్టులు — లాఠీచార్జీలు

నిర్బంధవిధాన ఫలితంగా సంస్థానాలలో ప్రజల స్వాతంత్ర్య పిపాస మిన్నంటుతోంది.

హైదరాబాదు సంస్థానంలో స్టేటు కాంగ్రెసు ఎన్నటికీ ఖ్యాతమే దానిని సంస్థాన ప్రభుత్వం నిషేధిస్తూ సెప్టెంబరు 7 వ తేదీని స్టేట్ కాంగ్రెసు మత సంస్థ అని ప్రకటించినది. ఈ అభియోగం అసత్యమైనదని స్టేటు కాంగ్రెసు ప్రముఖులు ప్రకటనలు చేశారు. దీనిపై మహాత్ముడు "సర్ అక్బర్ హైదరీ, (హైదరాబాద్ సంస్థానపు దివాన్) వంటి మేధావిహాత, సంస్థ ప్రారంభం కాకుండానే దానిని నిషేధించేటంతటి తెలివి తక్కువ పని చేయుటం విచారకరము" అన్నారు.

హైదరాబాదు ప్రభుత్వం అంతటితో ఆగలేదు. విద్యార్థులు సభ పెట్టుకొంటే, రాజకీయాలలో విద్యార్థులు పాల్గొనడం శ్రేయస్కరం కాదు గనుక, సభను నిషేధిస్తున్నాం అని విద్యార్థుల సభను కూడ నిషేధించింది.

సంస్థానంలో ప్రవేశించటానికి వీలులేదని 16 వ్యక్తులను నిషేధించింది.

రగిలి రగిలి భగ్గుమంది.

నవంబరు నెల ప్రారంభం అయేసరికల్లా హైదరాబాద్ సంస్థానంలో ప్రజా ఉద్యమం అందుకుంది. బహిరంగముగా ప్రభుత్వము యొక్క నిషేధాజ్ఞను ఉల్లంఘించడం మొదలు పెట్టారు ప్రజలు. స్టేట్ కాంగ్రెసు దీనికి నాయకత్వం వహించింది. కాంగ్రెసు తరపున శాసనోల్లంఘనం 26 వ తేదీ నుండి ప్రారంభమయినది.

ఉద్యమానికి కారణం.

ఉద్యమాని కంతటికి ప్రధానమైన కారణం ప్రజా సామాన్యము యొక్క ఆర్థిక దుస్థితి. ప్రభుత్వ ఉద్యోగస్థులకు వెట్టి రూపకంగాను, బహుమానాల రూపకంగాను ప్రజలు ఎంతో ధనాన్ని వ్యయం చేయవలసి వస్తోంది. ఇదిగాక పండిన ఎండినా సర్కారుకు శిస్తుమాత్రం చెల్లించి తీరాలి. పొలాలు పండేటందుకు నీటి సదుపాయం మాత్రం ఏర్పాటు చేయబడదు. పారిశ్రామిక కార్మికుల స్థితి కూడ అధోగతిలో నున్నదని హైదరాబాదు స్టాటిస్టికల్ డైరక్టరు గారు ప్రకటిస్తూ బ్రిటిషు ఇండియాలోని కార్మికులకు కలుగుతూన్న సామాన్య హక్కులు కూడా హైదరాబాద్ సంస్థానంలో లేవని ప్రకటించారు.

మిగతా సంస్థానాల వంటిదే హైదరాబాదు కూడా. సామాన్య పౌరసత్వపు హక్కులు కూడా సున్న. స్టేట్ కాంగ్రెసును నిషేధించడంలోనే యీ రహస్యం అంతా బయటపడింది. మీటింగు జరుపుకోవాలంటే ప్రభుత్వ అనుమతి కావాలి. సామాన్య పర్వదినాలు, స్మారక దినోత్సవాలు కూడా జరుపటానికి ప్రజలకు హక్కు లేదు. ఇటువంటి ఇబ్బందులన్నీ పోవాలంటే బాధ్యతాయుత ప్రభుత్వం ఏర్పడితే చాలునని హైదరాబాదు సంస్థానపు ప్రజలు తలచారు. బాధ్యతాయుత ప్రభుత్వం కావాలని స్టేట్ కాంగ్రెసు ద్వారా ఆందోళన ప్రారంభించారు.

ఈ విధమైన ఆందోళనను అణచివేయటానికి నైజాం ప్రభుత్వం నిషేధాజ్ఞలను పోలీసు బందోబస్తులను సాగించింది. ప్రజలు సత్యాగ్రహాన్ని శాసనోల్లంఘనాన్ని ప్రారంభించారు. దీనిని అణచేటందుకు ప్రభుత్వం ప్రజలపై లాఠీచార్జీలు, స్టేట్ కాంగ్రెస్ నాయకుల అరెస్టులను సాగించింది.

హైదరాబాదు సంస్థానంలో ఇప్పుడు సత్యాగ్రహాన్ని మూడు సంస్థలు ప్రారంభించాయి. ఒకటి స్టేట్ కాంగ్రెస్. నైజాం అధిపత్యం క్రింద బాధ్యతాయుత ప్రభుత్వం ఏర్పాటు చేయాలని ఈ స్టేట్ కాంగ్రెసు యొక్క ఆశయం. ఇందుకై శాంతియుతమైన పద్ధతుల ననుసరించుటకు స్టేట్ కాంగ్రెస్ నిశ్చయించుకొన్నది. హిందూ మతస్థుల పౌరస్వత్వపు హక్కులను నిలుపుటకు హిందూ సివిల్ లిబర్టీస్ యూనియన్, ఆర్యన్ డిఫెన్సులీగులు రెండును పనిచేయుచున్నాయి.

హైదరాబాద్ సంస్థానంలో వామన్‌నాయక్ గారి స్మారక దినోత్సవము నిషేధింపబడింది. ఈ నిషేధాజ్ఞను ఉల్లంఘిస్తూ వై. డి. జోషీ గారు పెద్ద ఊరేగింపుతో రామ మందిరము వద్దకు వెళ్ళారు. వారిని పోలీసులు అరెస్టు చేశారు. హిందూ సివిల్ లిబర్టీస్ యూనియన్ వారు సత్యాగ్రహమును ప్రారంభిస్తారనే వార్తను యిదివరలోనే విని సుమారు 2,000 మంది ప్రజలు రామ మందిరం వద్ద సమావేశమయారు. సంస్థానపు పోలీసులు ఈ సమావేశాన్ని చెదరగొట్టుట ప్రారంభించారు. రామ మందిరము వెనుకవైపు నుండి తమపై రాళ్లు పడ్డాయని పోలీసులు ప్రజలపై లాఠీచార్జీలు చేశారు. పోలీసు అధికారుల ప్రక్కలనే నిలచియున్న ప్రజలు ఈ రాళ్లు పడినవనే వార్త అబద్ధమని వెల్లడించారు. ఈ లాఠీచార్జీలో ఒక ఆయనకు తీవ్రమైన గాయాలు తగిలాయి. ఇంకా చాలామందికి సామాన్యమైన గాయాలు తగిలాయి.

స్టేట్ కాంగ్రెస్ అధ్యక్షుని అరెస్టు.

అక్టోబరు 28 వ తేదీని మొదటి స్టేట్ కాంగ్రెసు సభ్యులు అరెస్టు చేయబడ్డారు. హైదరాబాద్ సంస్థానంలో సుప్రసిద్ధ ప్రజాసేవ పరాయణులయిన శ్రీ గోవిందరావు నానక్ గారు తాను స్టేట్ కాంగ్రెసు అధ్యక్షుడననియు, తన కార్య నిర్వాహణకై తనతోపాటు శ్రీ హెచ్. రామకృష్ణధూత్, శ్రీనివాసరావు బోరీకర్ జనార్దనరావు దేశాయి, రావి నారాయణ రెడ్డిగార్లను తాను నియమించుకొనుచున్నాననియు ప్రకటించారు. స్టేట్ కాంగ్రెసు యొక్క ఆశయాలను కూడ ఈ క్రింది విధముగా ప్రకటించారు.

1. నైజాము యొక్క అధికారం క్రింద బాధ్యతాయుత ప్రభుత్వం ఏర్పాటు చేయుట. ఇందుకై సత్యాహింసలతో కూడిన పద్ధతులపైననే స్టేట్ కాంగ్రెసు పనిచేయును.
2. తాత్కాలికంగా వ్యక్తి సత్యాగ్రహమునే సాగించుట
3. కోర్టులలో విచారణ సాగేటప్పుడు ఏవిధమైన డిఫెన్సును పెట్టకుండుట.

వీరందరు 24 వ తేదీ, మధ్యాహ్నం రెండు గంటలకు బయలుదేరి వెళ్ళునప్పుడు వీరితో కూడ 300 మంది ప్రజలు బయలుదేరారు. సుల్తాన్ బజారుకట్టకు వెళ్ళేసరికి యీ జనం 2 వేలమంది అయారు. సుల్తాన్ బజారులో ఒక మైదానం వద్ద ఒక సభ జరిగిన హైదరాబాద్ స్టేట్ కాంగ్రెసు యొక్క ఆశయాలను కార్యక్రమాన్ని ప్రజలకు తెలియజేయుచుండగా సంస్థాన పోలీసులు వీరిని అరెస్టు చేశారు.

నిర్బంధ విధానం మితిమీరుతోంది.

ఆర్య సమాజ కార్యదర్శి అయిన పండిత నరేంద్ర శాస్త్రిగారిని విచారణ లేకుండానే ఖైదుచేసి ఎక్కడికో తీసుకుపోయారు. యిది చాలా అక్రమమనియు, న్యాయమైన విచారణ జరుపవలసిందనియు, హైదరాబాదు సంస్థానములో ముఖ్యులు కొందరు ప్రభుత్వాన్ని కోరుతూ ప్రకటన చేశారు. వీరిలో సంస్థానపు రిఫార్మ్సు కమిటీ సభ్యులు కూడా ఉన్నారు.

సేనాపతి బాపట్ యం. మూనయ్య మొదలగు 7 గురు హైదరాబాదు రాష్ట్రంలో ప్రవేశించరాదని నిషేధిస్తూ ప్రభుత్వం ఒక ప్రకటన చేసింది. "వీరు సంస్థానానికి హానికరమైన అన్యప్రాంతీయులు" అని ప్రభుత్వం నిర్వచించింది. యీ ఆజ్ఞను ఉల్లంఘిస్తూ సేనాపతి బాపట్‌గారు 6 గురు వలంటీర్లతో సహా హైదరాబాద్ సంస్థానంలో సత్యాగ్రహం జరుపటానికి వెళ్లారు. వీరిని మార్గమధ్యంలో అరెస్టుచేసి హైదరాబాదు తీసుకొనివెళ్లారు. ముఖాంరాం నారాయణ్ భాగవత్కార్ గారు అను పూనా పత్రికా విలేఖరిని కూడా అరెస్టు చేశారు. సేనాపతి బాపట్‌గారిని వారితో అరెస్టు చేయబడ్డ 6 గురు వలంటీర్లను ప్రభుత్వం వారు పూనా పంపించివేశారు. ముందు అవసరం వస్తుందని స్పెషల్ పోలీసులను కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసింది,

హైదరాబాదు స్టేట్ కాంగ్రెసు మొదటి నియంత అరెస్టు.

సంస్థానంలో కాంగ్రెసు సంస్థ నిషేధింపబడిన తరువాత స్టేట్ కాంగ్రెసు డిక్టేటర్లు ఏర్పాటుఅయి దళము తరువాత దళము పంపుచు ప్రభుత్వ ఆజ్ఞలను ఉల్లంఘించుచున్నారు. హైదరాబాద్ సంస్థానపు స్టేట్ కాంగ్రెసు నియంత శ్రీ రామానంద తీర్థ ఎం. ఏ. గారు 4 గురు స్టేట్ కాంగ్రెసు సభ్యులు 27 వ తేదీ మధ్యాహ్నం సుల్తాన్ బజార్‌లో సత్యాగ్రహం చేశారు. మొత్తం 5 గురిని కూడా ప్రభుత్వాధికారులు అరెస్టు చేశారు.

ఆర్యసమాజీకుల అరెస్టు.

స్టేట్ కాంగ్రెసు సత్యాగ్రహము తోడనే ఆర్యన్ డిఫెన్సులీగు వారు కూడ సత్యాగ్రహాన్ని సాగిస్తున్నారు. 27 వ తేదిని 6గురు సత్యాగ్రహం చేశారు. యీ సత్యాగ్రహం వద్ద ప్రజలు సమావేశమయారు. పోలీసులు సత్యాగ్రహులను అరెస్టుచేసి ప్రజలపై లాఠీ చార్జీని చేశారు. చాలామందికి గాయాలు తగిలాయి.

8 వ తేదీని వామన్‌నాయక్‌గారి ఫోటోను తీసుకొని హిందూ సివిల్ లిబర్టీస్ యూనియన్ వారు రామమందిరం వద్దకు ఊరేగింపులో పోయారు. ఆ ఊరేగింపులో సుమారు 4000 మంది ప్రజలు [illegible] వారిని పోలీసులు [illegible] రామమందిరంలో [illegible] వెనకటికి వచ్చి [illegible] కొనసాగించాలని ప్రయత్నించారు. [illegible] సులు వారిని అరెస్టుచేసి ప్రజలను [illegible] లని లాఠీచార్జి చేశారు కాని ప్రజలు [illegible] నిరాకరించారు.

రెండవ కాంగ్రెసు డిక్టేటరు అరెస్టు.

ది 31-10-38 వ తేదీని స్టేట్ కాంగ్రెసు రెండవ డిక్టేటరు గారయిన [illegible] రెడ్డిగారు మరి యిద్దరున్ను [illegible] అరెస్టు చేయబడ్డారు వీరు ప్రజలను ఆకర్షించే పనులు చేయక పోయినప్పటికీ వీరిని గుర్తుపట్టి, స్టేట్ కాంగ్రెసు జిందాబాద్ అనే హర్షధ్వానాలతో వీరు రాకపూర్వమే వీరికై వేచి యున్న కొన్ని వేలమంది ప్రజలు [illegible] బజారు పోలీసు స్టేషన్ వద్ద సమావేశమైనారు. వీరిని చెదరగొట్టుటకు పోలీసులు లాఠీచార్జీ చేశారు. "కొన్ని నిమిషాలు తీవ్రముగా లాఠీ చార్జీ చేశారు" ఇందులో ఒక L. L. B. విద్యార్థి కూడా గాయపడ్డాడు. ప్రజల ఉత్సాహము దినదినాభివృద్ధి నందుచున్నది. ప్రజలు సహా ఉద్యమములో చేరుచున్నారు. అరెస్టుకు పూర్వం అచ్యుతరెడ్డిగారు స్టేట్ కాంగ్రెసు యొక్క ఆశయం కేవలం రాజకీయ సంబంధమైనదే గాని ఏ విధమైన మత సంబంధమైనదీ గాదని స్పష్టముగా ప్రకటించారు.

హైదరాబాద్ స్టేట్ కాంగ్రెసు సంస్థానంలో నున్న అందరు ప్రజలకూ పౌరసత్వపు హక్కుల సంపాదించుటకు పనిచేస్తుంది గనుక, మత సంస్థల పేరుతో జరిగే సత్యాగ్రహాన్ని ఆపుచేసి స్టేట్ కాంగ్రెసుకు సహాయపడవలసినదని ప్రజలను, హిందూ సివిల్ లిబర్టీస్ యూనియన్‌ను, ఆర్యన్ డిఫెన్సు లీగును కోరారు.

స్టేట్ కాంగ్రెసు యొక్క యీ కోరికను ఆర్యన్ డిఫెన్సులీగ్, హిందూ సివిల్ లిబర్టీస్ యూనియన్‌లు అంగీకరించుట ఉత్తమం.

నవంబరు రెండవ తేదీని హైదరాబాద్ స్టేట్ కాంగ్రెసు మూడవ డిక్టేటరు శ్రీరామచంద్రరావు పంఢరపూర్కర్ గారును, మరి ఇద్దరు సత్యాగ్రహులున్ను అరెస్టు చేయబడ్డారు. వీరు హైదరాబాదులో ఇంపీరియల్ బ్యాంకు ఎదురుగా సత్యాగ్రహమును సాగించారు.

వీరు ఇంపీరియల్ బ్యాంకు ఎదుట చేరగానే చాలామంది ప్రజలు స్టేట్ కాంగ్రెస్ జిందాబాద్ అనే హర్షధ్వానాలను గావించారు. తదనంతరం మూడవ డిక్టేటరుగారు కొంతసేపు ఉపన్యసించి ఉద్యమానికి తోడ్పడ వలసిందని ప్రజలను కోరారు. ఇంతలో పోలీసులు వచ్చి సత్యాగ్రహులను అరెస్టు చేశారు. ప్రజలను చెదరగొట్టుటకు చాలా ప్రయత్నాలు చేశారు. ప్రజలు స్టేట్ కాంగ్రెస్ జిందాబాద్ అనే హర్షధ్వానాలు చేశారు. పోలీసులు 4 గురిని అరెస్టు చేశారు.

4వ నియంత అరెస్టు.

హైదరాబాద్ స్టేట్ కాంగ్రెసు [illegible] 4వ [illegible]

మన్న వలుగురి సత్యాగ్రహులను కూడ సంస్థాన పోలీసులు అరెస్టు చేశారు.

హైదరాబాదు జైలులో రాజకీయ ఖైదీలు 78 మంది ఉన్నారు.

హైదరాబాదు కాంగ్రెసు నాయకులు మొదటి సత్యాగ్రహులను [illegible] గోవిందరావు నానల్ మొదలగు వారికి 1 సం. చొప్పున జైలును 200 రూపాయలు జుల్మానాయున్ను. అపరాధం చెల్లించనిచో [illegible] జైలును శిక్ష విధించారు. [illegible] వీరి శాసనం [illegible] పచరిచారు.

[illegible] యూనియన్ అధ్యక్షులు వై. డి. జోషీగారిని [illegible].

[illegible] ప్రభుత్వం [illegible] చేసినది. [illegible] హైదరాబాదు కేంద్రంలో [illegible] సత్యాగ్రహోద్యమము [illegible] ప్రాంతాలలో కూడా [illegible] ఉన్నవి.

[illegible]

[illegible] సత్యాగ్రహాము [illegible]. ఈ సత్యాగ్రహం [illegible]. ఇప్పుడు [illegible] మత ఆందోళన అనే [illegible] సంస్థాన ప్రజ [illegible] చేస్తున్నారు. ఈ [illegible] ఎటువంటి వెట్టిని [illegible] తగ్గించా [illegible] మొదలగు [illegible] కూడ [illegible] స్టేటు కాంగ్రెసు సాగించినచో [illegible] అవుతాయి. హైదరాబాదు సంస్థానంతో [illegible] ఈ [illegible] స్టేటు కాంగ్రెసు [illegible] ప్రజల [illegible] స్టేటు కాంగ్రెసు [illegible] తెలుగుల [illegible] తీసుకొని [illegible].

హైదరాబాదులో ప్రజలు సాగించుచున్న పోరాటాన్ని అభినందిస్తూ సంస్థాన ప్రభుత్వపు [illegible] ఏలూరు, బెజవాడ పట్టణాలలో సభలు జరిగాయి. ఆంధ్రదేశ మంతటా [illegible] ఇట్టి అందోళన సభలు చేయాలి.

రాజకోట

రాజకోట సంస్థానములో సత్యాగ్రహము ప్రారంభమయింది. 9 వ తేదీన ఉదయం 10 గంటలలోగా 4 గురు డిక్టేటర్లు [illegible] సంస్థాన ప్రభుత్వముచేత అరెస్టు చేయబడ్డారు. సుమారు 3000 మందికి పైగా ప్రజలు సత్యాగ్రహాన్ని సాగిస్తున్నారు. 9 వ తేదీని చాలా [illegible] జరిగాయి. 30 మంది పైగా గాయపడ్డారు. యీ పోరాటం ఫలితంగా రాజకోట అంతటా 9 వ తేదీని పెద్ద హర్తాళ జరిగింది. సాయంకాలం లాఠీ చార్జిలో 100 మంది గాయపడ్డారు. 30 మందిని అరెస్టు చేశారు. 30 స్త్రీలను అరెస్టుచేసి మూడంగా వదలారు. సుమారు 10000 ప్రజలు ఊరేగింపు సాగించారు. ఉప్పలూరు, పంచేత్, గుజరాత్ సమాచార్, ప్రజాబంధు పత్రికలు ప్రచురించ [illegible].

గుజరాతు రాష్ట్రంలో రాజకోట ఒక సంస్థానం. ఆ రాష్ట్రంలోని సంస్థానాలన్నిటికి యిది కేంద్రం. దీని వైశాల్యం 282 చదరపు మైళ్లు. జనాభా 80,000. సాలీనా ఆదాయం 13 లక్షల రూపాయలు. [illegible] 3 వ వంతు [illegible] పన్నులు [illegible]. 1. [illegible] 3 వ వంతు [illegible] వెల్లించాలి. చాలా ప్రాంతాలలో ఇదే విధంగా పన్ను పనులు చేయబడుతూ ఉంటుంది. 2 దున రూపంగాను, 3. కొంత మొత్తం ధనం ఒకే పన్నాయం [illegible] (వీనిని ఉద్దా అని వాడతారు [illegible]). యీవిధంగా వసూలు ఆయిన సొమ్ములో కొంత భాగం ప్రజా సౌకర్యంకోసం 1931 కి పూర్వం వెచ్చించబడేది. 21 సంవత్సరాలు వచ్చిన ప్రతి వ్యక్తికి ఓటింగు హక్కు వుండేది. వీరిచేత ఎన్నుకోబడ్డ ప్రజా ప్రతినిధులు యీ సంస్థాన వ్యవహారాలను సాగించేవారు. వ్యవసాయం, యితర పరిశ్రమలు [illegible] దం కోసం యీ శాసన సభలోనుండి కమిటీలు ఏర్పాటు చేయబడుతూ వుండేవి. 1931 కి పూర్వం వున్న భారత రాజ్యాంగ విధానం కంటె మంచి రాజ్యాంగ విధానం రాజకోటలో సాగుతోందని కొందరు ప్రముఖులు అభిప్రాయ పడేవారు.

మార్పు.

1931 తరువాత కొత్త ప్రభువు వచ్చారు. యీయన చిన్నవాడగుటచే, దివానుగారి మాటే సాగడం ప్రారంభమయింది. మితవ్యయం [illegible] ప్రజల సదుపాయాల కొరకు ఏర్పరుపబడ్డ ప్రత్యేక ఏర్పాటులన్నీ ఒక్కొక్కటే తగ్గించారు. పన్నులు కూడ ఎక్కువ వేయడం ప్రారంభించారు. ప్రజలు సామాన్యంగా వుపయోగించే సామానులమీద కూడ పన్ను వేశారు. సంస్థానం వెలుపల అదా [illegible] సంస్థానంలో 2 అణాల ధరకు మించిపోయింది.

ఉద్యమ ప్రారంభం.

1931 కి పూర్వం ఉన్న మహారాజా ఉత్సవాల సమయాలలో జూదం నిషేధించారు. కొత్త మహారాజా ఈ సంవత్సరం దానికి అనుమతి ఇచ్చారు. అందుచే ముందుగా యీ జూదం పనికిరాదని ప్రజలు ఆందోళన చేస్తూ పికెటింగు ప్రారంభించారు. దానిని అణచడం తోటే ఉద్యమం నానాటికి హెచ్చి యీనాటిది బాధ్యతాయుత ప్రభుత్వం ఏర్పాటు కావాలనే ప్రధాన ఆశయం కోసం పనిచేస్తోంది. దీనిని సంస్థాన ప్రజామండలి నడిపిస్తోంది.

ఈ సమయంలో సంస్థానపు దివాను తాత్కాలికంగా ఉద్యోగంనుంచి విరమించి తన కొడుకుని ఆ పనిలో వినియోగించారు. వీరి వలన కోసం ఇంగ్లాండు నుండి ఇంకొక ఆయనను దిగుమతి చేశారు. వీరంతా కలిసి ప్రజలపై నిర్బంధ విధానాన్ని ఎక్కువ చేశారు. బహిరంగ సభలు జరిగేటందుకు వీలు లేదన్నారు. దీనితో ప్రజామండలి వర్తకులలో ప్రచారానికి [illegible]. వర్తకులలో సామంతం 7 గంటలయిన తరువాత గ్రామానికున్న గేట్లన్నీ మూసివేసి [illegible] అద్దాపించారు. ప్రజలను [illegible] లన్నిటిని [illegible] వెళ్లెళ్లు చేశారు. అల్లా పున్నప్పటికీ ప్రజామండలి నాయకుల [illegible] గేటు [illegible] ప్రజలను ఉపన్యాసా [illegible] ఇతర ప్రాంతాల నుండి [illegible] నవుకులు [illegible] ప్రజల [illegible] ప్రారంభించారు. [illegible] ఇంగ్లాండు నుండి [illegible] స్త్రీలను [illegible] ప్రారంభించారు.

ఉద్యమ విజృంభణ.

[illegible] అద్దును చేశారు. ఆ మార్గంలో ఉన్న కొళ్లన్నీ [illegible] మూయించారు. అనేక ప్రజలను జైళ్లలోకి కూడా [illegible]. సుమారు 30 మంది గాయపడ్డారు. ఈ [illegible] ప్రజామండలి సభలు జరిపితే, సభలను నిషేధించారు. స్టేటుకోరాలు [illegible] పత్రికల్లు నిషేధించారు. [illegible].

[illegible] ప్రజామండలి వారిని [illegible] సభలను [illegible] ప్రజలను తెలియ [illegible] ప్రారంభించింది. ప్రజామండలి నాయకుల [illegible] సత్యాగ్రహం ప్రారంభించారు. [illegible] వీరి [illegible] పోలీసుల [illegible] ఈ [illegible] మూడి ప్రజలు [illegible] సత్యాగ్రహం సాగించడం మొదలు పెట్టారు. రాజకోట శాసనసభ అధ్యక్షుడయిన కె. యం. పరేఖ్‌గారు యీ [illegible] బాధ్యతాయుత ప్రభుత్వం ఏర్పాటుచేసే తీరాలని ప్రకటన చేశారు.

పరిపాలకుని ప్రకటన.

సెప్టెంబరు రెండవ తేదీని 4 గురు సభ్యులు గల ఒక కమిటీని రాజా నియమించి వీరి సలహాను కూడా పరిపాలనా నిర్వహణలో తీసుకొంటానని రాజా ప్రకటించారు. దీనికి (ప్రజా మండలి అంగీకరించ లేదు అందుపై ప్రజామండలి నాయకుడైన సర్దారుగారిని సంప్రదించి) [illegible]. వీరు పటేలుగారితో మాటలాడి యీ సమావేశానికి వెళ్లారు. ప్రభుత్వం కొన్ని సూచనలు చేసింది. వాటిని తిరిగి పటేలుగారితో సంప్రదించి ప్రజామండలి నిరాకరించింది.

"ఈ సంస్థాన ప్రభుత్వ విధానంలో మార్పు ఏమైన చేస్తే హిందూదేశ మంతటా పెద్ద గగ్గోలు వస్తుంది. సంస్థాన ప్రభువుల వకాల్తా తీసు [illegible] నెల [illegible] అయిన మాట్లాడిన తరువాత మధ్యవర్తిత్వం తేలేవరకు ఏ మార్పులను చేయరాదు" అని సంస్థాన ప్రభువు ప్రజామండలి నాయకులతో చెప్పారు. దీనిని కూడా ప్రజామండలి నిరాకరించింది.

అందుపై ప్రజామండలిపై నిర్బంధ విధానాన్ని ప్రభుత్వం వృద్ధిచేసింది. 9 వ తేదీ నుండి తీవ్రమైన ఉద్యమం సాగుతోంది.

రాజకోట సంస్థానంలో యీ నిర్బంధానికి యితరుల [illegible] అని వల్లభాయి పటేలుగారు ప్రకటన చేశారు.

[illegible] రాజకోటలోనేగాదు. మొత్తం అన్ని సంస్థానాలలోనూ జరుగుతున్న నిర్బంధ విధానికి [illegible] సామ్రాజ్యవాదుల ప్రోత్సాహం [illegible] అందుచే సంస్థానాలలో ప్రజలు సాగించే పోరాటము వారి ఒక్కరిదేగాదు. [illegible] జాతీయ [illegible] పోరాటము కూడా అయివున్నది. సంస్థాన ప్రజల యీ పోరాటాన్ని [illegible] జాతీయ కాంగ్రెసు [illegible]. కాంగ్రెసు తన [illegible] ప్రజలండను అందోళన సాగించాలి.

బరోడా

ప్రజా మండలి సభ.

బరోడా సంస్థానములో ప్రజామండలి మొదటి 15 వ మహాసభ 29—10—38 తేదీని జరిగింది. యీ మహాసభకు [illegible] వల్లభాయి పటేలుగారు అధ్యక్షత వహించారు. బాధ్యతాయుత ప్రభుత్వము ఏర్పాటు కావాలని తీర్మానము చేయబడింది. యీ తీర్మానాన్ని స్వయముగా వల్లభాయి పటేలుగారే వ్రాశారు.

ఢేంకానల్

ఢేంకానల్‌లో జరిగిన కాల్పులను గురించిన విచారణ అంతా మహాత్మా గాంధీగారికి పూర్తిగా సప్పనిట్లుగా తెలియజేయబడింది. తరువాతి ఫలితంగా ఒక అయిదు మందిమేమాను. 17 వ తేదీని మళ్లీ ఢేంకానల్‌లో కాల్పులు జరిగాయి. యిందులో 8 గురు [illegible] తీవ్రమయిన గాయాలు కలిగాయి.

ప్రభుత్వ సభ.

ఒరిస్సా రాష్ట్రంలోని చాలా సంస్థానాల ప్రభువులందరు సమావేశమయి కొన్ని తీర్మానాలు చేశారు. తమతమ సంస్థానాలలో ఇతర ప్రాంతీయులు కొందరు అనవసరంగా ఆందోళన చేస్తూ ఆయా సంస్థానాలలోవున్న ప్రజల శాంతిని భంగపరుస్తున్నారనియు, ఇతర ప్రాంతీయుల తమ్ముని హెచ్చరించబడని సంస్థానాల ప్రజలను హెచ్చరిస్తూ తీర్మానాలు చేశారు.

ప్రజల ఆవేశం

ఒకవ్యాయం ఢేంకానల్ సంస్థానాధీశుడు కలకత్తాలోనున్న బ్రిటిషు ప్రభుత్వ ప్రతినిధిని కలుసుకోడానికి ఆరోగ్యమిషమీద వెళ్లకోంటే ప్రజలు ఆయనను రైల్వే స్టేషన్‌వద్ద కలుసుకొని ప్రజామండలి వివాదాలను, పోషిస్తున్న విచారాలను గురించారు. యీవిధంగా సంస్థానంలో సాగుతున్న ప్రజా ఉద్యమంయొక్క వ్యవహారం మారుతోంది.

కలకత్తా నుండి తిరిగివచ్చి ఇటీవల జరిగిన కాల్పులు, పోలీసు దురంతాలు మొదలగు వాటిని గురించి విచారించడానికి ఢేంకానల్ మేజిస్ట్రేటును నియమించారు.

ఇంతేకాదు. ప్రజల కొన్నికొన్నిటిని మెప్పించుటకు, తాను ప్రభువునని, ఒక ప్రకటనను సంస్థానాధీశుడు చేశారు. అక్టోబరు 31 వ తేదీని తన జన్మదినోత్సవం సందర్భములో రాజకీయ ఖైదీలను కొందరిని విడుదల చేస్తూ పన్నును కూడా కొంత తగ్గించారు. ఇంకా 200 మంది పైగా యీ సంస్థానంలో ఖైదులో వున్నారు.

అందోళనచేస్తే హక్కు రెగవేస్తారట.

ప్రజామండలి ప్రతినిధుల వర్గానికు ఎన్ని తమ కోర్కెలను నివేదించ దలచినని సంస్థానాధీశుడు కోరారు. ఆ ప్రకారంగా నెంబరు నుండి ప్రజలతో వెర్పాటుచెప్పి ప్రజామండలి తన కోర్కెలను తెలియజేసింది. తరువాత ఆలోచిస్తానని సంస్థానాధీశుడు చెప్పారు. ప్రజా మండలి తన ప్రచారాన్ని యథావిధిగా సాగిస్తే, అందోళనచేస్తే ఇచ్చే హక్కులను ఇవ్వనని సంస్థానాధీశుడు ప్రకటన చేశారు.

హింసకు కొత్త ఎత్తు.

డెకాయిటీలు సాగిస్తున్నారనే నేరాన్నారోపించి సంస్థానపు పోలీసులు ప్రజలపైని హింసిస్తున్నారు. సెప్టెంబరు 29 తేదీని ఈ విధంగా కొందరు సిపాయిలు ప్రజలపైని దాడిచేస్తున్నారు. అందుపై 3000 మంది ప్రజలు పోగయి మిలిటరీవారిని ఎదిరించారు. మిలిటరీ వారు తుపాకులను 6 రౌన్డ్లు కాల్చారు. 2 మాత్రమే మరణించారని వార్త. ఎంతమంది మరణించారో!

పంజాబ్ రాష్ట్రం

పంజాబ్ రాష్ట్రం లూధియానాలో అఖిల భారత సంస్థాన ప్రజల మహాసభ త్వరలో జరుగనున్నది. దీనికి పండిత జవహర్‌లాల్ నెహ్రూగారు అధ్యక్షత వహించనున్నారు. ఈ కారణంచేత పంజాబ్ గవర్నరు "సంస్థాన రక్షణ చట్టాన్ని" పంజాబులో అమలు జరుపుమా అర్జన్సు వేశారు. ఈ చట్టం పంజాబులోని చాలా జిల్లాలకు వర్తిస్తుంది.

[illegible]ఓంధ్

ఓంధ్ కొల్హాపురం వద్ద ఒక చిన్న సంస్థానం. 501 చదరపు మైళ్ళ వైశాల్యం. 26,057 జనాభా వున్నారు. సాలీనా 4,03,000 రూపాయలు ఆదాయం వస్తుంది. ఈ సంస్థాన ప్రభువు,

"బాధ్యతాయుత ప్రభుత్వం ఏర్పాటు చేస్తాను. ప్రతి గ్రామంలోనూ ఆ గ్రామ పంచాయితీయే పరిపాలన చేస్తుంది. ప్రభుత్వం ఆదాయంలో సగం యీ పంచాయితీలకు, తాలూకా పంచాయితీ కమిటీలకు ఇచ్చివేస్తాను. స్థానిక పంచాయితీల ప్రెసిడెంట్లు అందరూ, వర్తక శాఖనుండి కొందరు, విద్యా శాఖనుండి కొందరు ఈ విధంగా సంస్థానంలోని వివిధ శాఖల నుండి ప్రతినిధులు కలిగిన శాసన సభను ఏర్పాటు చేస్తాను. సంస్థాన వ్యవహారాలన్నీ ఇదే చూస్తుంది." అని ప్రకటిస్తూ ఒక పెద్ద కా.........ని............ ప్రయోగించాడు. "ఇప్పుడే ప్రజలు బాధ్యతాయుత పరిపాలను నిర్వహించుకోలేరు కనుక, దివానును ఏర్పాటు చేయడం, శాసన సభ ఏర్పాటు చేయడం, ఆర్థిక సమస్యలను పరిష్కారం చేయడం మొదలగు సమస్యలు వున్నవి. తాత్కాలికంగా నేనే చూస్తూ ఉంటాను" అని సంస్థానాధీశుడు ప్రకటించాడు."

భారతదేశంలో వేర్వేరు సంస్థానాలలో సాగుతున్న అందోళన చూస్తోంటే ఒక్కొక్క సంస్థానాధీశుడికి గుండెలలో బెదురు పుడుతోంది.

తిరువాన్కూరు

[illegible]

క్రిమినల్ లా అమెండుమెంటు ఆక్టును ప్రయోగించడం తాత్కాలికంగా విరమించుకొన్నారు. ఇంకా రాజకీయ ఖైదీలు చాలామంది ఉన్నారని స్టేట్ కాంగ్రెసు నాయకుల ప్రకటనలు చేస్తున్నారు. సంస్థానాధీశుడు మహాత్ముకార్యాన్ని చేశాడని మహామహులు పొగడ్తలు ప్రారంభించారు. అనేక యువకుని ముఖ్యకారణం [illegible] నాయకుల [illegible].

తిరువాన్కూరు సంస్థానంలో విద్యార్థులు హింసాయుతంగా ప్రవర్తిస్తున్నారని కొందరు విద్యాలయాధికారులు మహాత్మా గాంధీగారికి జాబులు వ్రాశారు అందుపై మహాత్ముడు విద్యార్థుల చర్యలను ఖండిస్తూ ప్రకటనచేశారు. స్వదేశ సంస్థానాధీశుల నమ్మక తిరుగుబాటు స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొంటున్న వివిధ విద్యాలయాలలోని విద్యార్థులను అనేక విధాలుగా సస్పెండు చేసి, డిస్మిస్సులు చేసిన విద్యాలయాధికారులు యూనియన్ సంస్థాన ప్రభుత్వపు హుకుముల [illegible] అని వ్రాస్తే, యీనాటి అయినా ఆలోచించదా మహాత్ముడు ప్రకటన చేయడం ఏమి బాగుండలేదు. సరిగ్గా మహాత్ముని ఆ ప్రకటనను స్టేట్ కాంగ్రెసు ప్రెసిడెంటు ఖండిస్తూ అంటి విషయాలు సుద్ద అబద్ధాలని ప్రకటనను వెంటనే చేశారు.

17 వ అక్టోబరున తిరువాన్కూరు స్టేట్ కాంగ్రెసు 9 వ నియంతను 12 వేల మంది సభలో ఉపన్యసిస్తుండగా అరెస్టు చేశారు.

వెంటనే 10 వ ప్రెసిడెంటు [illegible] గారు ఆ బాధ్యతను తీసుకొన్నారు.

రాజకీయ పోరాటానికి కార్మికుల బలం.

అల్లెప్పీ, క్విలాన్ పట్టణాలు తిరువాన్కూరులో పారిశ్రామిక కేంద్రాలు ఇక్కడసుమారు 40 వేలకు పైగా కార్మికులు పని చేస్తున్నారు. వీరందరు తమ తమ ప్రత్యేక హక్కులకై పోరాటం ప్రారంభించారు. వీటితోపాటు స్టేట్ కాంగ్రెసు హక్కులను బోధించారు. నెల 1 కి కనీసం 30 రూపాయలు జీతం, 48 గంటల వారం మొదలగు ఆర్థిక హక్కులను కోరారు. స్టేట్ కాంగ్రెసు, యూత్‌లీగ్‌ల పైన నిషేధం తొలగించ వలసిందనియు, రాజకీయ ఖైదీలను విడుదల చేయవలసిందనియు, సార్వజనిక ఓటింగు ఏర్పాటు చేయాలనియు, క్రిమినల్ లా అమెండుమెంటు ఆక్టును రద్దు చేయవలసిందనియు, సంస్థానంలో బాధ్యతాయుత ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయవలసిందనియు కోరుతూ వీటిని కనుక నెరవేర్చకపోతే జనరల్ స్ట్రైకు చేస్తామని అల్లెప్పీలోని కార్మికులు సమ్మెను ప్రారంభించారు. వీరిని వెన్నంటి క్విలాన్ కార్మికులు ప్రకటన చేశారు. ప్రదర్శనలు ప్రారంభించారు.

నిర్బంధ విధానం.

అల్లెప్పీలో ఎవరో కొబ్బరితాడు ప్యాక్టరీకి నిప్పంటించారు. అది కార్మికులే చేశారని [illegible] ములను మిలిటరీని అల్లెప్పీలో కావలా పెట్టారు. 24 వ తేదీని కార్మికుల ప్రదర్శనాన్ని చెదరగొట్ట [illegible] వారిపై మిలిటరీ తుపాకులు కాల్చగా 8 మందికి గాయాలు తగిలాయి. మిలిటరీ సాయంత్రం మరుసటి కార్మికుల [illegible].

క్విలాన్ మొదలయిన ప్రాంతాలలో కార్మికులపై ప్రభుత్వం సాగిస్తున్న హింసను ఖండిస్తూ స్టేట్ కాంగ్రెసు నాయకుల ప్రకటనలు ప్రారంభించారు. 11 వ ప్రెసిడెంటు అరెస్టు అయారు. 12 వ ప్రెసిడెంటు అరెస్టుకూడా పూర్తి అయినది. ఇంతలో మహారాజావారి జన్మదినోత్సవం పేరుతో విడుదల ప్రారంభమయింది.

కార్మికుల పోరాటంవల్లనే ప్రభుత్వాలు లొంగుతాయి.

ఏనాడైతే కార్మిక వర్గంకూడా ఒక ప్రత్యేక రాజకీయ శక్తిగా తిరువాన్కూరు సంస్థానపు రాజకీయ పోరాటంలో పాల్గొనడం ప్రారంభం చేసిందో, అనాడే తిరువాన్కూరు పరిపాలకులు బెదురుపుట్టింది. ఒక్క తిరువాన్కూరే గాదు. ఎక్కడైనా అంతే. కార్మికుల ప్రత్యేక రాజకీయ శక్తిగా పోరాటము ప్రారంభించి, దానికి [illegible] పోరాటం జత అవుతుందో అనాడు అధికారంలో వున్న నిరంకుశ ప్రభుత్వం ఎంత బలం [illegible] సరే, లొంగి తీరుతుంది.

ఈ రెండు వర్గాల పోరాటపు సమ్మేళనానికి జడిసియే తిరువాన్కూరు ప్రభుత్వం ఒకరిని మంచిమాట చేసుకుందామని తన నిర్బంధాన్ని తగ్గించింది.

స్టేట్ కాంగ్రెసు నాయకులు విడుదల అయే సమయానికి వేలకొలది ప్రజలు జైళ్ళ వద్ద హాజరయారు. సభల మీద సభలు జరుగడం ప్రారంభమయింది.

ఇదివరలో ప్రభుత్వం సాగించిన చర్యలను విచారించడానికి ఒక కమిటీని, బాధ్యతాయుత ప్రభుత్వాన్ని గురించి విచారించడానికి ఒక కమిటీని వేయవలసిందని మహాత్ముడు సలహా ఇస్తూ దివానుపై చార్జీలను ఉపసంహరించుకో వలసిందని స్టేట్ కాంగ్రెసుకు సూచించాడు స్టేట్ కాంగ్రెసు నాయకులు అంగీకరించ లేదు.

'విజయోన్మత్తులయి నిద్రించవద్దు.' వర్కింగు కమిటీ హెచ్చరిక.

27 వ అక్టోబరున స్టేట్ కాంగ్రెసు వర్కింగు కమిటీ సమావేశమై ముందు పనిని గురించి చర్చించింది. సంస్థాన ప్రభుత్వం సాగించిన నిర్బంధ విధానాన్ని ఖండిస్తూ ఒక తీర్మానం చేసింది.

ఈ విడుదల వలన విజయం కలిగిందని మోసపోవలదనియు సాగించ వలసిన పోరాటం అంతా ముందే ఉందనియు, స్టేట్ కాంగ్రెసు కోరిన బాధ్యతాయుత ప్రభుత్వం ఇంకనూ ఏర్పాటు అయే సూచనలే లేవనియు, ఇవి [illegible] కొందరలో నెరవేరకపోతే కొత్త పద్ధతులలో ప్రత్యక్ష ప్రజా పోరాటాన్ని సాగిస్తామనియు, అందుకై స్థానికంగా ప్రతి గ్రామములోను, స్టేట్ కాంగ్రెసు సభ్యులు, వాలంటీరు దళాలు ఏర్పాటు చేయవలసిందనియు సూచనలు చేస్తూ సర్కార్ [illegible] హెచ్చరిక చేసింది. క్విలాన్, అల్లెప్పీలలో కార్మికులు సాగిస్తున్న పోరాటాన్ని అభినందిస్తూ [illegible] అఖిలభారత కాంగ్రెసు కమిటీ, [illegible] చేసిన సహాయాన్ని [illegible] వారితో [illegible] సభను ఒక జానిని త్వరలో ఏర్పాటు చేయటానికి తీర్మానించారు.

సంస్థానంలో సంస్కరణల విషయమై కొన్ని సూచనలను తిరువాన్కూరు సంస్థానాధీశుడికి సమర్పించింది.

తిరువాన్కూరు సంస్థానంలో అరెస్టు అయిన విద్యార్థులను కూడా విడుదల చేయవలసిందని విద్యార్థులు తమ కోరికలను సంపారు ఒకవంక నుండి నిర్బంధాన్ని తగ్గించి నట్లు నటిస్తూ ఇంకొక వంకనుండి ప్రజా సమావేశాలను అణగదొక్కుటకు, ప్రజా సంఘాలను [illegible] సంస్థలను రద్దుచేసే [illegible] సంస్థాన ప్రభుత్వం ప్రయత్నాలు సాగిస్తోంది.

స్టేట్ కాంగ్రెసు నాయకులు కూడా ఉద్యమతులుగాక, సభలు జరుపుతూ స్థానిక సంఘాలను ఏర్పాటు చేస్తూ, వలంటీరు దళాలను ఏర్పాటు చేస్తున్నారు.

అఖిలభారత పార్లమెంటరీ బోర్డు అధ్యక్షులయిన వల్లభాయిగారు బరోడా ప్రజా 15 వ సమావేశంలో చేసిన ఉపన్యాసం లెక్కించ తగినది.

"స్వదేశ సంస్థానాలలో ప్రజా ప్రాతినిధ్యం కలిగిన శాసన సభలు ఏర్పడి ప్రజానుకూలమయిన పరిపాలన సాగితేనేగాని పెడరేషనును గురించి ఏవిధముగానూ మాట్లాడ వలనుపడదు.

ఈనాడు సంస్థానాలన్నిటిలోనూ బాధ్యతాయుత ప్రభుత్వం కావాలని ఆందోళన మిన్నంటుతోంది. ఇంతవరకూ తీర్మానాలు, సభలు, హడావిడులు అయాయి. ఇంక కార్యాచరణకు దిగాలి. అసలు పోరాటమింకా ముందుంది. సంస్థానాలలో దుర్భర పరిస్థితు లున్నవుడు వాటిని అంతమొందించుట ప్రజల విధి. అంతే కాదు. ప్రజలకి సంగతులు తెలియకపోతే ప్రజా నాయకులు వీటిని గురించి ప్రజలలో ప్రబోధం చేయాలి. అది వారి కర్తవ్యం. ఇట్టి నిరంకుశ పరిపాలనకు వ్యతిరేకంగా, శాసనోల్లంఘనాన్ని ప్రజలు కొనసాగించాలి. వారు ఏవిధంగా అశ్రద్ధ వహించినా సరే వారి బ్రతుకు ఇంకా అధోగతికి పోతుంది. ఇంతేగాదు, సంస్థానాధీశులు కూడా యీ విషయాన్ని గుర్తించి తమ తమ సంస్థానాలలో బాధ్యతాయుత ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి పూనుకోవాలి. లేకుంటే వారి అధికారాలు మట్టమవుతాయి. రాజకోటలో సత్యాగ్రహానికై వాలంటీర్లు చేరండని హెచ్చరికంకొకటి చేశారు.

మైసూరు

విదురాశ్వత్థంలో ప్రజలపై జరిగిన కాల్పులను విచారించడానికి ఏర్పాటు చేయబడ్డ రాష్ట్రీయ విచారణ కమిటీయొక్క నివేదిక ప్రభుత్వానికి అందజేయబడింది. అందులోని సారాంశము కొంత దినపత్రికలలో వచ్చింది.

పరిస్థితి అంత దూరం పోకుండా అధికారులు చూడవలసిందనియు, పై అధికారులు అక్కడే ఉండి బాధ్యతఅంతా కింది అధికారులపై వదలిపెట్టడం పొరబాటనీ, మొదట శాంతియుతంగానే ఉన్న ప్రజలు తరువాత, చేయి దాటిపోయారనియు, ఆ పరిస్థితులలో పోలీసులు తుపాకులు కాల్చక తప్పింది కాదనియు, తక్కువ మంది పోలీసు లున్నందు అంత గొప్ప ప్రజాబాహినిని నగ్గడానికి ప్రభుత్వం [illegible] [illegible]

చీరాల యజమానుల గొంతెమ్మ కోర్కెలు

వివిధ కార్మిక సంఘ విజృంభణము

నెల్లూరు

ఆంధ్ర మైకా గనులలో

నెల్లూరు జిల్లాలో [illegible] 30 మైకా గనులున్నాయి. వీటిలో [illegible] 6000 మంది కార్మికులున్నారు.

[illegible]

కార్మికులకు [illegible] [illegible] యజమానుల [illegible] [illegible] ట్రేడు యూనియన్ [illegible]

తావేపల్లి గూడెం

తావేపల్లి గూడెంలో ఒకే యజమానికి [illegible] మిల్లు లున్నాయి. [illegible]

[illegible]

తెనాలి

బళ్ళవాళ్ళ సమ్మె.

[illegible] తెనాలి [illegible]

[illegible] 1-11-38 నుండి [illegible] ప్రారంభించారు.

8-11-38 తేదీని [illegible] తెనాలిలో సమ్మె చేశారు [illegible] ట్రాఫిక్ [illegible]

కార్మిక సమస్యలు

[illegible] బళ్ళవాళ్ళ యిబ్బందులు.

తెనాలిలో [illegible] 300 మంది ఉన్నారు. [illegible]

రైల్వే స్టాఫ్ కమిటీలు

రైల్వే కార్మికుల [illegible] స్టాఫ్ కమిటీలు [illegible] రైల్వేలలోనూ ఉన్నాయి.

[illegible]

11-11-38 తేదీని [illegible] రైల్వే [illegible] స్టాఫ్ కమిటీ [illegible]

తావేపల్లి

[illegible]

చీరాల

కార్మిక సంఘాన్ని గుర్తించడానికి యజమానుల షరతులు.

1 చీరాల [illegible] కార్మిక సంఘ [illegible]

2 "[illegible] కార్మికుల [illegible] యజమానులు [illegible]"

3 "[illegible]"

4 "[illegible]"

5 "[illegible]"

6 "ఫ్యాక్టరీ [illegible] ట్రేడ్ యూనియన్ [illegible]"

7 "[illegible]"

[illegible]

బొంబాయి జనరల్ స్ట్రయిక్

(6 వ పేజీ తరువాయి)

7 వ తేదీ [illegible] అన్ని [illegible] సాగాయి. పోలీసు మిలిటరీ బందోబస్తులు జరిగాయి. సమ్మెకు అనుకూలముగా



షోలాపూర్ బీడీ కార్మిక స్త్రీ లందరు సమ్మె చేశారు. స్త్రీల ఊరేగింపు.

అందోళన చేసే వారందరూ కాంగ్రెసు మంత్రులంటే హర్షించనివారని పత్రికలలోనూ ప్లాట్ ఫారంమీద మారుమ్రోగాయి. నిజమైన కాంగ్రెసు వారెవరో అసలు పరీక్ష వచ్చినప్పుడు, ఫెడరేషన్ అమలు జరిగినప్పుడు, కాంగ్రెసు మంత్రులను బ్రిటిషువారు క్రిందకు గెంటివేసినప్పుడు తెలుస్తుంది. "ఉద్యోగాంతమునందు చూడవలెను గదా మా యయ్య సౌభాగ్యముల్" అన్నాడు.

7 వ తేదీ వచ్చింది. తెల్లవారేసరికి ఫ్యాక్టరీలన్నీ మూశాయి. గేట్లు తెరిచారు. యిదివరకటి కదలికేలేదు. హిందూ పత్రిక ఇచ్చిన రిపోర్టులో బొంబాయిలో మొత్తం వున్న 72 ఫ్యాక్టరీలలోనూ 59 పని చేస్తూనే వున్నాయట. కాని 20 సగం మందితోనూ, 9 నాల్గవ వంతుతోనూ, 7 యింకా తక్కువ మందితోనూ పని చేశాయి. 15 పూర్తిగానే మూత పడ్డాయి. 23 పూర్తిగా పని చేశాయి అన్నాడు. మొత్తము బొంబాయి పట్టణంలో వున్న లక్ష ఇరవై వేల మందిలోనూ 80 వేలు పనిలోనే వున్నారని 7 వ తేదీని ఉంది. తరువాత 65 వేలే అని ఉంది.

"షోలాపూరులో అసలు కదలికే ఏమీలేదు. కార్మిక నాయకులమని పేరు పెట్టుకొన్న వారు ఎంత మొత్తుకొన్నా 4 లేక 5 వందలకంటె ఎవరూ కదలలేదు. 23 గురు మాత్రము అరెస్టు చేయబడ్డారు." అని హిందూ బొంబాయి క్రానికల్ పత్రికలు వ్రాశాయి. అనారు నిజానికి అక్కడ నూటికి 80 మంది పంమైన పాల్గొన్నారు. యజమానులు పోలీసులు కుట్రలవల్ల 23 గురు అరెస్టు చేయబడ్డారు. ఇంత పెద్ద ప్రదర్శనం జరిగిన షోలాపూరునుగూర్చి ఏమీలేదని రిపోర్టు ఇస్తే, 50 వేలు పాల్గొన్నారు అని ఈ పత్రికలు అంగీకరించిన బొంబాయి నగరంలో ఇంకా ఎంత ఎక్కువ జరిగి వుంటుందో?

అహమ్మదాబాదు నగరంలో 1300 మందే సమ్మెలో వున్నారట. పూనాలో రైలు వర్కర్లు మాత్రమే అదియునా 30 నిముసాలలోనే సమ్మె చేశారట. షోలాపూరు కొలతనుబట్టి కొలిచిందికి దీని నిజం తేలుతుంది.

ఇక అనాటి కార్మికుల పట్టినను గురించి పత్రికలు చేసిన విషపూరిత ప్రచారము అంతులేనిది. బొంబాయి కార్మికులు చేసిన దుండగాల ఫలితముగా గత్యంతరం లేక తుపాకులు కాల్చవలసి వచ్చిందనీ లాఠీ చార్జీలు చేయవలసి వచ్చిందని పత్రికల ప్రచారము. పోలీసులు కనీసపు బలాన్నే ప్రయోగించారట. పోలీసులు చేసిన పనులు ఏమీ ఎవ్వరూ బయట పెట్టలేదు. సమ్మె అయిన మరునాడు అంబేద్కరు ప్రకటనలో ఈ రహస్యము బయటపడింది. "బొంబాయి పోలీసులు కార్మికులపై వేడి ఆవిరి వదలిపెట్టారు. కొంత మందికి ఒళ్లు కాలింది. అందుపై కార్మికులు రాళ్లు విసరారు. దానిని పురస్కరించుకొని పోలీసులు తుపాకులు కాల్చారు. ఇందుకోసమే ముందు కార్మికులపై వేడి ఆవిరి వదలడం. లాఠీ చార్జీలు ఇంతే" అన్నాడు. శాంతముగా సమ్మెచేస్తూ, శాంతంగా పికెటింగు చేసే కూలీలను ఏ విధంగానూ ఎవరూ, ఏమీ రెచ్చగొట్టకుండా పోలీసులపై బెడ్డలు వేస్తారా?

ఫ్యాక్టరీలవద్ద పికెటింగులు జరిగాయి. ట్రాములను కార్మికులు వశపర్చుకున్నారు. వల్లభాయి పటేలు మున్షీగార్లు కారులో పోతూండగా "కార్మికులు రాళ్ళతో కొట్టారు" అని ఒక వార్త.

రునాడు వల్లభాయిగారి స్టేటుమెంటు, "కార్మికులు కాంగ్రెసుకే ఓటిస్తారు" అన్నారు. కార్మికులకు కాంగ్రెసుపై అభిమానమే. కాంగ్రెసు నాయకులకే కార్మికులపై అది లేదు. దీనికి సమాధానముగా అంబేద్కరు ఒక సమాధానము ఇచ్చారు. "చూచ కళ్లు, విన చెవులు ఉండికూడా చూడడానికి, వినడానికి నిరాకరిస్తూ తెలిసికూడా అసత్యమాడే వెంగలులు ఎన్ని అన్నా సత్యము సత్యమే." "కాంగ్రెసు నాయకులలోని సత్యాహింసలు మంట గలిశాయా? కాంగ్రెసు పత్రికలు అవి అమోదించే అపత్రికలు ఇప్పుడు సత్యాహింసలను వదలి ఆంగ్లో ఇండియన్ పేపర్లే మెరుగు అనిపిస్తున్నాయి. కార్మికులను అన్యాయంచేసిన ఈదెబ్బ దశదిశల మ్రోగుతుంది. ఈనాటికి యీపద్మం ఏలాగనో గడించిందని మురిసి లాభం లేదు" అన్నాడు.

పార్లమెంటరీ కార్యదర్శి అయిన గుల్జారిలాల్ నందాగారు అ॥ భా॥ ట్రేడు యూనియన్ కాంగ్రెసు అధ్యక్షునికి ఒక ఉత్తరం వంపాడు. ఈ బిల్లులోని లోపాలను గురించి చర్చించేటందుకు అవకాశము కలిగించవలసి. వి. అంకాలంగా బొంబాయిలో అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు సమావేశాన్ని త్వరలో పిలువ నున్నారు.

కార్మికులు కాంగ్రెసు మంత్రులకు అనుకూలముగా ప్రదర్శిస్తే యీ ప్రయత్నం ఇప్పుడెందుకో? యీ ప్రయత్నము బిల్లు శాసన సభలో ప్రవేశపెట్టక పూర్వమే యీ పనిచేసి, దీని ఫలితముగా తేలిన పర్యవసానాన్నె శాసనం చేస్తే ఈ వ్యవహార కాండ జరిగేదికాదు. అసలు ఈ వ్యవహార కాండయే మంత్రి వర్గానికి కాంగ్రెసు నాయకులకు ఈ వెర్రి పుట్టించింది.

ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ లెక్కల ప్రకారం, 160 వేలు సమ్మెలో పాల్గొన్నారు, బట్టల మిల్లు కార్మి 140 వేలు, తోళ్ళ పనివారు 5 వేలు, ఇళ్ళ నౌకర్లు 5 వేలు, మున్సిపల్ వర్కర్లు 7 వేలు, కుట్టుపనివారు, మెటల్ పనివాళ్లు, అచ్చుపనివాళ్ళు పాల్గొన్నారు. 2 వేలు నావికులు భారత దేశంలో మొదటిసారి సానుభూతి ఊరేగింపు చేశారు.

నవంబరు 7 తేదీ బొంబాయిలో ఈ కార్మిక తగాదా బిల్లుకు ప్రతిఘటన ప్రదర్శనాల్లో మొత్తం 2 లక్షలు పాల్గొన్నారు. భారత కార్మిక చరిత్రలో ఇది నూతన ఘట్టం.



నేటి ప్రపంచం

(6 వ పేజీ తరువాయి)

త్వానికి గుర్తింపు యుద్ధ సూత్రముల విషయం ఎంత ద్రోహమో పాఠకులే గ్రహిస్తారు.

చైనా: జపాను

జపాను అక్టోబరు 21 వ తేదీనకే కాంటను పట్టణాన్ని స్వాధీనపరుచుకుంది. చైనా సైన్యము జపానుతో ఎక్కువ పోరాడనే లేదని చెప్పవచ్చు. కాని కాంటను నగరమునుండి ప్రభుత్వ ఆఫీసులు, అన్నిటిని కాళీ చేశారు. జపాను సైన్యము ప్రవేశించగానే కోటను, నగరము లోని వంతెనలను, ముఖ్య స్థలాలను తగుల బెట్టారు. కాంటను నగరము జపాను చేతులలో పడిన కొన్ని రోజులకు హాంకోనగరమును జపాను సైన్యము హాంకోను పక్క 1000 మైళ్లుపోయినప్పటి పట్టణము మైపున ముట్టడించాయి. జపానీయ సైన్యము హాంకో పక్క నదికి ఎగువన ఉన్న చింగ్లా వైపు బయలుదేరాయి.

కాంటన్, హాంకో నగరాలను రక్షించడానికి చైనా సైన్యము చేసినదంతా పోరాడకుండా, యుద్ధ సామగ్రి విడిచిపెట్టి పోయినప్పటికీ, జపాను సైన్యముతో చైనామిలో వాళ్లంతా విలువ చేసే పోరాటము జరిగినది. చైనా సైన్యాన్ని కాంటను జపాను వెంట తరిమింది. జపాను ఓడించ చాలని చెప్పిన ఒప్పందం, యుద్ధాన్ని ఆపాలని మాటలు కొంతకాలం ఆగిపోయాయి. యుద్ధము పాగే కొద్దీ జపాను ఆర్థిక స్థితి హీన స్థితికి వస్తుంది. జపానీయ ప్రజలు తిరుగబడాలని చేస్తారు. చైనా యుద్ధనీతి గొరిల్లా ఎత్తుల జపాను సైన్యంతో ముఖాముఖి విలాపం పోరాడక, ఆకస్మికంగా, దేశమంతటా వ్యాపించియుండే జపానుపై దాడి చేయాలని వెంటాడి సమీపము చెందుతోంది. జపాను సైన్యానికి సప్లై అందే యుద్ధ సామగ్రిని, ఆహార సామగ్రిని కొల్లగొట్టి, జపాను ఓడిపోయేవరకు ఈ విధంగా యుద్ధం సాగిస్తా మని జంగ్-షై-షేక్ ప్రకటించాడు. చీనా యొక్క ముఖ్య పట్టణాలు చేతులు దాటినప్పటికీ, హాంకో సమీపాన 800 మైళ్ళ వరకు కొంతల ఉన్నవి.

ఈ యుద్ధ ఫలితంగా జపాను అమితంగా అప్పు చేయవలసి వస్తున్నది. గత సంవత్సరం దాదాపు 710 కోట్ల ఎన్నులు (ఒక ఎన్ను 0-12-0) యుద్ధంకోసం అప్పుచేశారు. జపాను ఆదాయమంతో అంత అప్పు తీరడానికి మాటలు 1939 మార్చి 900 కోట్ల ఎన్నులవరకు అప్పు చేయవలసి యుంటుంది. జపాను ప్రభుత్వం నోట్లు ఎక్కువ వేసింది. ఇంత వరకు నోట్లకన్న సాధ్యమైనంతవరకు హెచ్చుగా వేస్తూ ఉంది. దీనివలన వస్తువులన్నిటి ఖరీదులు రెట్టింపు పెరిగిపోయాయి. ప్రజలలో అసంతృప్తి ఎక్కువవుతూ ఉంది.

జపాను మాత్రము చైనా అంతటిని కబళించ వచ్చని లాభము లేదని గ్రహించింది. ఈ వరకు పెకింగు, నాంకింగులలో తాను ఏర్పరచిన కీలుబొమ్మ ప్రభుత్వాలను, కాంటను కీలుబొమ్మ ప్రభుత్వంతో కలిపి, చైనా పెద్ద ప్రభుత్వాన్ని ఏర్పరుస్తుంది. అవసరమయితే టిబెట్టు సరిహద్దుల వరకు యుద్ధము చేసి, జంగ్-షై-షేకును, కమ్యూనిస్టులను ఓడిస్తూ జపాను సేనానాయకులు ప్రగల్భాలు కొట్టుతున్నారు. ప్రజలను భయపెట్టి గావించడానికి పట్టణముల పైన మాములుగానే బాంబుల వర్షము కురిపిస్తు వుంది జపాను.

చైనాకు పాశ్చాత్య రాజ్యాలనుండి యుద్ధ సామగ్రి సహాయము వచ్చిన దారులను ఒక్కొక్కటి కొట్టి మూసివేస్తున్నది. ఈ గొరిల్లా యుద్ధాన్ని అణచివేయాలని జపానువారు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. ఉత్తరాన హాంకో వరకు ఆక్రమించారు. కాని కమ్యూనిస్టుల వారి సైన్యము ఇంకా నిలిచియున్నారు. కాంటన్ నగరమునకు 70 మైళ్ళ దూరాన చైనా గొరిల్లా సైన్యము ఎగ బ్రాకింది. "ఇక ఒక వారం రోజులలో కాంటను మాదే" అనే వాదనలతో యుద్ధం చేస్తున్నారు.

కాంటను నగరము పడిపోగానే చైనాకు యుద్ధసామగ్రి, ఆహార సామగ్రి రావడం ఆగిపోయింది. కొంతకాలం అభివృద్ధిచెందినట్లు విజంగా చైనాకు ఆయుధ సామగ్రి బ్రిటిషు వారు ఇండోచైనా రైలు మార్గముగుండా రావలెను. ఇంకే చైనా ప్రభుత్వము ఆయుధ సామగ్రి తీసుకుపోకూడదని ఫ్రెంచి ప్రభుత్వం ఈమధ్యనే నిషేధించింది. చైనా తన ఆయుధ సామగ్రి వెళ్లడానికి ప్రయత్నిస్తున్నది.

కాని గత నవంబరు 7 వ తేదీన మా స్కోలో విప్లవ వార్షికోత్సవము జరుపుతున్నప్పుడు, సోవియటు ప్రధాని పాల్గొని మాటలాడుతూ "మా యుద్ధవిమానాల శక్తి చాల పెరిగింది. ఎవరైనా శత్రువులు మా దేశం మీదికి వస్తే తిప్పికొడతాము" అని ప్రకటించారు. ఈ ప్రకటన సోవియటు రష్యాకు యుద్ధ విమానాల శక్తి పెరిగిందని తెలియజేసింది. మాపై ఎవరు యుద్ధం ప్రారంభించినా వారిని మట్టుపెట్టి ఓడించి వేస్తామని ప్రకటించారు. ఈ ప్రకటనను యుద్ధమంత్రి వోరిషిలోవ్, స్టాలిను, కగనోవిచ్ మొదలగువారంతా గొప్ప ధ్వనులతో తమ సమ్మతం తెలియజేశారు.

> ## ఆంధ్రరాష్ట్ర యువజన ట్రైనింగు క్యాంపు
>
> డిసెంబరు 1 తేదీనుండి భీమవరంలో జరుగుతుంది. యువకులకు వ్యాయామ శిక్షణ, రైఫిల్లు నేర్పబడును. చేరదలచినవారు నవంబరు 25 వ తేదీ లోపల అప్లికేషన్లు అడ్రసుకు పంపవలెను. రిజిష్టర్ చేసి పంపవలెను.
>
> విద్యార్థి రుసుము రు. 12—0—0.
>
> అడ్రసు:—అల్లూరి సత్యనారాయణ.

జపాను చైనాపై యుద్ధము చేస్తూవుంటె కాబట్టి, దానిపై ఆంక్షలు విధించుటకు ప్రయత్నం చేయవలెనని చైనా రాయబారి నానాజాతి సమితిని కోరింది. దానితో నానాజాతి సమితి ఏమీ చేయలేక ఏ సహాయమూ లేదని చైనా ప్రతినిధులకు తెలియజెప్పింది.

కాంటను నగరములో కష్టపడుతున్న చైనా శరణార్థుల కోసం వ్యాపారాలు ఆయుధాల ప్రవాహం పెరిగింది. అమెరికా దీనిని బట్టి జపానుకు ఒక హెచ్చరిక పంపింది. జపాను ప్రధాని కొనోయి రాజీనామా తరువాత జపాను ఇక ముందు గట్టిగా చైనా విషయములో ప్రయత్నిస్తుంది. ఆమెరికా ప్రకటించింది. ఇటలీ జపాను రాయబారి, ఇక చైనా అధికార బ్రిటిషు ప్రాబల్యము సాగదని, ఆ సమైక్యత నంటించిందని తెలిపింది.

లను సోవియటు యూనియను అనుసరించింది. సోవియటు యూనియను ఫ్యాసిస్టు వ్యతిరేక నిరసన తెలిపింది.

సోవియటు యూనియను

ఇంకో స్లైవోకియాను రక్షించడానికి సోవియటు ప్రభుత్వం కృషిచేసింది. కాని, సోవియటు దానిని తగిన దైర్యంతో లేదని, ముఖ్యంగా సోవియటు విమానాల ప్రభుత్వం రష్యాను మినహాయించి ప్రభుత్వ ఇంగ్లండులో ఆయుధ చర్చలు జరిగాయి. దీని ఫలితమే మ్యూనిక్ ఒప్పందం. సోవియటు ఉద్యమ నాయకుడు ఒక ప్రకటన చేశాడు. కాని ఈ ఒప్పందమును బట్టి ప్రపంచము పాక కూడదు అన్నారు. దీని వలనమైన కాన్ఫరెన్సు జపాను సహాయమునకు యుద్ధమే తప్పదని సోవియటు ప్రభుత్వంతో గట్టిగా నిర్ణయించింది.

సామ్యవాదం

★ ధనసామ్యం ★

విశ్వశాంతికి

— నాయమార్గం —

★ ధాతుసామ్యం ★

మనశ్శాంతికి

— మూలసూత్రం —

ఏకత్వమూర్తి, కంఠపత్రిక

— కలిగి ఉంటే —

మనశ్శాంతికి - శరీరసౌఖ్యం

మంచి శక్తికి - ఆరోగ్యం.

సామ్యవాదము

— శక్తి పెరిగి —

'అమృతప్రాశ్' లో

ఇమిడి ఉన్నాయి.

★———★

స్పెషల్ 'అమృతప్రాశ'

అశ్విన్ కుమార్ ఫార్మసీ

నర్సాపురం

అద్వైతజయ

విజయనగరము

చక్కని కథలు, వ్యాసాలు ఉంటాయి.

తక్కువ వ్యయ ప్రయాసలతో వర్తక,

పారిశ్రామికాభివృద్ధి చేయు

పత్రిక యిదియే.

విద్యావనం

బాలబాలికలకు అన్ని ప్రాయమైన

పాఠకాల

వివరాలకు:—

అన్నాప్రగడ వరలక్ష్మీదేవి,

మంతెనవారి పాలెం,

(via) పొన్నూరు

గుంటూరు జిల్లా.

సోషలిస్టు పార్టీ వార్తలు

రేపల్లె తాలూకా కాం॥ సో॥ పార్టీ.

పై పార్టీ 14.10.38 తేదీన పల్లెకోనలో కామ్రేడ్ కంతంనేని వెంకట సుబ్బయ్యగారి అధ్యక్షతను సమావేశమై యీ క్రింది తీర్మానములను గావించడమైనది.

1. రాబోవు జిల్లా బోర్డు యెన్నికలకు పార్టీ తరపున కరపత్రములు అచ్చు వేయించియు, పార్టీ సభ్యులందరును విరివిగా ప్రచారము సల్పియు, తాలూకాలోని కాంగ్రెస్ అభ్యర్థులకు విజయము చేకూర్చవలెననియు తీర్మానించడమైనది.

2. కాకినాడ నైతిక హక్కులకు న్యాయమైనవని బలపరుస్తూ వారిమీద కేసులను ఉపసంహరించుకొనవలెననిదిగా ప్రభుత్వమువారిని కోరుచూ, జమీందారుల చర్యలను యీ సభవారు విమర్శించుచున్నారు.

3. సంస్థాన ప్రజల స్వాతంత్ర్య పోరాటమును బలపరుస్తూ, సంస్థానాధీశుల నిరంకుశ చర్యలను యీ సభవారు తీవ్రముగా ఖండించుచున్నారు.

4. తాలూకాలో యువజన సంఘములు ఆర్గనైజు చేయుటకు కామ్రేడ్ మోటూరు హనుమంతరావుని నియమించడమైనది.

★ ★ ★

ఏ. షరం తాలూకా కాం॥ సో॥ పార్టీ.

27.10.38 వ తేదీన కామ్రేడ్ రావు వెంకట జగ్గారావుగారి యింటియందు కామ్రేడ్ రావు వెంకట్రావుగారి అధ్యక్షత క్రింద పిఠాపురం తాలూకా కాంగ్రెసు సోషలిస్టు పార్టీ సమావేశమై, రావు వెంకట జగ్గారావుగారిని కార్యదర్శిగను, కామ్రేడ్సు పుత్సల సత్యనారాయణగారు, రావు వెంకట్రావుగారు, రావు సత్యనారాయణరావుగారు, చిట్టాడ విస్సుగర్లపు కార్య నంఘ సభ్యులుగా యెన్నుకొని తాలూకా పార్టీ యేర్పాటు చేయడమైనది.

తీర్మానములు.

1. తాలూకాలో వ్యవసాయ కూలీల మహా ప్రదర్శన సాగించి త్వరలో తాలూకా గ్రామ వ్యవసాయ కూలీల సంఘమును యేర్పాటు చేయుటకు పార్టీ సభ్యులను హెచ్చరించడమైనది.

2. శ్రీయుత పుసులూరి కోదండరామయ్యగారు "ఏజన్సీ" అను తెలుగు పత్రిక, "ఎన్లైటెన్ యేరి యాన్" అను యింగ్లీషు మాస పత్రికను పెట్టుటకు డిక్లరేషనుకు దరఖాస్తు పెట్టగా తూర్పు గోదావరి జిల్లా మేజిస్ట్రేటు ఒక్కొక్క పత్రికకు రు. 250 చొప్పున ధరావత్తు యివ్వవలెనని ఆడుగుట సాధారణ పౌర సత్వపు హక్కులకు భంగకరమనియు, కాంగ్రెసువారు అధికారమునందు రోజులలో ఇట్టి చర్యలు కాంగ్రెసును బలహీన పరచుటకు తోడ్పడునని పుద్దేశించి, వెంటనే పత్రికలకు యెట్టి ధరావత్తు లేకుండగ డిక్లరేషను యివ్వునట్లు చూడవలెననిదిగా మద్రాసు మంత్రివర్గమును హెచ్చరించడమైనది.

కొత్తపల్లి, } రావు వెంకట్రావు,
27—10—38. } అధ్యక్షుడు.

★ ★ ★

కాకినాడ కాంగ్రెసు సోషలిస్టు పార్టీ

3—11—38 తేదీని, కాకినాడ పట్టణ సోషలిస్టుపార్టీ ఆఫీసులో, కామ్రేడ్ చెలికాని వెంకట రామారావు గారి అధ్యక్షతను సాధారణ సభ్యుల సమావేశం జరిగింది. ఈక్రింది తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదింపబడినాయి.

1. హరిపూర్ కాంగ్రెసులో ఫెడరేషన్‌పట్ల చేసిన తీర్మానాన్ని యీ సభ బలపరుస్తున్నది. "సంస్థానాలలో నామినేషన్లను బదులు ఎన్నికలద్వారా సభ్యులు ఫెడరల్ అసెంబ్లీకి ఎన్నుకొనే హక్కు ఉన్నట్లయితే ఫెడరేషన్ని అంగీకరించవచ్చు" అని పట్టాభి సీతారామయ్య గారి వాక్యాలు సామ్రాజ్య వ్యతిరేకతత్వానికి విరుద్ధాలు. కాబట్టి తీర్మానాన్ని బలహీనపరుస్తున్నాయి. సామ్రాజ్య ప్రభుత్వంతో రాజీకి రాంగే పట్టాభి గారి యీ వైఖరిని యీ సభ ఖండిస్తూంది.

2. అఖిల భారత కాంగ్రెసు కమిటీ సమావేశంలో పౌరసత్వ హక్కుల తీర్మానమును గురించి జరిగిన చర్చ సందర్భములో ఆరిపాలుల తీరు అనుచితమని చెప్పు చేసేరు. ఆంధ్ర విషయమై మహాత్ముడు హరిజన పత్రికలో వ్రాసిన వ్యాసం సామ్రాజ్య వ్యతిరేక శక్తులలో చీలికలు కలిగిస్తుంది. కాబట్టి, మహాత్ముని అభిప్రాయము పట్ల యీ సభవారు తమ అసంతృప్తిని ప్రకటించుచున్నారు.

3. బొంబాయి కార్మిక చట్టం కార్మిక సంఘానికి తీరని మహా అపకారం చేస్తుందని, అది కాంగ్రెసు ఎన్నికల ప్రణాళికకు వ్యతిరేకంగా ఉందని తెలుస్తూ ఆలాంటి బిల్లును ప్రవేశ పెట్టే బొంబాయి కాంగ్రెసు మంత్రివర్గంవారి చర్యను ఖండిస్తూ ఆ బిల్లు ఉపసంహరించుకోవాలని కోరుచున్నది.

4. మధుర విషయమై మిల్లు సమ్మె సందర్భంలో పోలీసులు లాఠీచార్జీ చేయుట, కార్మిక సంఘాధ్యక్షుని విచారణ చేయుట అన్యాయమని, అరెస్టు చేయబడ్డ వారిని విడిచిపెట్ట వలెనని, విచారణలోనున్నవారిపై కేసులను ఉపసంహరించుకో వలెనని యీ సభ మద్రాసు ప్రభుత్వాన్ని కోరుచున్నది.

5. కాకినాడ పాకీ పనివాండ్రకు రావలసిన జీతం నుంచి మధ్యవర్తుల కొంత కమీషను వాళ్ళకి అన్యాయము చేస్తున్నట్లు తెలుస్తున్నది. వారికి సరిమైన జీతము ఇప్పుడు వారికి ఎట్టి అన్యాయములు జరుగకుండునట్లు చూడవలెనని మ్యునిసిపల్ అధికారులను ఈ సభ కోరుచున్నది.

కాకినాడ, } యం. వి. పిచ్చయ్య
5.11.38 } కార్యదర్శి.

★ ★ ★

బందరు కాంగ్రెసు సోషలిస్టు పార్టీ.

నేటి సాయంత్రము పట్టణ కాంగ్రెసు సోషలిస్టు పార్టీ సభ్యులు ప్రెస్ వర్కర్సు యూనియన్ ఆఫీసులో కామ్రేడ్ యల్లూరి రామయ్యగారి అధ్యక్షత క్రింద సమావేశమై ఈ క్రింది తీర్మానములు గావించిరి.

1. సంస్థానములలో ప్రజా ఉద్యమమును రోజు రోజుకు వృద్ధి చెందుచున్నది. కాన బ్రిటిష్ ఇండియాలోని ఫెడరేషనులో వానిని కూడా కలుపుటకు, ఫెడరేషను ఎదిరించుటకు యువకులు గాన, అఖిల భారత సంఘములు సంస్థానములలోని ఉద్యమములకు తగు కాంగ్రెసు అధ్యక్షులకొంత ఇరుకునబెటటని ఈ సభవారు కోరుచున్నారు.

2. బొంబాయి మంత్రి వర్గమువారు కార్మికులకు అసంతృప్తినా కార్మిక బిల్లును ఉపసంహరించుకొనుటకు యీ సభవారు అనుజ్ఞను తెల్పుచున్నారు.

3. ఈ సంవత్సరంబాద కామ్రేడ్ సుభాష్ చంద్ర బోసుగారికి అఖిల భారత కాంగ్రెసు అధ్యక్షులుగా యెన్నుకొనవలెననిదిగా తీర్మానించడమైనది.

4. పచ్చే కాంగ్రెసు ఎలక్షన్లలో ప్రతి వర్కర్లుగా పోటీచేయుట పెట్టి కాంగ్రెసు అభ్యర్థులను బోధ పర్చవలెననిదిగా తీర్మానించడమైనది.

5. బందరు పట్టణములో ఒక గ్రంథాలయ ఏర్పాటు చేయవలెననిదిగా తీర్మానించడమైనది.

★ ★ ★

యువజన ట్రైనింగు క్యాంపు.

యువజన సంఘాలు సరిగా పనిచేయాలంటే పూర్తిగా శిక్షణపొందిన అర్గనైజర్లు కావాలి. ఆట్టివారిని తయారు చేయుట, వారిచే యువజన సంఘాలు విరివిగా ఏర్పాటు చేయించుట, కాంగ్రెసుద్వారా స్వాతంత్ర్య పోరాటాన్ని పెంపొందింప జేయడానికి పూర్తిగా కృషి చేయుటకును చేయుట, యువజన ట్రైనింగు క్యాంపు ఆవశ్యకతలో కొన్ని. తాలూకాకు ఒకరిని చేపకను యువజన సంఘాలని చేయడానికి తన కాలాన్నంతా వినియోగించే వారిని ప్రతి జిల్లా కాం॥ సో॥ పార్టీలు, విద్యార్థి, వారి పేర్లను అడ్రసు ఇచ్చి భీమవరం పంపించవలెను. పార్టీ కమిటీలు ఈ విషయమై వెంటనే ఎంపిక చేసి నిర్ణయించవలెనని కోరుతున్నాను.

పి. సుందరయ్య

కార్యదర్శి,

ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు సోషలిస్టుపార్టీ

స్వీకారం

గ్రంథం	రచయిత	దొరకే చోటు.
ఆస్ట్రియా		పవయుగ ప్రచురణాలయం, పెద
స్వదేశ సంస్థానాలు	నార్ల వెంకటేశ్వరరావు—	నడగట్లు. P. O. కృష్ణాజిల్లా.
		ప్యొలిటికల్ పబ్లిసింగుహౌస్,
ఆంధ్రమాన జీవితం:	భయంకరాచార్య—	రాజమండ్రి.
		గ్రంథకర్త, దానవాయి పేట,
రయితు బిడ్డ:	స. వెంకటరత్నం—	రాజమండ్రి.
		ఆర్థిక రాజకీయ విజ్ఞాన పరిషత్తు,
కామ్రేడ్ లెనిన్:	స్టాలిన్—	కాకినాడ.
		బి. ఎస్. & బ్రదర్స్,
అంతా సామ్యవాదులే:	ఎం. ఆర్. రాజ్—	జి. టి. మద్రాసు.
		యువజన సంఘం, పెల్లూరు,
గాంధీగారి వాదము:	సోమనాథ లహిరి—	రేపల్లె తాలూకా.
విద్యార్థి:	కామ్రేడ్ శేషాద్రి—	గ్రంథకర్త, గుడివాడ.
అపోహ:	గాలిదాల సుందరరావు—	ఉషా గ్రంథమాల, [illegible]
		[illegible]
నాడు—నేడు:	(అనువాదకుడు-దాసమోహన్)	విశ్వసాహిత్యమాల, [illegible]
యువకభావాలు:—		యువ-[illegible]
త్రిలోకవిలాసం:	రవీంద్రనాథమైత్ర—	యువ కార్యాలయం, [illegible]
హైందవ ధర్మవీరులు	సురవరము ప్రతాప రెడ్డిగారు	[illegible]

కార్మిక సమస్యలు

(22 వ పేజీ తరువాయి)

ఆంధ్ర ప్రెస్‌వర్కర్స్ సమావేశం

యూనియను 30-10-38 తేదీన ఏలూరులో ఆచార్య రంగాగారి అధ్యక్షతను జరిగింది. 70 ప్రతినిధులు హాజరయ్యారు. మద్రాసు మంత్రివర్గం అంతర్జాతీయ లేబరు ఆఫీసుయొక్క సూచనల ప్రకారం కార్మిక శాసనాలను చేయవలసినదని కోరుతూ తీర్మానించారు. దేశములోని వివిధ ప్రెస్ యూనియనుల ఐక్యతకు సంతసిస్తూ అంతర్జాతీయ కార్మిక సంఘాలను ఐక్యము చేయుటకు సోవియట్ యూనియన్ చేయుచున్న కృషిని కొనియాడుతూ, దీనిని సమ మైనవారి కార్మిక నాయకులందరూ పూనుకోవలెనని కోరారు. ప్రతి ప్రాంతమునుండి ప్రెస్ కమిటీలను ఏర్పాటుచేసి ఆయా ప్రెస్సులలోని కార్మికుల కష్టాల నివారణకై పని చేయవలసినదని తీర్మానించుటయింది. ప్రతినెలా ఒక పర్యాయము వారు సమావేశమై తమ కష్టాలను వెల్లడించాలి. ప్రతి ఆఫీసులు వారాంత కార్మిక పత్రిక ప్రతినెలా తెప్పించుకోవాలని సూచించబడింది. కామ్రేడ్ విమిత్రాన్ జన్మదినమున ఆంధ్ర ప్రెస్ వర్కర్సుడే జరుపవలసినదిగా తీర్మానించబడింది.

వీటిని అమలు జరుపుటలో ఆంధ్ర ప్రెస్ వర్కర్ల ఉద్యమం అభివృద్ధినొందగలదని నమ్మగలము.

పంచలపాక

మిల్లు యజమానికి జరిమానా.

పంచలపాక రామచంద్ర బట్టల మిల్లు యజమాని ఫ్యాక్టరీ చట్టానికి వ్యతిరేకంగా పని చేయిస్తున్నాడని గంటలలో పని చేయించు చుండుటచే 42 వ సెక్షన్ క్రింద ఫ్యాక్టరీ ఇన్‌స్పెక్టరుగారు కేసు చేయగా కాకినాడ సబ్‌డివిజనల్ మేజిస్ట్రేటు గారు 100 రూపాయలు జరిమానా విధించారు. ఆంధ్ర దేశములో అనేక ఫ్యాక్టరీలలో ఫ్యాక్టరీ ఆక్టుకు వ్యతిరేకంగా యజమానులు ప్రవర్తిస్తున్నారు. వీటి విషయమై తగుచర్య తీసుకొనుటకు కార్మికులు, వారి శ్రేయోభిలాషులు పనుము కట్టాలి.

చిట్టివలస

మళ్ళా పెద్ద సమ్మెయా?

చిట్టివలస కార్మిక తగాదా సందర్భంలో ప్రభుత్వపు విచారణ కమిటీ వారిచ్చిన సూచనలను యజమానులు అమలు జరుపుట లేదు. కార్మిక సంఘ సభ్యులుగా నున్న వారిపై నిర్బంధాలు ఎక్కువ చేస్తున్నారు. ఈ వైఖరిని యజమానులు వదలి, విచారణ కమిటీ సూచనలు నాలుగు రోజులలో అమలు జరుపకపోతే తీవ్రమైన చర్యను దిగుతామని కార్మిక సంఘం యజమానులకు నోటీసిచ్చింది.

మ.ధు.ర.

మధురై కార్మికుల తగాదా, కాంగ్రెసు మంత్రుల సత్తా నంతా బయట పెట్టింది. నూతన రాజ్యాంగపు మెరుపులోని రహస్యాన్నంతా బయట పెట్టింది. మధురై మహాలక్ష్మి మిల్లు కార్మికుల తమ యిబ్బందులను తొలగించవలసినదని ఆగస్టు రెండవ వారంలో యజమానులకు తెలియజేశారు. ఇంతలో లేబరు మంత్రి సంభాషణ, కమీషనర్‌గారు కలుగజేసుకొనటం వల్ల న్యాయం జరుగుతుందనే ఉద్దేశ్యంతో ఏ విధమైన కార్యాచరణను వారు మొదలెట్టలేదు. సహజంగా వుండే కార్మిక సంఘానికి నాయకులనని ప్రవర్తిస్తున్న వరదరాజులు నాయుడుగారు కార్మికుల సంఘం కమిటీగా వచ్చేలేదు. ప్రభుత్వ అధికారులు వారితో మాట్లాడుట అలాగా కార్మికుల తరపున ప్రాతినిధ్యం వహించి పనిచేసే 14 మందిని యజమానులు పనిలోనుంచి తొలగించారు. అప్పుడు కాంగ్రెసు ఎం. యల్. ఏ. మరియు రామలింగ త్రైవలుగారిని అధ్యక్షులుగా పెట్టుకొని 600 మంది సమావేశమై సమ్మె చేయాలని తీర్మానించుకొన్నారు. మొత్తం అందరిలోనూ 3 గ్గురు మాత్రమే వ్యతిరేకంగా ఓటు చేశారు. సెప్టెంబరు 8 నుంచి అక్టోబరు 5 లోగా 40 మందిని, 5 నుంచి 13 లోగా 15 మందిని పనిలోనుంచి యజమానులు తీసివేశారు. అక్టోబరు 13 వ తేదీన సమ్మె ప్రారంభమయింది. 150 మంది అరెస్టు, యం. యల్. ఏ. అరెస్టు జరిగాయి.

18 వ తేదీని మద్రాసు ప్రభుత్వం ప్రకటన చేసింది. సమ్మెపై ఏనాడూ విచారించాలనికై లేబరు కమీషనరు ప్రయత్నించిన మీదట, తీసివేయబడిన 11 గురు కార్మికులనూ చేర్చుకోవడానికి యజమానులు అంగీకరించ లేదని, ఆ ఎన్నిక మిమ్ము కొంటూ సమ్మె చేస్తామని మరియు రామలింగ త్రైవర్‌గారు చెప్పారని ప్రకటించింది. ఇంతలో బెప్పేమి లేకుండా, అసలు 13 వ తేదీ రాత్రి సమ్మె చేయుటకు తీర్మానించుకొన్నారని. అప్రమత్తంగా, మోటారులో యజమానులచే తీసుకొనిపోబడే కార్మికుల వారిలో పనికొని మార్గాన రోడ్డు విరిచేసుట్లు ఏర్పరిచారని, అది శాంతియుతం కాదని అందుచే అన్ని అరెస్టులు జరిగాయని, అయినా ఆ "హింస" ఇంకా సాగలేదని, అది కేవలం "అక్రమము, న్యాయవిరుద్ధం" అని వినకుండా తెలిపే ప్రోత్సాహకులని ప్రకటన చేసింది.

తరువాత తమిళనాడు కాంగ్రెసు సోషలిస్టుపార్టీ కార్యదర్శి ఎ. ఐ. సి. సి. మెంబరు అయిన కామ్రేడ్ పి. జీవానందం మదిరాయను అరెస్టు చేయబడ్డారు. తమిళరాష్ట్ర కాంగ్రెసు సంఘ సభలో యీ వ్యవహారాన్ని గూర్చి ఆందోళన బయలు దేరింది. సానుభూతి సభలు జరిగాయి. ఆది విచారించడానికి కార్యదర్శి స్వయంగా పూనుకొని పేపర ప్రచారం చేయుంచారు. కార్మికుల కోర్కెలన్నీ యజమాను లంగీకరించారు. తాము పనిలోకి తీసుకోడానికి నిరాకరించిన 14 గురిని తీసుకోడానికి అంగీకరించారు. అరెస్టు చేయబడిన కార్మికులు విముక్తి అయిన వెంటనే వారి నందరిని పనిలో చేర్చుకొంటామన్నారు. సంఘంలో సభ్యులుగా ఉన్నందుకు కాని, సమ్మె చేసినందుకు కాని, ఎవరిని పనిలోనుంచి తీసివేయమని అంగీకరించారు. యజమానుల తరఫున జరుగవలసినవన్నీ జరిగాయి ప్రభుత్వం తరఫున జరుగవలసిన పని మిగిలింది.

ఏషరతులు లేకుండా ఖైదీలను విముక్తం చేయాలి. కేసులు అన్నీ తగ్గించుకోవాలి. నిషేధాజ్ఞలు రద్దు చేయాలి.

కాశీపట్టణ యదార్థ గాథ

(17 వ పేజీ తరువాయి)

హింసావ్య రాహిత్యముగ సక్రమ పద్ధతులమీద తమ హక్కులను సాధించుకొనగలరని పదే పదే బోధించుట మూలముననే వారి పూర్వపు అనాలోచితమైన సహాజ హింసావ్య మార్గములు సంపూర్ణముగ విడనాడి నేను కార్యసాధనకు శాంతియుత పద్ధతుల అవలంబించుచున్నారని స్పష్ట పడును. ఇట్టి సంవత్సరమున కా. కాం. కమిటీ తరపున కార్యకర్తగల కొంతమంది వ్యక్తులు రైతులలో దౌర్జన్యము పురికొల్పుచున్నారని, జమీం దారీ పక్షపాతులు, ఉద్యోగులు చేయుచున్న దుష్ప్రచారమును శ్రీ పట్టాభి సీతారామయ్యగారు నమ్ముట, గాంధీజీ సమర్థించుట విచారకరము. అర్తులగు కాశీపట్నం రైతులకు తీరని అపకారము చేసిన వారైరి. ఉద్యోగియుల నిరంకుశ ప్రవర్తనకు, దుష్ప్రచారమునకు తావొసగి జమీన్‌దారునకు బలము చేకూర్చిన వారైరి. అని చెప్పవలసి వచ్చినందులకు చింతిల్లుచున్నాను.


పట్టాభిగారు అప్పటికి వెళ్ళి పరిస్థితులను స్వయంగ గమనించి ఎస్టేటువారిని రైతులను బహిరంగముగ విచారించక జమీన్‌దారీ, ప్రభుత్వ ఉద్యోగియులను, జమీన్‌దారీ పక్షపాతులను రహస్యంగ విచారించియు, లేక సి. ఐ. డీలు ఉపన్యాసము చెప్పు నప్పుడు ఉపన్యాస విషయములను సరిగా రిపోర్టు చేయజాలరని నేను సవాలుచేసి చెప్పగలనని కాంగ్రెసు మంత్రివర్గం ఏర్పడిన పిమ్మటనే పత్రికల ముఖమున వెల్లడించిన పట్టాభిగారే సి. ఐ. డీల రిపోర్టును ఆధారముగ గొనియే విషయ నిర్ధారణలో తొందర పడిరని చెప్పక తప్పదు. నిష్పక్షపాతమైన బహిరంగ విచారణ తాముగాని, కాంగ్రెసు సంఘ కమిటీద్వారాగాని జరిపిన సోషలిస్టుల పట్ల తాము వెల్లడించిన భావములు సమగ్ర విచారణలేని ఫలితములని అంగీకరించగలరని నా నమ్మకము.


పై విషయములను బట్టి అనాదినుంచి ఆ భూమిపై ఆధారపడి జీవించుచున్న పేద రైతాంగమును, అవసరముల కొరకు స్వార్థముల కొరకు ఉపయోగించుకొని మేరు దాటి తెప్ప కాల్చిన చందమున వారి క్షేమ వాగ్దానములు మంట కల్పి, రైతు జీవనాధారమును పోగొట్ట చూచుచున్న జమీందారుగారి చర్యలను రైతు లోకము గ్రహించి కాశీపట్నం రైతుల పోరాటమునకు అఖిల రైతాంగము సానుభూతి చూపించి, వారలకు ఆర్థికముగను, యితర విధములగను సహాయముచేయ రైతులను రైతు సంఘములను కోరుచున్నాను. ఆ॥ భా॥ కాం॥ కమిటీవారు గాని, గాంధీగారు గాని ఒక నిష్పక్షపాతమైన విచారణ కమిటీని నియమించి రైతు జమీందారీ మధ్య జరుగుచున్న వివాదమువందలి సత్యమును బయల్పరచవలెనని కోరుచున్నాను. కాంగ్రెసు ప్రభుత్వంవారు వెంటనే అధికార అధికారేతర సభ్యులతో గూడిన ఒక కమిటీని నియమించి కాశీపట్న సమస్యను ఉచితరీతిని పరిష్కరించుట అవసర ధర్మమని వారికి విన్నవించుచున్నాను.

ప్రకటన

ఆంధ్ర దేశమునందు ... రోజు 1-10-38 ... వ్రాయవలెను.

జాలేపల్లి శేషమ్మ,
ప్రొప్రయిటరు,
పోస్టు బాక్సు నెం 38 అరండల్ పేట.
గుంటూరు.





నవశక్తి

[illegible]

ADVERTISE IN NAVASAKTI
The Leading Telugu Socialist Weekly

Printed and Published by M. Annapurniah at Navasakti Press, Governorpet, Bezwada.

END OF ISSUE